


మా కలం - సామాన్యుడి బలం

# నంది పత్రిక

జాతీయ తెలుగు దిన పత్రిక

RNI-APTEL/2023/88162

GSTIN 37AMRPM5719R1ZX

ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 4 | సంచిక : 126 | శనివారం 09 - 05 -2026 | పేజీలు : 12 | వెల-3


## ఫిన్ అలెన్ ఊచకోత... ఢిల్లీ క్యాపిటల్స్ పై కేకేఆర్ అలవోక విజయం



# అంతర్జాతీయ విద్యాభ్యాసానికి పావలా వడ్డీకే రుణాలు...

**జాతీయ, అంతర్జాతీయ విద్యకు పావలా వడ్డీకే రుణాలు**

**కలెక్టర్ల సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు కీలక ఆదేశాలు**

**ఆగస్టు 15 నాటికి 2.5 లక్షల ఇళ్లకు సామూహిక గృహప్రవేశాలు**

**బుడగజంగాలకు ఎస్సీలకు వర్తించే అన్ని ప్రయోజనాలు వర్తింపు**

**సూపర్ సిక్స్, ఇతర సంక్షేమ పథకాల అమలుపై సీఎం సమీక్ష**



ఆంధ్రప్రదేశ్‌లోని పేద, మధ్యతరగతి విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తూ చరిత్రాత్మక నిర్ణయం తీసుకుంది. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పేరుగాంచిన విద్యాసంస్థల్లో చదువుకునేందుకు వీలుగా పావలా వడ్డీ (25 పైసల వడ్డీ)కే విద్యా రుణాలు అందించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. రాష్ట్ర సచివాలయంలో జరుగుతున్న ఏడవ జిల్లా కలెక్టర్ల సమావేశంలో భాగంగా సంక్షేమ పథకాలపై సమీక్ష సందర్భంగా ఆయన ఈ కీలక ప్రకటన చేశారు. ఈ నిర్ణయంతో ఐఐటీ, ఐఐఎం, ఎన్ఐటీ వంటి జాతీయ సంస్థలతో పాటు విదేశాల్లోని ప్రతిష్టాత్మక యూనివర్సిటీలలో చదవాలనే విద్యార్థుల కలలు సాకారం కానున్నాయి. కలెక్టర్ల సమావేశంలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాల విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించేలా ప్రోత్సహించాలని, వారికి అవసరమైన శిక్షణ ఇచ్చి ప్రఖ్యాత సంస్థల్లో సీట్లు సాధించేలా చూడాలని సూచించారు. విదేశాల్లో ఉద్యోగాలు సాధించేందుకు వీలుగా ఎస్సీ, ఎస్టీ యువతకు జర్మన్ భాషలో శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. విద్యతోనే సమగ్ర అభివృద్ధి సాధ్యమని, యువతకు నైపుణ్యాభివృద్ధి కల్పించి, ఉపాధి అవకాశాలు మెరుగుపరచడం ద్వారా వారి జీవన ప్రమాణాలను పెంచాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని వివరించారు. **సంక్షేమ పథకాలపై సమీక్ష, కీలక ఆదేశాలు** సూపర్ సిక్స్ పథకాల అమలు, లబ్ధిదారుల ఇంటిగ్రేషన్‌పై ముఖ్యమంత్రి చంద్రబాబు విస్తృతంగా సమీక్షించారు. 'తల్లికి వందనం' ద్వారా 67 లక్షల మందికి రూ. 10 వేల కోట్లు అందిస్తున్నామని, 'స్త్రీశక్తి' పథకం కింద మహిళలు ఇప్పటివరకు 60.6 కోట్ల

# తమిళనాడు ఉత్కంఠకు తెర



నేడు సిఎంగా విజయ్ ప్రమాణం

మద్దతుల లేఖలతో గవర్నర్‌తో మరోమారు భేటీ

ప్రభుత్వ ఏర్పాటుకు విజయ్‌కు గవర్నర్ అనుమతి

11 గంటలకు నెహ్రూ స్టేడియంలో ప్రమాణ కార్యక్రమం

కాంగ్రెస్, లెఫ్ట్ తదితర పార్టీల మద్దతు లేఖలు సమర్పణ

టివికె కూటమి బలం 120కి చేరిక..మద్దతుపై అనేక మెలికలు

2లో

# బెంగాల్ రాజకీయాల్లో బిజెపి శకం

రాష్ట్ర సిఎంగా సువేందు అధికారి

శాసనసభాపక్ష నేతగా ఏకగ్రవీంగా ఎన్నిక

అమిత్ షా సమక్షంలో ఎమ్మెల్యేల భేటీ

నేడు సిఎంగా సువేందు ప్రమాణ కార్యక్రమం

ప్రధాని మోడీ, అమిత్ షా,

తదితర దిగ్గజాల హాజరు

2లో



పశ్చిమ బెంగాల్ రాజకీయాల్లో కొత్త శకం మొదలైంది. రాష్ట్రంలో తొలి బీజేపీ ముఖ్యమంత్రిగా సువేందు అధికారి పగ్గాలు చేపట్టనున్నారు. శుక్రవారం కోల్‌కతాలోని బిశ్వ బంగ్లా కన్వెన్షన్ సెంటర్‌లో కేంద్ర హోంమంత్రి అమిత్ షా సమక్షంలో జరిగిన బీజేపీ శాసనసభా పక్ష సమావేశంలో సువేందు అధికారిని శాసనసభాపక్ష నేతగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శనివారం ఉదయం 11:00 గంటలకు కోల్‌కతాలోని చరిత్రాత్మక బ్రిగేడ్ పరేడ్ గ్రౌండ్స్‌లో ప్రమాణస్వీకార కార్యక్రమం జరుగుతుంది. ఈ కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ, అమిత్ షా, బీజేపీ జాతీయ నేతలు, పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు హాజరుకానున్నారు. పాలనలో సమతుల్యత కోసం ఇద్దరు ఉపముఖ్యమంత్రులను నియమించాలని బీజేపీ హైకమాండ్ నిర్ణయించినట్లు తెలుస్తోంది. మహిళా సాధికారతకు ప్రాధాన్యతనిస్తూ

# సోనార్ బంగ్లా కోసం కృషి



మహనీయుల కలలు సాకారం చేస్తాం

దశాబ్దాలుగా భయం గుప్పిట్లో బెంగాల్

గో అక్రమ రవాణాకు కళ్లెం వేస్తాం

చొరబాటు దారులను పూర్తిగా తరిమికొడతాం

సరిహద్దుల్లో గట్టి నిఘా పెట్టి దేశాన్ని రక్షిస్తాం

కక్షసాధింపు రాజకీయాలకు బిజెపి దూరం

బిజెపి లెజిస్లేచర్ పార్టీ భేటీలో అమిత్ షా స్పష్టీకరణ

2లో

# ఫైళ్ల పరిష్కారంలో అచ్చెన్నాయుడు నెంబర్ వన్



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పరిపాలనలో సాంకేతికతను జోడించి, ఫైళ్ల క్లియరెన్స్‌లో వేగాన్ని పెంచడంపై ముఖ్యమంత్రి చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యంగా వ్యవసాయ శాఖ మంత్రి

**పాలనలో సాంకేతికతను జోడిస్తున్న ఏపీ ప్రభుత్వం**

**ఫైళ్ల క్లియరెన్స్‌లో వేగం పెంచడమే ప్రభుత్వ లక్ష్యం**

**అచ్చెన్నాయుడి పనితనాన్ని ప్రశంసించిన చంద్రబాబు**

# ఏపీ ఈసెట్ ఫలితాలను విడుదల చేసిన మంత్రి నారా లోకేశ్



ఏపీ ఈసెట్ 2026 ఫలితాలు విడుదల

మొత్తం 91.72 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత

ఫలితాలను 'ఎక్స్' వేదికగా ప్రకటించిన మంత్రి నారా లోకేశ్

అధికారిక వెబ్‌సైట్‌తో పాటు వాట్సాప్‌లోనూ ర్యాంకు కార్డుల వెల్లడి

బీటెక్ సెకండియర్‌లోకి లేటరల్ ఎంట్రీ కోసం ఈ పరీక్ష

# వైసీపీలో స్కెచ్.. కూటమిలో అమలు



రియల్ ఎస్టేట్ వ్యాపారంలో అడ్డగోలు లాభాలు ఆర్జించాలని ఉందా ? కోట్లకు పడగలెత్తేయాలని ఆశపడుతున్నారా ?

భీమవరం స్టేట్ బ్యూరో నందిపత్రిక

అక్కడ ప్రైవేటు స్థలాలకు

టీడీఆర్ బాండ్లు

రియల్ ఎస్టేట్

వ్యాపారులకు

రూ.కోట్లలో లబ్ధి

కాసులకు కక్కుర్తి

పడుతున్న అధికారులు

మున్ముందు మరిన్ని

బాండ్లు జారీకి సిద్ధం



# హైదరాబాద్‌లో ప్రధాని మోదీ పర్యటన..

హైదరాబాద్‌కు రానున్న

ప్రధాని మోదీ

బేగంపేట, బోయిన్‌పల్లి,

మారేడ్‌పల్లి పోలీస్ స్టేషన్‌ల

పరిధిలో ఆంక్షలు



# సోనార్ బంగ్లా కోసం కృషి

సోనార్ బంగ్లా కలల సాకారానికి కొత్త ప్రభుత్వం పనిచేస్తుందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా చెప్పారు. తృణమూల్ కాంగ్రెస్, లెఫ్ట్ పార్టీలను ఓడిస్తూ తీర్పునిచ్చిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. బెంగాల్ ఎన్నికల్లో పలు బెదిరింపుల, హింసాత్మక ఘటనలు చోటుచేసుకున్నప్పటికీ ప్రజలు బీజేపీపై విశ్వాసం ఉంచారని, తమ ప్రభుత్వం ఏర్పాటు కాగానే చొరబాటుదారులు, గోవుల అక్రమరవాణాకు పూర్తిగా క్లళెం వేస్తామని స్పష్టం చేశారు. పశ్చిమబెంగాల్ బీజేపీ శానససభాపక్ష నేతగా సువేందు అధికారిని కేంద్రం హోం మంత్రి అమిత్‌షా శుక్రవారంనాడు ప్రకటించారు. 'కాబోయే సీఎం'గా సువేందును అభివర్ణించారు. 'సోనార్ బంగ్లా లక్ష్య సాధన దిశగా పనిచేయడం, బెంగాల్ ప్రజల అంచనాలను నిలబెట్టడం మన బీజేపీ కార్యకర్తలందరి బాధ్యత అన్నారు. కవిగురు రవీంద్రనాథ్ ఠాగూర్ కలలు గన్న భయంలేని, ఆత్మగౌరవంతో తలెత్తుకుని జీవించే బెంగాల్ వైపు నేడు మన ప్రయాణం సాగుతోంది' అని అమిత్‌షా అన్నారు. బెంగాల్ లెజిస్లేటివ్ పార్టీ నేత ఎన్నిక పక్రియను పర్యవేక్షిచేందుకు కేంద్ర పరిశీలకుడిగా అమిత్‌షా శుక్రవారంనాడు హాజరయ్యారు. ఈ సమావేశంలో సువేందు పేరు ప్రతిపాదనకు రాగా, కొత్తగా ఎంపికైన ఎమ్మెల్యేలు ఏకగ్రీవంగా ఆమోదించారు. దీంతో సువేందు అధికారిని బీజేపీ లెజిస్లేటివ్ పార్టీ నేతగా అమిత్‌షా ప్రకటించారు. ఈనెల 9వ తేదీన కోల్‌కతాలోని బ్రిగేట్ పరేడ్

గ్రౌండ్స్‌లో జరిగే కార్యక్రమంలో బీజేపీ ప్రభుత్వం ప్రమాణస్వీకారం చేయనుంది. ఈ సందర్భంగా అమిత్ షా మాట్లాడుతూ... కమ్యూనిస్ట్ పాలన నుంచి బెంగాల్‌లో భయం, హింసాత్మక వాతావరణం ఉందని, ఇది ఆ తర్వాత తీవ్రంగా మారిందని అమిత్ షా ఆరోపించారు. ఇలాంటి పరిస్థితుల్లో బెంగాల్ ప్రజలు బీజేపీకి మద్దతుగా నిలిచారని అన్నారు. ప్రజలు ఆకాంక్షలకు అనుగుణంగా 'సోనార్ బంగ్లా' లక్ష్యంతో ముందుకు సాగుతామని చెప్పారు. బెంగాల్ భయం రహిత సమాజం దిశగా వెళ్తుందని అన్నారు. గత 5 దశాబ్దాలుగా బెంగాల్ శాంతిభద్రతలు, ప్రజాస్వామ్యం, ఆర్థిక వ్యవస్థ పరంగా తీవ్రమైన ప్రతికూల రాజకీయాలను చూసిందని.. బెంగాల్ ప్రజలకు ప్రధాని మోడీ ఇచ్చిన హామీలను నెరవేర్చడం ఇప్పుడు బీజేపీ బాధ్యత అని అన్నారు. బెంగాల్ సంస్కృతి, సంప్రదాయాలను బలోపేతం చేస్తూ, రామకృష్ణ పరమహంస, స్వామి వివేకానంద, శ్రీ అరబిందో, రవీంద్రనాథ్ ఠాగూర్ వంటి వారు కోరుకున్న బెంగాల్ రాష్ట్రాన్ని తీర్చిదిద్దు తామని అన్నారు. ఈ విజయం చాలా ముఖ్యమైందని, 1950లో ప్రారంభమైన సైద్ధాంతిక ప్రయాణం నేడు బెంగాల్‌కు చేరుకుందని, శ్యామా ప్రసాద్ ముఖర్జీ జన్మస్థలంలో బీజేపీ ప్రభుత్వం కొలువుదీరుతుండటం ఒక చారిత్రక ఘట్టమని చెప్పారు. 2014లో ప్రారంభమైన బీజేపీ ప్రస్థానం ఇప్పుడు గంగోత్రి నుంచి గంగాసాగర్ వరకు చేరిందని ఉత్తరాఖండ్ నుంచి బెంగాల్ వరకు బీజేపీ ప్రభుత్వాలే ఉన్నాయని చెప్పారు. ఈ విజయం కోసం 321 మంది బీజేపీ కార్యకర్తలు తమ ప్రాణాలను కోల్పోయారని, ఈ విజయం సులభంగా రాలేదని అమిత్ షా వెల్లడివంచారు. త్రిపుర, అస్సాం, బెంగాల్‌లలో బీజేపీ ప్రభుత్వాలు ఏర్పడటంతో సరిహద్దు భద్రతను మరింత పెరుగుతుందని, అక్రమ రవాణా,

చొరబాట్లను కఠినంగా అణిచివేస్తామని ఆయన చెప్పారు. దేశవ్యాప్తంగా చొరబాటుదారుల్ని గుర్తించి వారిని తరిమివేసి, చొరబాటురహిత దేశంగా మారుస్తామని బీజేపీ హామీ ఇచ్చింది. మమతా బెనర్జీని ఆమె సొంత ఇంటిలో భవానీపూర్‌లో ఓడించి శక్తివంతమైన సందేశాన్ని పంపినట్లు అమిత్ షా చెప్పారు. ఈ విజయంతో బీజేపీపై మరింత బాధ్యత పెరిగిందని, ప్రభుత్వం ఏర్పడిన తర్వాత హింస, కక్షపూరిత రాజకీయాలకు తావు ఉండకూడదని కార్యకర్తల్ని కోరారు. ఉదయం కోల్‌కతా చేరుకున్న అమిత్ షా ప్రఖ్యాత దక్షిణెశ్వర్ కాళీ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి సేవల పాల్గొన్నారు.

# బెంగాల్ రాజకీయాల్లో బిజెపి శకం

ఒక డిప్యూటీ సీఎం పదవిని మహిళా నేత బహుశా అగ్నిమిత్ర పాల్‌కు కేటాయించే అవకాశం ఉంది. ప్రాంతీయ సమీకరణలు దృష్టిలో పెట్టుకుని ఉత్తర బెంగాల్, గిరిజన ప్రాంతాలకు కేబినెట్‌లో పెద్దపీట వేయనున్నారని సమచారం.తమిళనాడులో విజయ్ లాగే సువేందు అధికారి కూడా ఈ ఎన్నికల్లో రెండు చోట్ల భవానీపూర్, నందిగ్రామ్ పోటీ చేసి రెండింటిలోనూ ఘనవిజయం సాధించారు. ముఖ్యంగా భవానీపూర్‌లో మమతా బెనర్జీపై 15,000 పైచిలుకు ఓట్ల మెజారిటీతో గెలిచి 'జెయింట్ కిల్లర్'గా నిలిచారు. 294 స్థానాలున్న బెంగాల్ అసెంబ్లీలో బీజేపీ 207 స్థానాలు గెలుచుకుని స్పష్టమైన మెజారిటీని సాధించింది. టీఎంసీ 80 స్థానాలకే పరిమితమైంది. ఉదయం జరగనున్న ఈ కార్యక్రమం ద్వారా బెంగాల్ గడ్డపై కమల దళం అధికారికంగా పాలనను ప్రారంభించనుంది. సువేందు 1970 డిసెంబరు 15న తూర్పు మేదినీపుర్‌లోని కర్కులీలో జన్మించారు. ఎంఏ చదివారు. ఆయనది రాజకీయ నేపథ్యమున్న కుటుంబం. తండ్రి సిసిర్ అధికారి ఎమ్మెల్యేగా, ఎంపీగా పనిచేశారు. యూపీఏ హయాంలో కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ సహాయమంత్రిగానూ ఉన్నారు.

సువేందు 1995లో తొలిసారి కాంగ్రెస్ నుంచి కౌన్సిలర్‌గా గెలిచారు. 1998లో తండ్రితో కలిసి టీఎంసీలో చేరారు. సువేందు 2006-09 మధ్య రాజకీయాల్లో బాగా ఎదిగారు. 2006లో తొలిసారి కొంటాయి (దక్షిణ) నియోజకవర్గ ఎమ్మెల్యేగా గెలిచారు. అదే ఏడాది కొంటాయి మున్సిపాలిటీ ఛైర్‌పర్సన్‌గానూ బాధ్యతలు చేపట్టి.. మూడేళ్లు ఆ పదవిలో కొనసాగారు. సువేందు రాజకీయ జీవితంలో 2007 నాటి నందిగ్రామ్ ఉద్యమానిది ప్రత్యేక పాత్ర. నందిగ్రామ్‌లో 10 వేల ఎకరాలు సమీకరించి సెజ్‌ను ఏర్పాటు చేయాలని రాష్ట్రంలోని అప్పటి వామపక్ష ప్రభుత్వం భావించింది. దానికి వ్యతిరేకంగా తృణమూల్ పెద్దఎత్తున ఆందోళనలు చేపట్టింది. వాటిని సువేందు ముందుండి నడిపించారు. నందిగ్రామ్ ఉద్యమం విజయవంతం కావడంతో.. జంగల్ మహల్ (పశ్చిమ మేదినీపూర్, పురూలియా, బాంకురా జిల్లాలు) ప్రాంతానికి తృణమూల్ ఇంఛార్జిగా సువేందును మమత నియమించారు. మమతకు అత్యంత సన్నిహిత నేతల్లో ఒకరిగా ఎదిగారు. సువేందు 2009లో తమ్లుక్ స్థానం లోక్‌సభ ఎంపీగా గెలిచి జాతీయ రాజకీయాల్లోకి ప్రవేశించారు. 2016లో నందిగ్రామ్ ఎమ్మెల్యేగా విజయం సాధించి.. మమత సర్కారులో మంత్రి పదవి చేపట్టారు. తృణమూల్ వ్యవస్థాపక సభ్యుడైన ముకుల్ రాయ్ 2017లో పార్టీని వీడారు. అప్పటి నుంచి తృణమూల్‌లో సువేందు ప్రభావం మరింత పెరిగింది. పార్టీలో మమత తర్వాత నంబర్-2 ఈయనేనని అంతా అనుకున్నారు. అయితే క్రమంగా పరిస్థితులు మారిపోయాయి. మమత తన మేనల్లుడు అభిషేక్ బెనర్జీకి పార్టీలో అధిక ప్రాధాన్యమివ్వడం, ఆయనకే పార్టీ పగ్గాలు అప్పగించేలా కనిపించడం సువేందుకు రుచించలేదు. అప్పటికే శారదా కుంభకోణంలో ఆరోపణలు రావడంతో కొంత ఉక్కిరిబిక్కిరయ్యారు. దీంతో 2020 చివర్లో అనూహ్యంగా తృణమూల్‌ను వీడి భాజపాలో చేరారు. 2021 అసెంబ్లీ ఎన్నికల్లో భాజపా తరఫున నందిగ్రామ్ నుంచి బరిలోకి దిగిన సువేందు.. మమతను ఓడించారు. అనంతరం రాష్ట్ర అసెంబ్లీలో ప్రతిపక్ష నేతగా వ్యవహరించారు.

ఈ ఎన్నికల్లో భవానీపుర్‌లో మమతను మరోసారి ఓడించి, ఇప్పుడు ఏకంగా బెంగాల్ సీఎంగా బాధ్యతలు చేపట్టడానికి సిద్ధమయ్యారు.

# హైదరాబాద్‌లో ప్రధాని మోదీ పర్యటన..

### హైదరాబాద్‌కు రానున్న ప్రధాని మోదీ

### బేగంపేట, బోయిన్‌పల్లి, మారేడ్‌పల్లి పోలీస్ స్టేషన్‌ల పరిధిలో ఆంక్షలు

### రేపు అర్ధరాత్రి నుంచి 24 గంటల పాటు అమల్లో ఆంక్షలు

### డ్రోన్లు, పారా గ్లైడర్లను ఎగురవేయడం నిషేధం

(మే 10) ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తెలంగాణలో పర్యటించనున్నారు. రాష్ట్రంలో పలు అభివృద్ధి పనుల శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాల్లో పాల్గొంటారు. అనంతరం సికింద్రాబాద్ పరేడ్ మైదానంలో జరగనున్న బహిరంగ సభలో పాల్గొంటారు. మోదీ పర్యటన నేపథ్యంలో పోలీసులు హైదరాబాద్‌లో పలు ప్రాంతాల్లో ఆంక్షలు విధించారు. బేగంపేట, బోయిన్‌పల్లి, మారేడ్‌పల్లి పోలీస్ స్టేషన్‌ల పరిధిలో రేపు అర్ధరాత్రి 12 గంటల నుంచి 24 గంటల పాటు డ్రోన్‌లు, పారాగ్లైడర్‌లు, రిమోట్ కంట్రోల్ మైక్రో లైట్ విమానాలు ఎగురవేయడాన్ని నిషేధించారు. ఈ మేరకు మల్కాజ్‌గిరి పోలీసులు 'ఎక్స్' వేదికగా ట్వీట్ చేశారు. ప్రధాని పర్యటన నేపథ్యంలో పౌరులు ఆంక్షలను పాటించి పోలీసులకు సహకరించాలని కోరారు.

# అంతర్జాతీయ విద్యాభ్యాసానికి పావలా వడ్డీకే రుణాలు...

ప్రయాణాలు చేశారని, దీనికోసం ప్రభుత్వం ఏటా రూ.1940 కోట్లు ఖర్చు చేస్తోందని తెలిపారు. 'దీపం 2.0' కింద 1.08 కోట్ల మంది లబ్ధిదారులకు రూ.3504 కోట్లు అందజేశామన్నారు. మే 19న మత్స్యకారుల కోసం రూ.286 కోట్లు పంపిణీ చేయనున్నట్లు వెల్లడించారు.

**బుడగజంగాలకు ఎస్సీ ప్రయోజనాలు** సమాజంలో వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం కట్టుబడి ఉందని సీఎం స్పష్టం చేశారు. బుడగజంగాలను ఎస్సీలలో చేర్చాలన్న డిమాండ్‌పై కేంద్రంతో చర్చిస్తామని, కేంద్రం నుంచి అనుమతులు వచ్చేలోపు ఉద్యోగాలు మినహా ఎస్సీలకు వర్తించే అన్ని సంక్షేమ ప్రయోజనాలను వారికి వర్తింపజేయాలని కలెక్టర్లను ఆదేశించారు. ఇది వారి సామాజిక, ఆర్థిక అభివృద్ధికి ఎంతగానో దోహదపడుతుంది.

**పేదల సొంతింటి కల సాకారం** రాష్ట్రంలో పేదల సొంతింటి కలను సాకారం చేసేందుకు ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళ్తోందని సీఎం తెలిపారు. ఆగస్టు 15 నాటికి 2.50 లక్షల ఇళ్లకు, డిసెంబర్ నాటికి మరో 2.38 లక్షల ఇళ్లకు సామూహిక గృహప్రవేశాలు నిర్వహించాలని లక్ష్యంగా నిర్దేశించారు. 2027 డిసెంబర్ నాటికి మరో 10 లక్షల ఇళ్ల నిర్మాణం పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ భూములు, కొండ ప్రాంతాల్లో నిర్మించుకున్న ఇళ్లను క్రమబద్ధీకరించాలని, దీనివల్ల ఒక్క విజయవాడలోనే 60 వేల మందికి, విశాఖలో 30 వేల మందికి లబ్ధి చేకూరుతుందని అన్నారు.

**పరిపాలనలో పారదర్శకత, వేగం** ప్రజలపై ఆర్థిక భారం తగ్గించేలా అధికారులు పనిచేయాలని సీఎం సూచించారు. ముఖ్యంగా విద్య, వైద్యం, విద్యుత్ ఖర్చులు తగ్గించేలా చొరవ చూపాలన్నారు. భూవివాదాలను పరిష్కరించడంలో భాగంగా వచ్చే కలెక్టర్ల సమావేశం నాటికి 22ఏ కింద ఒక్క దరఖాస్తు కూడా పెండింగ్‌లో ఉండకూడదని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. 2027 మార్చి నాటికి భూ రీసర్వే ప్రక్రియ పూర్తి చేసి, పట్టాదారు పాసుపుస్తకాలు జారీ చేయాలని ఆదేశించారు. కలెక్టర్ల సమావేశాలు, సమీక్షలు కేవలం ప్రజల సంక్షేమం కోసమేనని, ప్రతి అధికారి ఈ విషయాన్ని గుర్తుంచుకుని పనిచేయాలని చంద్రబాబు స్పష్టం చేశారు.

# ప్రతిభ ఆధారంగానే ఉద్యోగాలు వస్తాయి.. అడ్డదారులు తొక్కొద్దు:

వరంగల్‌లోని కాళోజీ కళాక్షేత్రంలో నిర్వహించిన మెగా జాబ్ మేళా యువతలో కొత్త ఉత్సాహాన్ని నింపింది. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ, ఎంపీ కడియం కావ్య చేసిన ప్రసంగాలు నిరుద్యోగులకు దిశానిర్దేశం చేశాయి. యువత ఉజ్వల భవిష్యత్తును నాశనం చేసే మత్తుపదార్థాలకు బానిస కావొద్దని కొండా సురేఖ గట్టిగా హెచ్చరించారు. నేటి తరంలో సామాజిక మార్పులు వేగంగా వస్తున్నాయని, యువత నిబద్ధతతో పనిచేస్తూ తమ ప్రతిభను మెరుగుపరుచుకోవాలని సూచించారు. కేవలం ప్రతిభ ఆధారంగానే ఉద్యోగాలు వస్తాయని, అడ్డదారులు తొక్కొద్దని ఆమె హితవు పలికారు. ముఖ్యంగా ఉద్యోగ నియామకాల్లో మహిళలకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆమె ఈ సందర్భంగా ఆకాంక్షించారు.నిరుద్యోగ యువతలో ఉండే మానసిక ఒత్తిడిపై ఎంపీ కడియం కావ్య స్పందించారు. యువత ఒత్తిడికి లోనుకాకుండా ప్రశాంతంగా ఉండాలని, ప్రతిరోజూ మనలో మనం యుద్ధం చేసుకుంటూ మనల్ని మనం మెరుగుపరుచుకోవాలని ఆమె పిలుపునిచ్చారు. ఎన్ని విఫలయత్నాలు ఎదురైనా ఉద్యోగ ప్రయత్నాలను ఆపకూడదని, కష్టపడితేనే జీవితంలో ఉన్నత స్థితికి చేరుకుంటారని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. "మనం తప్పు చేయనంత కాలం ఎవరికీ భయపడాల్సిన అవసరం లేదు" అని మంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలు నిరుద్యోగుల్లో ధైర్యాన్ని నింపాయి. ప్రజాపాలన - ప్రగతి ప్రణాళికలో భాగంగా జరిగిన ఈ మెగా జాబ్ మేళాకు నిరుద్యోగులు భారీగా హాజరయ్యారు. కలెక్టర్ సత్యశారదదేవి, ఎమ్మెల్యే నాగరాజు మరియు ఇతర ముఖ్య నేతలు పాల్గొన్న ఈ కార్యక్రమం, వరంగల్ ప్రాంత యువతకు స్థానికంగానే ఉపాధి అవకాశాలు కల్పించే లక్ష్యంతో నిర్వహించారు.

# ఏపీ ఈసెట్ ఫలితాలను విడుదల చేసిన మంత్రి నారా లోకేశ్

ఆంధ్రప్రదేశ్‌లో ఇంజినీరింగ్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ (ఏపీ ఈసెట్-2026) ఫలితాలు విడుదలయ్యాయి. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ శుక్రవారం ఈ ఫలితాలను 'ఎక్స్' వేదికగా అధికారికంగా ప్రకటించారు. ఈ పరీక్షలో మొత్తం 91.72 శాతం ఉత్తీర్ణత నమోదైనట్టు ఆయన వెల్లడించారు. ఈ ఏడాది ఏప్రిల్ 23న రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన ఈ ప్రవేశ పరీక్షకు మొత్తం 32,434 మంది విద్యార్థులు హాజరు కాగా, వారిలో 29,750 మంది అర్హత సాధించారు. ఈసెట్‌లో అర్హత సాధించిన విద్యార్థులందరికీ మంత్రి లోకేశ్ శుభాకాంక్షలు తెలిపారు. పాలిటెక్నిక్, డిప్లొమా కోర్సులు పూర్తి చేసిన విద్యార్థులు నేరుగా బీటెక్, బీఈ కోర్సుల ద్వితీయ సంవత్సరంలో చేరేందుకు (లేటరల్ ఎంట్రీ) ఈసెట్ ప్రవేశ పరీక్షను నిర్వహిస్తారు. దీని ద్వారా విద్యార్థులు ఒక విద్యా సంవత్సరాన్ని ఆదా చేసుకునే అవకాశం కలుగుతుంది. ఈసెట్‌లో సాధించిన ర్యాంకు ఆధారంగా రాష్ట్రంలోని వివిధ ఇంజినీరింగ్ కళాశాలల్లో ప్రవేశాల ప్రక్రియ జరుగుతుంది. ఫలితాలు, ర్యాంకు కార్డులను విద్యార్థులు అధికారిక వెబ్‌సైట్ ష్వ్.ఖజూంఎష్ట్రవ.ఖజూ.స్త్రశీజ.ఱఅ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. దీంతో పాటు, విద్యార్థులకు మరింత సౌలభ్యంగా ఉండేందుకు ప్రభుత్వం ఈసారి వాట్సాప్ సేవలను కూడా అందుబాటులోకి తెచ్చింది. తమ ఫోన్‌లోని వాట్సాప్ నుంచి 9552300009 నంబర్‌కు సందేశం పంపి కూడా ర్యాంకు కార్డును సులభంగా పొందవచ్చు. ఫలితాల విడుదల ప్రక్రియ పూర్తవడంతో, త్వరలోనే అడ్మిషన్ల కౌన్సెలింగ్ షెడ్యూల్‌ను ఉన్నత విద్యామండలి విడుదల చేయనుంది. విద్యార్థులు తదుపరి ప్రకటనల కోసం అధికారిక వెబ్‌సైట్‌ను గమనిస్తూ ఉండాలని అధికారులు సూచించారు.

# తమిళనాడు ఉత్కంఠకు తెర

తమిళనాట ఉత్కంఠకు తెరపడింది. టివికె అధినేత విజయ్ నేడు సిఎంగా ప్రమాణం చేయబోతున్నారు. వివిధ పార్టీల మద్దతు లేఖలు గవర్నర్‌కు సమర్పించడంతో ప్రభుత్వం ఏర్పాటుకు మార్గం సుగమం అయ్యింది. తమిళనాడులో ఏకైక పెద్ద పార్టీగా నిలిచిన విజయ్ సారథ్యంలోని టీవీకే తొలిసారి ప్రభుత్వం ఏర్పాటు చేయబోతోంది. మెజారిటీకి అవసరమైన సంఖ్యాబలంతో గవర్నర్ ఆర్వీ అర్లేకర్‌ను విజయ్ రాజ్‌భవన్‌లో శుక్రవారం సాయంత్రం కలిశారు. ఎమ్మెల్యేల మద్దతు లేఖను ఆయనకు అందజేశారు. ప్రభుత్వం ఏర్పాటుకు ఆహ్వానించాల్సిందిగా కోరారు. దీంతో సంతృప్తి చెందిన గవర్నర్ కొత్త ప్రభుత్వం ఏర్పాటుకు అనుమతించారు. మరోవైపు కొత్త ప్రభుత్వం ప్రమాణస్వీకారానికి ఏర్పాట్లు చురుగ్గా జరుగుతున్నాయి. శనివారం ఉదయం 11 గంటలకు చెన్నైలోని నెహ్రూ స్టేడియంలో ముఖ్యమంత్రిగా విజయ్ ప్రమాణస్వీకారం చేయనున్నారు. మే 4న అసెంబ్లీ ఫలితాలు వెలువడిన అనంతరం గవర్నర్‌ను విజయ్ కలవడం ఇది మూడోసారి. విజయ్ రెండు చోట్ల గెలవడంతో టీవీకేకు 107 మంది ఎమ్మెల్యేల సంఖ్యా బలం ఉంది. అయితే ప్రభుత్వ ఏర్పాటుకు 118 మంది ఎమ్మెల్యేల బలం అవసరమైంది. ఐదుగురు ఎమ్మెల్యేలున్న కాంగ్రెస్ టీవీకేకు మద్దతు ఇవ్వడంతో ఆ బలం 112కు చేరింది. ఈ క్రమంలో ఇద్దరేసి ఎమ్మెల్యేలున్న వీసీకే, సీపీఐ, సీపీఎం సైతం బేషరుతుగా టీవీకేకు మద్దతివ్వాలని నిర్ణయం తీసుకున్నాయి. దీంతో మెజారిటీ అవసరమైన 118 మంది సభ్యుల బలం టీవీకే సంపాదించగలిగింది. దీనికితోడు ఇద్దరు ఎమ్మెల్యేలు ఉన్న ఐయూఎంఎల్ కూడా టీవీకేకు మద్దతు ప్రకటించింది. దీంతో టీవీకేకు మద్దతిస్తున్న ఎమ్మెల్యేల బలం 120కి చేరుకుంది. తమిళనాడులో విజయ్ నేతృత్వంలోని తమిళగ వెట్రి కళగం ప్రభుత్వం కొలువుదీరడానికి అడుగులు పడుతున్నా.. మిత్రపక్షాల షరతులు ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారాయి. అటు కాంగ్రెస్, ఇటు వామపక్షాలు వీసీకే తమ మద్దతుకు సంబంధించి కీలక ప్రకటనలు చేశాయి. విజయ్ ప్రభుత్వంలో భాగస్వామ్యంపై వామపక్షాలు తమ వైఖరిని స్పష్టం చేశాయి. టీవీకే ప్రభుత్వానికి తాము కేవలం బయటి నుంచే మద్దతు ఇస్తామని.. కేబినెట్‌లో చేరే ఉద్దేశం లేదని లెఫ్ట్ పార్టీలు ప్రకటించాయి. ప్రస్తుత రాజకీయ అనిశ్చితిని తొలగించి, ఒక సెక్యులర్ ప్రభుత్వం ఏర్పాటు కావాలన్న ఉద్దేశంతోనే విజయ్‌కు మద్దతు ఇస్తున్నట్లు వారు తెలిపారు. ఇక, టీవీకేకు ముందుగానే మద్దతు ప్రకటించిన కాంగ్రెస్ పార్టీ.. విజయ్‌కు ఒక కీలకమైన షరతు విధించింది. భవిష్యత్తులో టీవీకే ఎట్టి పరిస్థితుల్లోనూ మతతత్వ పార్టీలతో చేతులు కలపకూడదని కాంగ్రెస్ స్పష్టం చేసింది. ఈ షరతుకు లోబడి ఉంటేనే.. తమ 5 మంది ఎమ్మెల్యేల మద్దతు ఉంటుందని హైకమాండ్ వర్గాలు వెల్లడించాయి. ప్రభుత్వ ఏర్పాటులో అత్యంత కీలకమైన 2 స్థానాలు కలిగిన విదుతలై చిరుతైగల్ కట్చి అధినేత తోల్ తిరుమావళవన్ తనదైన వ్యూహాన్ని తెరపైకి తెచ్చారు. వచ్చే ఉపఎన్నికల్లో తిరుచ్చి ఈస్ట్ నియోజకవర్గాన్ని తమకు కేటాయించాలని ఆయన షరతు పెట్టారు. తిరుమావళవన్ స్వయంగా తిరుచ్చి ఈస్ట్ నుంచి అసెంబ్లీకి పోటీ చేయాలని భావిస్తున్నట్లు సమాచారం. ఈ స్థానం ఇస్తేనే టీవీకేకు మద్దతుపై తుది సంతకం చేసే అవకాశం ఉంది.వామపక్షాలు కేబినెట్‌లో చేరకపోవడం వల్ల విజయ్ తన సొంత పార్టీ ఎమ్మెల్యేలకే ఎక్కువ మంత్రి పదవులు ఇచ్చుకునే అవకాశం ఉంటుంది. కానీ, తిరుమావళవన్ కోరుతున్న 'తిరుచ్చి ఈస్ట్' స్థానం విషయంలో విజయ్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటారనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.

# వైసీపీలో స్కెచ్ ..కూటమిలో అమలు

తాజాగా వాణిజ్య కేంద్రమైన మున్సిపాలిటీలో ఇదే జరిగింది. మాస్టర్ ప్లాన్ వెళ్లే సుమారు ఎనిమిది ఎకరాల భూమిని రియల్ ఎస్టేట్ వ్యాపారి కొనుగోలు చేసుకున్నారు. అందులో మూడు ఎకరాల భూమిని నివాస యోగ్యమైన విధంగా మార్పిడి చేశారు. అందులోనే 40 సెంట్లు భూమి అంటే దాదాపు 1,650 గజాలు మాస్టర్ ప్లాన్ రహదారిలో పడింది. దానికి నాలుగింతలు టీడీఆర్ బాండ్‌లు పొందారు. బాండ్‌ల విలువ సుమారు రూ. 8 కోట్లు ఉంటుంది. గత వైసీపీ హయాంలోనే సదరు పట్టణంలో మాస్టర్ ప్లాన్ రహదారులంటూ ఇటువంటి స్కెచ్ వేశారు. వ్యవసాయ భూముల్లో మాస్టర్ ప్లాన్ రహదారులను సిద్ధం చేశారు. కోట్ల రూపాయల విలువైన టీడీఆర్ బాండ్‌లను మున్సిపాలిటీ మంజూరు చేసింది.రియల్ ఎస్టేట్ వ్యాపారులు భారీ లబ్ధి పొందారు. కోట్ల రూపాయలు వెనుకేసుకున్నారు.అందుకు సహకరించిన మున్సిపల్ అధికారులు పెద్ద మొత్తం లోనే సంపాదించుకున్నారు. కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తర్వాత అటువంటి దందాలకు చెక్ పడుతుందని అంతా భావించారు. కానీ అప్పటి ప్రణాళికలను ప్రస్తుత అధికా రులు అమలు చేస్తున్నారు. రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్న కొందరు వైసీపీ సానుభూతి పరులకు అధికారులు సాగిల బడుతున్నారు. తాజాగా మంజూరు చేసిన టీడీఆర్ బాండ్‌లు ఇప్పుడు సదరు మున్సిపాలిటీలో హాట్ టాపిక్‌గా మారాయి. మున్సిపల్ డైరెక్టరేట్‌లోనూ దీనిపై పెద్ద చర్చే జరుగుతోంది.

**అక్కడంతా వ్యవసాయ భూమే** ప్రస్తుతం టీడీఆర్ బాండ్‌లు జారీచేసిన ప్రాంతంలో వ్యవసాయ భూము లున్నాయి. పైగా ఒకే సర్వే నంబర్‌లో ఎనిమిది ఎకరాల భూమి ఉంది. అందులో నుంచే 60 అడుగుల మాస్టర్ ప్లాన్ రహదారి వెళ్లింది. అలా వెళ్లేలా వైసీపీ హయాంలోనే ప్రణాళిక గీశారు. మళ్లీ అధికారంలోకి వస్తే బాండ్‌లు జారీ చేసుకునేలా మాస్టర్ ప్లాన్ రహదారిని ఏర్పాటు చేశారు. వాస్తవానికి భూ యజమానులకున్న ఎనిమిది ఎకరాల భూమిలో కేవలం మూడు ఎకరాల భూమిని మాత్రమే వినియోగ మార్పిడి చేశారు. కొంత భూమిని వినియోగ మార్పిడి చేస్తే బాండ్‌లు ఇవ్వకూడదన్న నిబంధన ఉంది. అక్కడ లేఅవుట్‌కు అనుమతి కూడా ఇవ్వడానికి లేదు. పట్టణంలో ఇలా ఎన్నో విధాలుగా రహదారులను మాస్టర్ ప్లాన్‌లో కొత్తగా ఏర్పాటు చేశారు. స్థల యజమానులు లేఅవుట్ వేస్తే ఉచితంగా రహదారులు వదలాల్సిన స్థలానికి బాండ్‌లు ఇచ్చేలా వైసీపీ హయాంలో స్కెచ్ వేశారు. వ్యాపారులకు ప్రయోజనం చేకూర్చి తాము లబ్ధిపొందేలా ఏర్పాట్లు చేసుకున్నారు.

**అందరూ కుమ్మక్కయ్యారు..** టీడీఆర్ బాండ్‌లపై జారీపై అప్పట్లో కూటమి నేతలు దుమ్మెత్తిపోశారు. పెద్ద ఎత్తున విమర్శలు గుప్పించారు. వైసీపీ నేత, అధికారులు కుమ్మక్కై బాండ్‌లు జారీచేసి ప్రభుత్వ ధనాన్ని లూటీ చేస్తున్నారంటూ కోడై కూశారు. తీరా కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా అదే దందాకు మున్సిపల్ అధికారులు తెరలేపారు. మాస్టర్ ప్లాన్ రహదారి పేరుతో రియల్ ఎస్టేట్ వ్యాపారులకు సహకరిస్తున్నారు. వాస్తవానికి వైసీపీ హయాంలో బాండ్‌లకు రికార్డు సిద్ధమైంది. ఇప్పుడు అదే రికార్డులను తిరగదోడారు. బాండ్‌లు జారీ చేసేశారు. ముమ్మందు పట్టణంలో మరిన్ని బాండ్‌లు జారీకి సిద్ధమవుతున్నట్టు తెలుస్తోంది. పట్టణ ప్రణాళిక విభాగంలో ఓ అధికారి, మున్సిపాలిటీలో ముఖ్య అధికారి కుమ్మక్కై బాండ్‌ల జారీకి సాహసిస్తున్నారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మున్సిపల్ ప్రాంతీయ అధికారి ఆశీస్సులు కూడా ఉన్నట్టు సమాచారం. తాజాగా 1,650 గజాలకు నాలుగు రెట్లు విలువైన బాండ్‌లు జారీ చేయడం ఇప్పుడు చర్చకు దారితీసింది. మున్సిపాలిటీ ఇచ్చిన బాండ్‌లు విలువ రిజిస్ట్రేషన్ మార్కెట్ విలువ ప్రకారం దాదాపు 8 కోట్లు ఉంటుందని అంచనా. అధికారులకు ఇందులో పెద్ద మొత్తంలోనే ముడుపులు ముట్టినట్టు అంతా గుసగుసలాడుకుంటున్నారు.

**ఇళ్లే లేని చోట బాండ్లు ఎందుకో.. ?** నివాస ప్రాంతాల్లో మాస్టర్ ప్లాన్‌కు అనుగుణంగా రహదారిని విస్తరించాల్సి ఉంటే మున్సిపాలిటీ టీడీఆర్ బాండ్‌లు ఇస్తుంది. భూసేకరణకు మున్సిపాలిటీ వద్ద సొమ్ములుండవు. కాబట్టి భూయజమానులకు నాలుగు రెట్లు విలువైన బాండ్‌లు జారీచేయడం పరిపాటి. కానీ నివాస ప్రాంతాలు లేని, అవసరం లేని చోట మాస్టర్ ప్లాన్ రహదారిలో స్థలం ఉంది కదా అని బాండ్‌లు జారీచేస్తే అది ప్రభుత్వానికి తీరని నష్టం తెచ్చి పెడుతుంది. సదరు బాండ్‌లను కొనుగోలు చేసుకున్న వారంతా ప్రభుత్వ అనుమతి లేకుండా, స్థానిక సంస్థలకు సొమ్ములు చెల్లించకుండా బాండ్‌ల విస్తీర్ణం మేర అదనపు నిర్మాణాలు చేపట్టేందుకు వెసులుబాటు ఉంటుంది. ప్రస్తుతం కాసులకు కక్కుర్తిపడ్డ అధికారులు బాండ్‌లు జారీచేస్తున్నారు. వాణిజ్య కేంద్రంలోని పట్టణ ప్రణాళిక విభాగంలో పనిచేస్తున్న అధికారి అడ్డంగా దోచుకుంటున్నారు. మున్సిపాలిటీ ముఖ్యనేతతో కుమ్మక్కయ్యారు. జనాలను పట్టి పీడిస్తున్నారు. పట్టణ ప్రణాళిక అధికారి అయితే రియల్ ఎస్టేట్ వ్యాపారంలోనూ ఆరితేరిపోయినట్టు పట్టణంలో పెద్ద చర్చే నడుస్తోంది. ముమ్మందు మరింతగా బాండ్‌లు జారీకి సిద్ధమైనట్టు సమాచారం. అవసరం లేని బాండ్‌లు ఎందుకు జారీచేస్తున్నారో అధికారులకే తెలియాలి.

# ఫైళ్ల పరిష్కారంలో అచ్చెన్నాయుడు నెంబర్ వన్

అచ్చెన్నాయుడు ఈ-ఫైళ్ల పరిష్కారంలో చూపిన చొరవ ఒక సరికొత్త రికార్డుకు దారితీసింది.

గతంలో ఈ-ఫైళ్ల క్లియరెన్స్‌కు సగటున 5 గంటల సమయం పట్టేది. అయితే, మంత్రి అచ్చెన్నాయుడు తన శాఖకు సంబంధించిన ఫైళ్లను అత్యంత వేగంగా పరిశీలించి, ఆ సమయాన్ని 2 గంటల 49 నిమిషాలకు తగ్గించారు. పరిపాలనలో జాప్యాన్ని తగ్గించి, ప్రజలకు త్వరితగతిన సేవలు అందించడమే లక్ష్యంగా ఆయన పనిచేస్తున్న తీరును కలెక్టర్ల సమావేశంలో ముఖ్యమంత్రి ప్రత్యేకంగా ప్రశంసించారు. ప్రభుత్వ యంత్రాంగంలో ఈ-ఫైళ్ల విధానం అమలులోకి రావడం వల్ల ఫైళ్లు ఎక్కడ ఆగిపోయాయో ఎప్పటికప్పుడు పర్యవేక్షించే వీలుంటుంది. అచ్చెన్నాయుడు నాయకత్వంలో వ్యవసాయ శాఖ ఈ సాంకేతికతను సమర్థవంతంగా వాడుకుంటూ ముందంజలో ఉందని అధికారులు చెబుతున్నారు. రోజుల తరబడి పెండింగ్‌లో ఉండే ఫైళ్లు ఇప్పుడు గంటల వ్యవధిలోనే పరిష్కారం కావడం అనేది పాలనలో పారదర్శకతకు నిదర్శనం. ఒక మంత్రి స్థాయిలో ఫైళ్లు ఇంత వేగంగా క్లియర్ అవ్వడం వల్ల కింది స్థాయి అధికారులపై కూడా సానుకూల ప్రభావం పెరుగుతుంది. రైతులకు సంబంధించిన పథకాలు, రాయితీలు లేదా ఇతర అనుమతులు త్వరగా మంజూరు కావడానికి ఈ వేగం ఎంతగానో దోహదపడుతుంది.

## ఉద్యోగ విరమణ ప్రతి ఉద్యోగికి విశ్రాంతి..



**చాగలమర్రి రూరల్ మే 8** సుదీర్ఘకాలంగా విధులు నిర్వహించి ఉద్యోగ విరమణ పొందిన ప్రతి ఒక్క ఉద్యోగికి రిటైర్మెంట్ విశ్రాంతి అని చాగలమర్రి మండలం ఐసిడిఎస్ సూపర్వైజర్ సుశీల అన్నారు. శుక్రవారం చింతలచెరువు గ్రామానికి చెందిన అంగన్వాడి టీచర్ జయలలితమ్మ, ముత్యాలపాడు మూడవ సెంటర్ అంగన్వాడి సహాయకురాలు వెంకటసుబ్బమ్మ ల రిటైర్మెంట్ కార్యక్రమానికి సూపర్వైజర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె ఉద్యోగ విరమణ పొందిన వారిని సన్మానించారు. సమగ్ర శిశు అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో అంగన్వాడి టీచర్ గా నియమించబడి మాత శిశు సంరక్షణకు గ్రామంలో విధులు నిర్వహించడం జరిగిందన్నారు. ఎన్ని ఆటుపోట్లు ఎదురైనా పని భారం ఎక్కువ, వేతనం తక్కువ అయినప్పటికీ కుటుంబాన్ని పోషించుకుంటూ ప్రజాసేవ చేయడం జరిగిందన్నారు. ఎందరో విద్యావంతులు ఉన్నప్పటికీ కొందరికి మాత్రమే ఉద్యోగాలు రావడం అదృష్టంగా భావించాలన్నారు. ఉద్యోగం ఒక వరంగా భావించారని సూచించారు. అధికారులకు, ప్రజలకు జవాబుదారీగా ఉంటూ విధులు నిర్వహించడం ఎన్నో సవాళ్లను ఎదురుకోవడమేనని ఆమె తెలిపారు. అంగన్వాడి టీచర్ జయలలిత మాట్లాడుతూ ఉద్యోగంలో చేరినప్పుడు మ్యాన్యువల్ రూపంలో రికార్డులు నిర్వహించే వారమని ప్రస్తుతము సాంకేతిక పరిజ్ఞానం ఉన్న కాలంలో ప్రతి రికార్డులను టెక్నికల్ గా నమోదు చేయాల్సి ఉందని, వీటిలో సూపర్వైజర్,సహపాటి అంగన్వాడి టీచర్లు ద్వారా తెలుసుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## టీకా బాలికలకు ఒక వరం.

### డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేటర్ అధికారి బి వెంగయ్య.




**బద్వేల్, మే 8 (నంది పత్రిక):** 14 సంవత్సరాలు నిండిన బాలికలకు గర్భాశయ ముఖద్వారా క్యాన్సర్ రాకుండా హెచ్ పి వి టీకా ఒక వారం లాంటిదని ,డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేటర్ అధికారి బి వెంగయ్య అన్నారు. బద్వేల్ మండలం కొత్తచెరువు, రంగాపురంలో శుక్రవారం హెచ్ పి వి పై అవగాహన కార్యక్రమం, ఫ్రైడే డ్రైడే కార్యక్రమం జరిగింది. వైద్య సిబ్బంది ఇంటింటి ఫీవర్, లార్వా సర్వేను నిర్వహించి, లార్వా ఉన్న నీటిని పడవేయించారు. 14 సంవత్సరాలు కలిగిన బాలికలకు హెచ్పీవీ టీకాలు వేయించాలి. ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రైడే పాటించాలి. పరిసరాలను శుభ్రంగా పెట్టుకోవాలి. సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలంటూ, బ్యానర్లు చేతపట్టి, వైద్య సిబ్బంది పలు వీధులలో ర్యాలీని నిర్వహించి, నినాదాలు చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేటర్ అధికారి మాట్లాడుతూ, హెచ్ పి వి టీకా బాలికలకు సంజీవని లాగా పని చేస్తుందన్నారు. సరైన సమయంలో పిల్లలకు వ్యాధి నిరోధక టీకాలు ఇప్పించి, మెరుగైన ఆరోగ్యం అందించేటట్లు పిల్లల తల్లిదండ్రులు చేయాలన్నారు. హెల్త్ అసిస్టెంట్ జనార్దన్ రావు మాట్లాడుతూ, నిల్వ ఉన్న నీరు ,తడి ప్రదేశాలలో అప్టేట్, ఆయిల్ బాల్స్, బ్లీచింగ్ ను చల్లిస్తున్నామన్నారు. 104, విలేజ్ హెల్త్ క్లినిక్, అవసరమైన చోట మెడికల్ క్యాంపులను నిర్వహించడం ద్వారా ,ప్రజల వద్దకే వైద్యం అందుతుందన్నారు. అన్ని జబ్బులకు ప్రభుత్వ ఆసుపత్రులలో మందులు సమృద్ధిగా ఉన్నాయన్నారు. ప్రైవేట్ ఆస్పత్రిలో పోయి వేల రూపాయలు పోగొట్టుకోవద్దన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ వీణ, ఏఎన్ఎం దీపిక, ఆశలు, ప్రజలు పాల్గొన్నారు.

## 37 వ వార్డు నందమూరి నగర్ లో రోడ్డుపై ప్రవహిస్తున్న డ్రైనేజీ నీరు.

### ఇబ్బంది పడుతున్న వాహనదారులు వార్డు ప్రజలు పట్టించుకోని మున్సిపల్ అధికారులు.



**నంద్యాల ప్రతినిధి. మే 08 . (నంది పత్రిక ):**సిపిఐ పట్టణ కార్యదర్శి కె ప్రసాద్ హాజరై మాట్లాడుతూ నందమూరి నగర్ లోని మొదటి నీళ్ల ట్యాంకు ఎదురుగా ఉస్మానియా గని మసీదుకు పోయే రహదారిలో ఒకవైపు డ్రైనేజీ సగం వరకు వేసి నిలుపుదల చేయడం వలన ఆ మురికి నీరు మొత్తం రోడ్డుపైకి రావడం జరుగుతుంది .అక్కడ నివసించేవారు దోమలతో ఆ వాసనతో బాధపడుతున్నారు వాహనదారులు పాదచారులు మసీదుకుపోయేవారు చాలా ఇబ్బంది పడుతున్నారు.ఆ ప్రాంత సచివాలయ ఉద్యోగి మున్సిపల్ సిబ్బంది ఏం చేస్తున్నారో అర్థం కావడం లేదు మునిసిపల్ అధికారులు వెంటనే ఆ డ్రైనేజీని పూర్తి చేసి కాలువ పై ఉన్న వాటిని తొలగించి పూడిక తీసి శుభ్రం చేయకపోతే భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పట్టణ సమితి ఆధ్వర్యంలో ఆ ప్రాంత వాసులను కలుపుకొని మున్సిపల్ కార్యాలయంను ముట్టడిస్తామని హెచ్చరించారు.ఎందుకంటే మున్సిపాలిటీకి అక్కడివారు అనేక రకాల పన్నులు చెల్లిస్తున్నారు వారి సమస్యలు పట్టించుకోకపోతే తిరగ బడతారని అన్నారు.ఈ కార్యక్రమంలో నందమూరి నగర్ సిపిఐ శాఖా కార్యదర్శి ఎస్ హుస్సేన్నా నాయకులు సలాం ఖాన్,ఇస్మాయిల్,బాబు,సద్దాం తదితరులు పాల్గొన్నారు.

## కర్నూలు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఘనంగా 'ఫైర్ సేఫ్టీ వీక్' - అగ్నిమాపక భద్రతపై అవగాహన మరియు మాక్ డ్రిల్ నిర్వహణ.





**కర్నూలు నంది పత్రిక బ్యూరో.....**రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు కర్నూలు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో "ఫైర్ సేఫ్టీ వీక్" (మే 4 నుండి 10 వరకు) సందర్భంగా ఈరోజు అగ్నిమాపక భద్రతపై భారీ అవగాహన కార్యక్రమం మరియు మాక్ డ్రిల్ నిర్వహించారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో అగ్ని ప్రమాదాల నివారణ మరియు అత్యవసర సమయాల్లో ప్రాణ ఆస్తి నష్టాలను ఎలా తగ్గించాలో సిబ్బందికి ప్రత్యక్షంగా వివరించారు.ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ మాట్లాడుతూ :- ఆసుపత్రి ఆవరణలో అగ్ని ప్రమాదం సంభవించినప్పుడు రోగులను సురక్షితంగా బయటకు తరలించడం మరియు అగ్నిమాపక యంత్రాల పనితీరుపై ప్రత్యక్ష ప్రదర్శన ఇచ్చామన్నారు.షార్ట్ సర్క్యూట్ లేదా ఇతర కారణాల వల్ల మంటలు అంటుకున్నప్పుడు ముందుగా వార్డుల్లో ఉన్న రోగులను భయాందోళనలకు గురికాకుండా సురక్షిత ప్రాంతాలకు చేర్చాలన్నారు మరియు అగ్నిమాపక పరికరాల నిర్వహణ మరియు వాటిని అత్యవసర సమయాల్లో ఎలా ఉపయోగించాలి అనే వాటిపై అవగాహన అవగాహన కల్పించామన్నారు.రోగుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నాము.ఆసుపత్రి వంటి రద్దీ ప్రాంతాల్లో అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు మొదటి కొన్ని నిమిషాలు అత్యంత కీలకం. అందుకే ప్రతి సిబ్బందికి, ముఖ్యంగా సెక్యూరిటీ మరియు నర్సింగ్ విభాగానికి ఈ అంశంపై పూర్తి అవగాహన ఉండాలని ఈ మాక్ డ్రిల్ నిర్వహించాము," అని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ తో పాటు డాక్టర్ వెంకటరమణ , డిప్యూటీ డాక్టర్ ఎ.పద్మజ అడ్మినిస్ట్రేషన్స్ డాక్టర్ శివ బాల, డాక్టర్ సునీల్ ప్రశాంత్, డాక్టర్ వీఎ కిరణ్ కుమార్, నర్సింగ్ సూపరింటెండెంట్ సావిత్రి భాయ్ మరియు నర్సింగ్, సెక్యూరిటీ, శానిటేషన్ సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ రెడ్ క్రాస్ దినోత్సవం

### -రెడ్ క్రాస్ వ్యవస్థాపకుడు జీన్ హెన్రీ డ్యూనన్ట్ కి ఘన నివాళులు



**నంద్యాల ప్రతినిధి. మే 08 . (నంది పత్రిక ):**నంద్యాల రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో ఘనంగా ప్రపంచ రెడ్ క్రాస్ దినోత్సవం, రెడ్ క్రాస్ వ్యవస్థాపకుడు జీన్ హెన్రీ డ్యూనన్ట్ కి ఘన నివాళులు అర్పించారు.ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నంద్యాల జిల్లా బ్రాంచ్ ఆధ్వర్యంలో రెడ్ క్రాస్ బ్లడ్ స్టోరేజ్ సెంటర్ నందు ప్రపంచ రెడ్ క్రాస్ దినోత్సవం మరియు తలస్మియా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగిందని రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ దస్తగిరి పర్ల తెలిపారు .ఈ కార్యక్రమంలో భాగంగా రెడ్ క్రాస్ వ్యవస్థాపకుడు జీన్ హెన్రీ డ్యూనన్ట్ కి ఘన నివాళులు అర్పించి, రెడ్ క్రాస్ బ్లడ్ స్టోరేజ్ సెంటర్ ప్రథమ వార్షికోత్సవ వేడుక లో భాగంగా కేక్ కట్ చేసి, నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో తల్లి పిల్లల వార్డులో అందరికీ పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రి ఆర్ ఎం ఓ ఇన్చార్జి సూపర్డెంట్ డాక్టర్ రఫీక్, ప్రముఖ వ్యాపారవేత్త గోళ్ళ సుదర్శనం, రెడ్ క్రాస్ ఆర్గాన్ డొనేషన్ మోటివేషన్ కోఆర్డినేటర్ ఆనంద్ గురూజీ, రెడ్ క్రాస్ ట్రెజరర్ నాగేశ్వరరావు, కార్యవర్గ సభ్యులు ఉస్మాన్ భాష, రెడ్ క్రాస్ మహిళ నాయకురాలు వసుందర దేవి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా దస్తగిరి పర్ల మాట్లాడుతూ యూనిటేడ్ ఇన్ హుమైనీటీ మానవత్వం కోసం ఏకమవుదాం అని నినాదంతో ఈ సంవత్సరం రెడ్ క్రాస్ దినోత్సవం జరుపుకోవడం జరుగుతుందని అందులో భాగంగా రెడ్ క్రాస్ సేవలు కోసం లక్ష రూపాయలు విరాళం అందజేసిన ప్రముఖ పారిశ్రామికవేత్త గొల్ల సుదర్శన్ ని ఘనంగా సన్మానించడం జరిగిందని అలాగే ప్రభుత్వ ఆసుపత్రిలో మహిళలకు పిల్లలకు పండ్లు,బెడ్లు పంపించడం జరిగింది అన్నారు.సుదర్శన్ మాట్లాడుతూ రెడ్ క్రాస్ కార్యక్రమాలకు భవిష్యత్తులో తన వంతుగా ఇంకా సహకరిస్తానని అన్నారు.హాస్పిటల్ ఇన్చార్జి సూపర్డెంట్ మాట్లాడుతూ రెడ్ క్రాస్ వారు తక్కువ ధరకే నాణ్యమైన మందులు ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో ఏర్పాటు చేయడమే కాకుండా ప్రపంచ రెడ్ క్రాస్ దినోత్సవం సందర్భంగా తల్లి పిల్లల వార్డులో ప్రతి ఒక్కరికి పనిలో బ్రేడ్లు పంపించడం చాలా సంతోషకరమని అన్నారు.

## "ఫ్రైడే డ్రైడే" ద్వారానే దోమలను అదుపు చేయవచ్చు

### వైద్యాధికారి :చీ.జ. శైలజ, ఖ. సాయి తేజ టి. నరసింహా రెడ్డి సబ్ - యూనిట్ ఆఫీసర్

**బద్వేల్, మే 8(నంది పత్రిక ):**ఫ్రైడే డ్రైడే అనేది ప్రతి శుక్రవారం గ్రామాలు, కాలనీలు, ఇళ్ల పరిసరాల్లో నిల్వ నీరు లేకుండా శుభ్రపరిచే కార్యక్రమం. ఇది ముఖ్యంగా మలేరియా, ఫైలేరియా, డెంగ్యూ,చికున్‌గున్యా,మెదడు వాపు వంటి జ్వారాలు,దోమల ద్వారా వ్యాపించే వ్యాధులను నివారించడానికి నిర్వహిస్తారు.దోమలు ముఖ్యంగా నిల్వ నీటిలో పెరుగుతాయి. కాబట్టి ప్రతి శుక్రవారం "నీరు నిల్వ ఉండకుండా పరిసరాలు పొడిగా (డ్రై ) ఉంచడం" లక్ష్యం.లిఫ్రైడే డ్రైడే ప్రతి శుక్రవారం క్రమం తప్పకుండా పాటించిన యడల దోమలను అదుపు చేయవచ్చు అని వైద్యాధికారి, శైలజ ప్రజలకు, వైద్య సిబ్బందికి తెలియ చేశారు.

డెంగ్యూ వ్యాప్తిని అరికట్టడానికి

దోమల పెరుగుదలను తగ్గించడానికి

గ్రామాలు, కాలనీలు శుభ్రంగా ఉండడానికిప్రజల్లో ఆరోగ్య అవగాహనన పెంచడమే ఫ్రైడే డ్రైడే ముఖ్య ఉద్దేశము అని డాక్టర్ సాయి తేజ గారు ప్రజలకు తెలియచేసారు.ఫ్రైడే డ్రైడే లి చేయవలసిన పద్ధతులను సబ్ - యూనిట్ ఆఫీసర్, టి. నరసింహా రెడ్డి, ఆశా కార్యకర్తలకు, ఎ ఎన్ ఏం , లకు, ప్రజలకు, దోమలు గ్రుడ్డు పెట్టే ప్రదేశాలను, లార్వా లను చూపించి ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది.

తదుపరి వైద్యాధి కారి శైలజ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ,ఈ సంవత్సరం యండలు చాలా తీవ్రంగా వున్నాయి కాబట్టి, ఎవ్వరు కూడా బయట తిరగవద్దు అని, తప్పనిపరిస్థితి అయితే ఉదయం 10 గంటలకు పనులు పూర్తి చేసుకోని ఇంటికి రావాలని,ఎక్కువ మంచినీరు,మజ్జిగ, టెంకాయనీళ్లు, ఓరల్ రీ హైడ్రే షన్ ద్రావణం త్రాగాలి అని తెలియచేసారు. " ప్రతి శుక్రవారం ప్రతి ఇంటిలో చేయవలసిన కార్యక్రమాలు "నీటి ట్యాంకులు మూతపెట్టాలి కూలర్లు, బకెట్లు, డబ్బాలు ఖాళీ చేసి శుభ్రం చేయాలి కొబ్బరి చిప్పలు, టైర్లు, ప్లాస్టిక్ కప్పులు తొలగించాలి ఫ్రిజ్ ట్రేలోని నీరు తొలగించాలిపూల కుండీల్లో నిల్వ నీరు లేకుండా చూడాలివారానికి ఒకసారి బ్లీచింగ్/లార్విసైడ్ ఉపయోగించాలిగ్రామం/కాలనీ స్థాయిలో: డ్రైనేజీలు శుభ్రపరచాలి చెత్త తొలగించాలినిల్వ నీటి ప్రదేశాలు గుర్తించాలి ఫాగింగ్ అవసరమైతే చేయాలి ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి తమ ఇళ్లను శుభ్రంగా ఉంచాలి నిల్వ నీరు లేకుండా చూడాలి ఆరోగ్య సిబ్బందికి సహకరించాలి గ్రామపంచాయతీ / మున్సిపాలిటీ చేయవలసిన కార్యక్రమం,శుభ్రత కార్యక్రమాలు నిర్వహించాలి ఫాగింగ్, బ్లీచింగ్ చేయాలిచెత్త తొలగింపు చేపట్టాలి దోమల సర్వేడెంగ్యూ కేసుల పర్యవేక్షణఅవగాహన కార్యక్రమాలు ఆరోగ్య కార్యకర్తలు & ఆశా కార్యకర్తలచే ఇంటింటి లార్వాల్ సర్వే, ఫీవర్ సర్వే చేయించడం జరిగింది.

**ఆశా కార్యకర్తలు:**

ఇంటింటి సందర్శనలు చేయాలి

నిల్వ నీరు ఉన్న ప్రదేశాలు గుర్తించాలి

ప్రజలకు డెంగ్యూ నివారణపై అవగాహన కల్పించాలి

జ్వరం ఉన్న వారిని గుర్తించి ఆసుపత్రికి పంపాలి

ఫ్రైడే డ్రైడే కార్యక్రమంలో ప్రజల భాగస్వామ్యం పెంచాలి

ఏఎన్ఎం / ఆరోగ్య కార్యకర్తలు:

గ్రామాల్లో దోమల లార్వా సర్వే చేయాలి

డెంగ్యూ అనుమానిత కేసులు నమోదు చేయాలి

ఆరోగ్య విద్య ఇవ్వాలి

శానిటేషన్ చర్యలు పర్యవేక్షించాలి

గ్రామపంచాయతీతో సమన్వయం చేయాలి

ముఖ్య నినాదాలు

"ప్రతి శుక్రవారం డ్రైడే నిర్వహిద్దాం"

"నీరు నిల్వ కాకుండా డెంగ్యూ దూరంగా"

"మన ఇల్లు శుభ్రం మన ఆరోగ్యం సురక్షితం"

ఈ కార్యక్రమంలో, సి హెచ్ ఓ , వెంకటసుబ్బమ్మ, హెల్త్ అసిస్టెంట్ రామతీర్థం, జయరామి రెడ్డి, ఏఎన్ఎం , లక్ష్మీదేవి, జసంత రాణి, ఆశా కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది,.

## దస్తగిరి స్వామి జండా ఉరుసు మహోత్సవం..

**చాగలమర్రి మే 8నంది పత్రిక** మండలంలోని మల్లె వేముల గ్రామంలో వెలసిన దస్తగిరి స్వామి జండా ఉరుసు మహోత్సవం ఈ నెల 14 నుండి ప్రారంభిస్తున్నట్లు నిర్వాహకుడు సుబ్బరాయుడు మస్తాన్ ఖాద్రి తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తల్లి తండ్రికి మించిన దైవం లేదని తల్లిని తండ్రిని వదిలి దేవుళ్ళను దేవతలను జగత్తులో వెతకవద్దని తల్లిదండ్రులు దేవుళ్ళుగా పూజించి వారి ఆశీస్సులను పొందాలన్నారు. 14న గురువారం గంధం, 15న ఉరుసు మహోత్సవం నిర్వహిస్తారన్నారు. పకీర్ల మేళతాళాలతో పురవీధుల్లో ఇంటింటా బయలుదేరి స్వామివారి దర్గాకు చేరుకుంటారని తెలిపారు. నల్లగట్ల భాష భజన బృందం చే ఆధ్యాత్మిక పాటలను నిర్వహిస్తారన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం జరుగుతుందని మస్తాన్ ఖాద్రి తెలిపారు. ఈ ఉరుసు మహోత్సవానికి కర్నూల్ నంద్యాల కడప, అన్నమయ్య జిల్లాల నుండి తరలి వస్తారని ఆయన తెలిపారు.



## పదేపదే చెప్పాలా..? పద్ధతి మార్చుకోరా..?

### పారిశుద్ధ్య పర్యవేక్షక సిబ్బందిపై కమిషనర్ అసహనం

**కర్నూలు నంది పత్రిక బ్యూరో...** నగరంలో మెరుగైన పారిశుద్ధ్యమే ధ్యేయంగా జారీ చేసిన కీలక ఆదేశాల అమలులో ఎందుకింత నిర్లక్ష్యం..? పదేపదే చెప్పాలా..? తాను వచ్చి రెండు నెలలు అవుతున్నా ఇంకా పద్ధతి మార్చుకోరా..? అంటూ నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు అసహనం వ్యక్తం చేశారు. శుక్రవారం ఆయన వై. జంక్షన్‌లోని 16వ శానిటేషన్ డివిజన్‌లో మస్టర్ తనిఖీ నిర్వహించారు. బళ్ళారి చౌరస్తా, సీతరాంనగర్, ఆశోః నగర్, రోజ స్ట్రీట్ తదితర ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులను పరిశీలించారు.

ఉదయం 5:30 గంటలకల్లా విధుల్లో ఉండాలని ఆదేశాలు ఉన్నప్పటికీ, సిబ్బంది మస్టర్ వద్దకే రాకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. పుష్‌కార్ట్ వెంట తీసుకుని రహదారి ఇరువైపులా స్వచ్ఛత పనులు పూర్తి చేసిన అనంతరం, వ్యర్థాలను పూర్తిగా తొలగించాలని ఆదేశించినప్పటికీ అమలు చేయకపోవడంపై పద్ధతి మార్చుకోవాలని హెచ్చరించారు. కార్యక్రమంలో ప్రజారోగ్య అధికారి డాక్టర్ ఎం. రఘు, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్లు శాలిబాష, మునిస్వామి తదితరులు పాల్గొన్నారు.



# అపరిశుభ్రంగా కళాశాల మైదానం



**బండి ఆత్మకూరు నంది పత్రిక మే 8:** బండి ఆత్మకూరు లోని ప్రభుత్వ కళాశాల మైదానం అపరిశుభ్రంగా తయారైంది. కొందరు ప్రైవేటు వ్యక్తులు ఏకంగా కళాశాలలోకి మురుగునీళ్లు, వృధా నీళ్లు వదులుతూ ఉండటంతో కళాశాల ప్రాంతం తటాకాన్ని తలపిస్తూ ఉంది. కళాశాల మైదానంలో ఏడేళ్ల క్రితం టేకు మొక్కలను నాటడం జరిగింది. కళాశాలలో నిత్యం వృధా నీళ్లు పారుతున్న కారణంగా టేకు మొక్కలు చాలా మటుకు కుళ్లిపోయి చనిపోయాయి. కళాశాల ప్రాంతంలోకి ఏకంగా పైపు వేసి వృధా నీటిని కళాశాల మైదానంలోకి వదులుతూ ఉన్నారు. గత కొన్ని నెలల కాలం నుండి కళాశాల మైదానంలో ఇలాంటి పరిస్థితి నెలకొని ఉంది. ఈ విషయంపై కళాశాల ప్రిన్సిపల్ పట్టించుకోవడంలేదని విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ విషయాన్ని శుక్రవారం కళాశాల ప్రిన్సిపల్ వెంకటనారాయణ దృష్టికి తీసుకొని వస్తే ఆయన మరో విధంగా సమాధానం ఇచ్చారు. కళాశాలకు ఈరోజు వచ్చానని, మైదానంలో ఇలాంటి పరిస్థితులు కనపడలేదే అని చెప్పుకొచ్చారు. కళాశాలలో పరిశుభ్రమైన వాతావరణాన్ని నెలకొల్పేందుకు ప్రిన్సిపాల్ ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉంది. కళాశాలలో వృధా నీరు పారుతున్న విషయంపై చర్యలు తీసుకుంటామని ప్రిన్సిపాల్ వివరించారు. ఈ విషయంపై నీళ్లు వదులుతున్న వ్యక్తులను హెచ్చరిస్తామని, లేనిపక్షంలో పోలీసులను ఆశ్రయిస్తామని ప్రిన్సిపాల్ వివరించారు.

# బండి ఆత్మకూరులో డాక్టర్ హేంఢ్రీ జన్మదినోత్సవం



**బండి ఆత్మకూరు నంది పత్రిక మే 8 :** ఇండియన్ రెడ్ క్రాస్ వ్యవస్థాపకులు డాక్టర్ హెంఢ్రీ డ్యూనెంట్ జన్మదినోత్సవాన్ని శుక్రవారం బండి ఆత్మకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించారు. హెంఢ్రీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి భావన రెడ్డి, డిప్యూటీ తాసిల్దార్ శ్రీనివాసులు,మీ ఇంటికి మీ డాక్టర్ వైద్య సిబ్బంది, ఏ ఎస్ ఐ అక్బర్, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పేద ప్రజలకు ఉచిత వైద్య సేవలను అందించారు. బండి ఆత్మకూరు మండల రెడ్ క్రాస్ సబ్ బ్రాంచ్ ప్రతినిధులు షరీఫ్, ఎమ్ ఎల్ హెచ్ పి మానిస, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ శ్రీ మహారాణా ప్రతాప్ సింగ్ జయంతి వేడుకలు.



**కర్నూలు నంది పత్రిక బ్యూరో...** స్థానిక నగరం లోని ఎన్ ఆర్ పేట తన నివాసంలో నిర్వహించిన సమావేశం నందు రాష్ట్ర పొందిలి. రాజ్ పుత్ సంగం రాష్ట్ర అధ్యక్షులు డి విక్రమ్ సింగ్ మాట్లాడుతూ శ్రీ మహారాణా ప్రతాప్ సింగ్ జయంతి సందర్భంగా శనివారము నగరంలోని శ్రీ నగరేశ్వర స్వామి దేవాలయము నందు సాయంత్రం ఐదు గంటలకు శోభాయాత్ర నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర అధ్యక్షులు విక్రమ్ సింగ్ తెలియపరిచారు ఈ కార్యక్రమం నందు నగరంలోని రాజ్పుత్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమమునకు రాజ్పుత్ కులస్తులు బంధుమిత్రులు స్నేహితులు అందరూ పాల్గొని ఈ కార్యక్రమంలో విజయవంతంగా నిర్వహించాలని కోరారు ఈ కార్యక్రమం నందు నగర సంగం అధ్యక్షులు రాఘవేంద్ర సింగ్ నరహరి సింగ్ గోవింద్ సింగ్ తదితరులు పాల్గొన్నారు

# సబ్సిడీపై వ్యవసాయ యంత్రాలు, సాగు పరికరాలు

### - ఎ ఓ అమ్మిరున్నిసా బేగం

**కొత్తపల్లి – నంది పత్రిక :** రైతులకు ఉపయోగపడే వ్యవసాయ యంత్రాలు మరియు సాగు పరికరాలను సబ్సిడీపై పొందాలని మండల వ్యవసాయ అధికారి అమ్మిరున్నిసా బేగం తెలిపారు ఈ సందర్భంగా ఏ ఓ మాట్లాడుతూ అర్హులైన రైతులకు వ్యవసాయ పనిముట్లు ను లాటరీ పద్ధతిలో రైతు ను ఎంపిక చేస్తామన్నారు .50% సబ్సిడీ ఎస్సీ/ఎస్టీ/ చిన్న మరియు సన్న కారి రైతులకు, మహిళా రైతులకు అలాగే 40% సబ్సిడీ ఇతరులకి ఉంటుందన్నారు అర్హత ప్రమాణాలు:- 1భూమిని కలిగి ఉన్న రైతులు,2. గత మూడు సంవత్సరాలలో కనీసం మూడు పంటల సీజన్లలో పాంట,అప్లికేషన్లో బుక్ చేసిన( సిసి ఆర్ సి) హోల్డింగ్ రైతులు అర్హులు.2024-25లో సబ్సిడిని పొందిన లబ్ధిదారులు అర్హులు కాదన్నారు 4 .కుటుంబంలో ఒక సభ్యుడు( ఎస్ ఎం ఏ ఎం) పథకం కింద దరఖాస్తు చేసుకోవచ్చు.రైతులు అవసరమైన వ్యవసాయ యంత్రాలు మరియు పరికరాల కోసం ఆన్లైన్ ప్లాట్ ఫారమ్ ద్వారా స్వతంత్రంగా లేదా గ్రామాలలో ఉన్న రైతు సేవా కేంద్రాలలో సిబ్బంది సహాయంతో దరఖాస్తు చేసుకోవచ్చు.

**కావలసిన డాక్యుమెంట్లు**

1.ఆధార్ కార్డు 2. పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు 2 3.పట్టాదారు పాసు బుక్ 4.ట్రాక్టర్ (ట్రాక్టర్ పనిముట్లు కావలసినవారు) 5. 1-దీ డాక్యుమెంట్ 6. బ్యాంక్ పాస్ బుక్ ట్రాక్టర్లు, మినీ ట్రాక్టర్లు, హార్వెస్టర్లు, బేలర్లు, తైవాన్ స్ప్రేయర్లు, ట్రాక్టర్ దుక్కు, దమ్ము సెట్లు, రోటో వేటర్లు, పవర్ విడర్లు, పవర్ టిల్లరు తదితర వ్యవసాయ పనిముట్లు రాయితీతో రైతులకు అందుబాటులో ఉన్నాయని దరఖాస్తు చేసుకోవడానికి చివరి తేదీ 19.05.2026 ఉందని రైతులకు తెలియజేశారు.



# దశాబ్దాల క్రమబద్ధీకరణ సమస్యకు క్షణాల్లో పరిష్కారం





### ఎల్ఆర్యస్ మేళా మరో రెండు రోజులు

### త్వరగా క్రమబద్ధీకరించుకోని ప్లాట్లపై కఠిన చర్యలు

**కర్నూలు నంది పత్రిక బ్యూరో......** నగరంలో సొంతిల్లు కట్టుకోవాలనే ఆశతో, తక్కువ ధరకు లభిస్తోందనే నమ్మకంతో అనధికార లేఅవుట్లలో ప్లాట్లు కొనుగోలు చేసి మోసపోయిన ఎంతోమంది ప్రజలకు ఇప్పుడు ఊరట లభిస్తోంది. రియల్టర్ల మాటలు నమ్మి, దశాబ్దాలుగా మౌలిక సదుపాయాలు లేక, బ్యాంకు రుణాలు అందక ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలు ఇప్పుడు ఎల్ఆర్యస్ మేళాలో క్షణాల్లో క్రమబద్ధీకరణ పత్రాలు పొందుతున్నారు. ఎల్ఆర్యస్ మేళాపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల ఎల్ఆర్యస్ దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ ముగిసిన విషయం తెలిసిందే. 800కు పైగా దరఖాస్తులు షార్ట్‌ఫాల్, ఫీ ఇంటిమేషన్ తదితర సమస్యల కారణంగా నెలల తరబడి పెండింగ్‌లో ఉన్నాయి. దీంతో నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు ప్రత్యేక చొరవ తీసుకుని, పట్టణ ప్రణాళిక విభాగ అధికారులు, సిబ్బంది, ప్లానింగ్ కార్యదర్శులు, ఎల్‌టిపిలతో కలిసి స్థానిక ఎస్‌బీఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి ఎల్ఆర్యస్ మేళాకు శ్రీకారం చుట్టారు. తొలుత గురు, శుక్రవారాల్లో నిర్వహించగా, విశేష స్పందన దృష్ట్యా మరో రెండు రోజుల పాటు మేళాను పొడిగిస్తూ ఆదేశాలు జారీ చేశారు. దీంతో శని, ఆదివారాలు సైతం మేళా కొనసాగనుంది. క్రమబద్ధీకరించుకోని ప్లాట్లపై కఠిన చర్యలుఎల్ఆర్యస్ పథకానికి దరఖాస్తు చేసుకుని ఫీ ఇంటిమేషన్ వచ్చిన వారు, అలాగే షార్ట్‌ఫాల్‌కు సంబంధించిన అవసరమైన పత్రాలు సమర్పించని వెంచర్లపై చర్యలు తీసుకుంటామని కమిషనర్ చల్లా ఓబులేసు స్పష్టం చేశారు. కాబట్టి దరఖాస్తుదారులు వెంటనే ఎల్ఆర్యస్ ప్రక్రియ పూర్తి చేసుకుని ప్రొసీడింగ్స్ పొందాలని కమిషనర్ సూచించారు.

**ఎల్ఆర్యస్ మేళా.. భళా భళా** గత కొన్ని ఏళ్లుగా ఎల్ఆర్యస్ కోసం ఎదురుచూస్తున్నాం. రాకరాక ఈ పథకం వచ్చింది. దరఖాస్తు చేసుకున్నప్పటికీ ఎల్‌టిపి, అధికారుల మధ్య సమన్వయం లేక ప్రక్రియ పూర్తి కాలేదు. మేళాలో అందరూ ఒకేచోట అందుబాటులో ఉండటంతో అక్కడికక్కడే ప్రొసీడింగ్స్ అందజేశారు. కే. సత్యనారాయణ, సాయిభగీచ వెంచర్, లక్ష్మీపురం

**కమిషనర్‌కు ధన్యవాదాలు** తాను ఎల్ఆర్యస్ పథకానికి దరఖాస్తు చేసుకుని ఆరు నెలలు దాటిందన్నారు. అధికారులు, ఎల్‌టిపిల మధ్య సమన్వయం లేకపోవడంతో తమకు తెలియకే నెలల తరబడి కాలయాపన జరిగిందన్నారు. ఎల్ఆర్యస్ మేళా వల్ల ఒక్కరోజులోనే తమ సమస్యలను పరిష్కారమైందని, కమిషనర్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# ఆర్డీవో కార్యాలయం ముందు జరిగే ఆందోళన కార్యక్రమాన్ని జయప్రదం చేయండి





### రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం చేతి వృత్తిదారులను ఆదుకోవడంలో విఫలం...

**బద్వేల్ మే 8 నంది పత్రిక :** గ్రామీణ ప్రాంతాలలో ఆర్థిక వ్యవస్థ అభివృద్ధికి మూల కారణమైన చేతివృత్తులు ప్రభుత్వాల నిర్లక్ష్యం కారణంగా ఉపాధి అవకాశాలు లేక వలస బాట పట్టి చేతివృత్తులు కుదేలు, అయినాయని రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం చేతివృత్తులను నిర్వీర్యం చేయటన్ని నిరసిస్తూ ఈనెల 18న కడప జిల్లా వ్యాప్తంగా అన్ని ఆర్డిఓ కార్యాలయం ముందు ఆందోళన కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నట్లు చేతి వృత్తుదారుల సమాఖ్య ఆంధ్రప్రదేశ్ కడప జిల్లా ప్రధాన కార్యదర్శి వీర శేఖర్ జిల్లా ఉపాధ్యక్షులు పొంగూరు నాగరాజు తెలిపారు శుక్రవారం బద్వేల్ పట్టణంలోని సిపిఐ కార్యాలయం జివి భవరం నందు జరిగిన చేతి వృత్తిదారుల ముఖ్య కార్యకర్త సమావేశంలో వారు మాట్లాడుతూ..... కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు చేతి వృత్తుదారులకు అనేక హామీలు ఇచ్చి నప్పటికీ వాటి అమలు కోసం కృషి చేయడం లేదన్నారు తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో గతంలో ఆదరణ పథకం కింద పనిముట్లు ఇచ్చేవారని కానీ ఈ పథకం ఈ ప్రభుత్వంలో అమలు కావట్లేదు అని తక్షణమే ప్రతి చేతి వృత్తిదారుడికి 5 లక్షల రూపాయలు రుణము 90 శాతం సబ్సిడీతో ఇవ్వాలని 50 సంవత్సరాలు నిండిన ప్రతి చేతి వృత్తుదారుడికి పింఛన్ ఇవ్వాలని గ్రామీణ ప్రాంతాలలో మూడు సెంట్లు పట్టణ ప్రాంతాలలో రెండు సెంట్లు ఇంటి స్థలాన్ని మంజూరు చేయాలని వారు డిమాండ్ చేశారు బద్వేల్ పట్టణంలో బీసీ భవనాన్ని నిర్మించాలని వారు కోరారు జనాభాలో 56 శాతం ఉన్న వెనుకబడిన తరగతులు కేవలం ఓటు బ్యాంకుకు మాత్రమే ఉపయోగించుకుంటున్నారని వారికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడం లేదని ఎక్కడా కూడా చట్టసభల్లో ప్రాధాన్యత కూడా ఇవ్వడం లేదని వారు పేర్కొన్నారు ప్రభుత్వాలు మారుతున్న చేతి వృత్తిదారుల సమస్యలు మాత్రం పరిష్కారం కావడం లేదని ఒకనాటి గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు పునాదులు వేసి సంపదకు మూలకారకులైన ప్రతిదారులు నేడు కార్పొరేట్ సంస్థల కారణంగా కాక వికలాయ్ ఇబ్బందులు పడుతున్నారని చేతి వృత్తులను ఆదుకోవాలని వారు కోరారు ఈ సమావేశంలో

చేతి వృత్తిదారుల సమాఖ్య ఆంధ్రప్రదేశ్ నాయకులు శివ ప్రసాద్ కొండయ్య( వంశదారుల వృత్తిసంఘం ) క్షర వృత్తిదారుల సంఘం నాయకులు తిరుమల కొండయ్య రజక వృత్తిదారుల సంఘం నాయకులు రామయ్య చెన్నయ్య సుబ్బరాయుడు వడ్డెర సంఘం నాయకులు బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు

# ప్రపంచ తలసేమియా నివారణ దినోత్సవం అవగాహన కార్యక్రమము





**కర్నూలు నంది పత్రిక బ్యూరో......** ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని కేంద్రంలో ప్రపంచ తలసేమియా నివారణ దినోత్సవం అవగాహన కార్యక్రమము ఘనంగా నిర్వహించినారు, ఈ సందర్భంగా చిన్న పిల్లల విభాగపతి డాక్టర్ .విజయ్ ఆనంద్ బాబు ప్రపంచ తలసేమియా నివారణ దినం దినోత్సవాన్ని పురస్కరించుకొని మాట్లాడుతూ తలసేమియా అనేది తల్లితండ్రుల నుండి పిల్లలకు వంశపారంపర్యంగా జన్యుపరంగా సంక్రమించే ఒక రకమైన వారసత్వ రక్త రుగ్మత,ఈ వ్యాధి ఉన్నవారిలో ఎర్ర రక్త కణాల ఉత్పత్తి తగ్గి హిమోగ్లోబిన్ సరిగ్గా పనిచేయకపోవడం వలన తీవ్రమైన రక్తహీనత కలుగుతుంది ,దీనికి తరచూ రక్తమార్పిడి చేయాలనీ తెలిపారు. .పుట్టిన నెలల వ్యవధిలోనే బయటపడే ఈ వ్యాధి వాళ్ళ పిల్లల ఆరోగ్య పరిస్థితి దయనీయంగా మారుతుందని తెలిపారు, పసి పిల్లలను చిన్నప్పటినుంచే గమనిస్తూ ఉండాలని తెలిపారు. రాష్ట్రీయ బాల స్వస్థ్య అధికారి డాక్టర్.మహేశ్వరప్రసాద్ మాట్లాడుతూ ఈ వ్యాధితో బాధపడుతున్న చిన్నారులు ఆకలి లేకపోవడము,మూత్రం పసుపురంగులో రావడము,ముఖం పీక్కుపోవడము,బాల్యంలోనే మడతలు పడినట్టుగా ఉండడము,చర్మం పాలిపోవడము,జ్వరం,ఇన్ఫెక్షన్లు,ఎముకల సాంద్రత తగ్గిపోవడము,వయస్సుకు తగ్గట్లు ఎదుగుదల లేకపోవడము,మిగిలిన పిల్లల మాదిరిగా చురుగ్గా లేకపోవడము, తీవ్రమైన అలసట మరియు బలహీనత,ప్లీహం పరిమాణం పెరగడము, ముఖం పసుపు లేదా తెల్లగా కనిపించడం, బొడ్డు భాగంలో వాపు,జీర్ణ శక్తి మందగించడం,శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు, తదితర లక్షణాలతో బాధపడుతారు అని తెలిపారు . ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని కేంద్రంలో ఉచితంగా కల్పిస్తారు అని తెలిపారు.సెక్రెటరీ డాక్టర్ . రత్నాకర్ రెడ్డి మాట్లాడుతూ పెళ్ళికి ముందు జీన్స్ లో తలసేమియా ఆనవాళ్ళు ఉంటె పెళ్లి రద్దు చేసుకోవడము ఉత్తమం ,గర్భిణిగా ఉన్న మూడు నెలలలోపు తలసేమియకు సంబంధించిన పరిక్షలు చేయించుకోవాలి ,

జీన్స్ లో తలసేమియా ఆనవాళ్ళు ఉంటె గర్భం నుంచి పిండాన్ని తొలగించుకోవడం ఉత్తమం అని తెలిపారు.చిన్న పిల్లల వైద్యులు డాక్టర్. సృజన రెడ్డి మాట్లాడుతూ పెళ్ళికి ముందు హెచ్ పి ఎల్ సి ఈ టెస్ట్ చేయించుకుంటే తలసేమియా వాహకాలు ఉన్నాయా లేవా అని నిర్ధారణ చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమములో , డాక్టర్.ఆనంద్ ప్రకాష్ ,డాక్టర్.కీర్తి, మేనేజర్ ఇర్ఫాన్ మరియు సిబ్బంది , తలసేమియా సొసైటీ యన్ జి ఓ శ్రీకాంత్ మరియు ప్రొజెక్షనిస్ట్ ఎస్.ఖలీల్ పాల్గొన్నారు.

## కేటీఆర్‌లా దోచుకోవడం, దాచుకోవడం తెలియదు: బండి సంజయ్ ఆగ్రహం

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై కేంద్ర సహాయమంత్రి బండి సంజయ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కేటీఆర్‌లా దోచుకోవడం, దాచుకోవడం తనకు తెలియదని అన్నారు. బీఆర్ఎస్ హయాంలో రైతులకు బేడీలు వేసి ఇబ్బందులకు గురిచేశారని ఆరోపించారని, అలా హింసించడం తనకు తెలియదని అన్నారు. వారిలా డ్రగ్స్ తీసుకోవడం కూడా తనకు తెలియదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాళేశ్వరం, ఫార్ములా ఈ రేస్ కేసు, విద్యుత్ కొనుగోళ్లలో అవినీతి చేయడం తమకు తెలియదని ఎద్దేవా చేశారు. కేటీఆర్ నోరు అదుపులో పెట్టుకోవాలని లేదంటే పరిస్థితులు మరోలా ఉంటాయని హెచ్చరించారు. వారి అహంకారం వల్లనే కేసీఆర్ ఓడిపోయి ఫామ్ హౌస్‌కు పరిమితమయ్యారని వ్యాఖ్యానించారు. వరుస ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెబుతున్నప్పటికీ కేటీఆర్‌లో మార్పు రావడం లేదని వ్యాఖ్యానించారు. పరేడ్ మైదానంలో ఈ నెల 10వ తేదీన జరగబోయే ప్రధాని నరేంద్రమోదీ బహిరంగ సభను విజయవంతం చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. తెలంగాణ అభివృద్ధి కోసం కేంద్రం వేల కోట్ల రూపాయల నిధులు ఇస్తోందని అన్నారు. కేంద్ర నిధులతో తెలంగాణలో అంతో ఇంతో అభివృద్ధి జరుగుతోందని అన్నారు. కేంద్రం నిధులివ్వకపోతే తెలంగాణ అభివృద్ధి చెందుతుందా అని ప్రశ్నించారు. తెలంగాణ అభివృద్ధి కోసం మేం ఢిల్లీ నుంచి నిధులు తెస్తుంటే, కాంగ్రెస్ వాళ్లు మాత్రం ఇక్కడి నిధులను అధిష్ఠానానికి పంపుతున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీని నడుపుకోవడానికి తెలంగాణ సొమ్ము ఉపయోగించుకుంటున్నారని ధ్వజమెత్తారు.

# ఘనంగా“గ్రాండ్ ఫినాలే ఏఐ డ్రివెన్ సొల్యూషన్స్ ఫర్ ఎ సస్టైనబుల్ ఫ్యూచర్” కార్యక్రమం






**నంద్యాల ప్రతినిధి. మే 08 . (నంది పత్రిక** ):నంద్యాలలోని శాంతిరామ్ ఇంజనీరింగ్ కళాశాల (ఆటోనమస్) ఆధ్వర్యంలో గత రెండు నెలలుగా నిర్వహిస్తున్న వర్క్ షాప్ కార్యక్రమానికి ముగింపుగా “గ్రాండ్ ఫినాలే ఏఐ డ్రివెన్ సొల్యూషన్స్ ఫర్ ఎ సస్టైనబుల్ ఫ్యూచర్” అనే అంశంపై ఒకరోజు ప్రత్యేక కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది .కళాశాల సెమినార్ హాల్లో నిర్వహించారు.వర్క్షాప్ను విజయవంతంగా పూర్తి చేసి ఎంపికైన విద్యార్థులను అభినందిస్తూ వారికి బహుమతులు మరియు ప్రశంసాపత్రాలు అందజేశారు.ఈ కార్యక్రమాన్ని కళాశాల బేసిక్ సైన్సెస్ విభాగం ఆధ్వర్యంలో, బ్రెయిన్-ఓ-విజన్ సొల్యూషన్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సహకారంతో మరియు ఎస్ఆర్ఈసీ ఐఈఈఈ స్టూడెంట్ బ్రాంచ్, ఐఈఈఈ కంప్యూటర్ సొసైటీ భాగస్వామ్యంతో నిర్వహించారు. ఈ కార్యక్రమం సస్టైనబులే డెవలప్మెంట్ గోల్స్ లక్ష్యాలను దృష్టిలో ఉంచుకొనినిర్వహించబడింది. కళాశాల ప్రిన్సిపల్ డా. ఎం.వి. సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ కృత్రిమ మేధస్సు ఆధారిత సుస్థిర పరిష్కారాలపై నిర్వహిస్తున్న ఈ వర్క్షాప్ కార్యక్రమం విద్యార్థులకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన కల్పించడంలో ముఖ్య పాత్ర పోషిస్తుందని తెలిపారు. గత రెండు నెలలుగా నిర్వహిస్తున్న వర్క్ షాప్ కార్యక్రమంలో మినీ ప్రాజెక్టులను విజయవంతంగా పూర్తి చేసి ఎంపికైన విద్యార్థులను అభినందిస్తూ వారికి ప్రశంసాపత్రాలు మరియు బహుమతులు అందజేశారు.భవిష్యత్లో సాంకేతికత మరియు సుస్థిర అభివృద్ధి పరస్పర అనుసంధానమై ఉన్నాయని పేర్కొంటూ, విద్యార్థులు వినూత్న ఆలోచనలతో సమాజ సమస్యలకు పరిష్కారాలు అందించే దిశగా ముందుకు సాగాలని సూచించారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, పరిశోధనా దృక్పథం మరియు ప్రాయోగిక నైపుణ్యాలను పెంపొందిస్తాయని తెలిపారు.రిసోర్స్ పర్సన్ వై. ప్రణీత్ బాబు మాట్లాడుతూ, కృత్రిమ మేధస్సు ఆధారిత సుస్థిర పరిష్కారాలు సమాజ అభివృద్ధికి మరియు పర్యావరణ పరిరక్షణకు ఎంతో కీలకమని తెలిపారు. ఏఐ సాంకేతికత ద్వారా వివిధ రంగాల్లో వినూత్న, సమర్థవంతమైన మరియు సుస్థిర పరిష్కారాలను అభివృద్ధి చేయవచ్చని పేర్కొన్నారు. విద్యార్థులు సృజనాత్మక ఆలోచనలతో సమాజ సమస్యలకు సాంకేతిక పరిష్కారాలు అందించే దిశగా ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో సాంకేతిక నైపుణ్యాలు, పరిశోధనా దృక్పథం, సమస్య పరిష్కార సామర్థ్యం మరియు బృంద సహకార నైపుణ్యాలు పెంపొందుతాయని తెలిపారు. భవిష్యత్లో సాంకేతిక ఆధారిత అభివృద్ధిలో యువత కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. హెచ్ఓడి డా. బి. శేషయ్య మాట్లాడుతూ, కృత్రిమ మేధస్సు ఆధారిత సుస్థిర పరిష్కారాలపై నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం విద్యార్థుల్లో సృజనాత్మకత, పరిశోధనా దృక్పథం మరియు సాంకేతిక నైపుణ్యాలను పెంపొందిస్తుందని తెలిపారు.ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థులను భవిష్యత్ సవాళ్లకు సిద్ధం చేయడంతో పాటు పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా తీర్చిదిద్దుతాయని పేర్కొన్నారు. విద్యార్థులు వినూత్న ఆలోచనలతో సమాజ సమస్యలకు సాంకేతిక పరిష్కారాలు అందించే దిశగా ముందుకు సాగాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్లు , అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ బస్టాండులో పెరుగన్నం పంపిణీ చేసిన డిఎం సుబ్రహ్మణ్యం



**ఆళ్లగడ్డ ప్రతినిధి మే 8 మంది పత్రిక** ఆళ్లగడ్డలోని ఆర్టీసీ బస్టాండ్ లో శుక్రవారం భగవాన్ శ్రీ సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో ప్రయాణీకులకు పెరుగన్నం వితరణ చేశారు. ఆర్టీసీ డిపో మేనేజర్ సుబ్రమణ్యం ఈ కౌంటర్ ను ప్రారంభించి మాట్లాడుతూ.. ప్రస్తుతం మండు వేసవిలో సత్య సాయి సేవ సమితి వారు మజ్జిగ పంపిణీ తో పాటు పెరుగన్నం వితరణ చేయడాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో డ్రైవర్లు రాజశేఖర్, రమణ, లక్ష్మి రెడ్డి మెకానిక్ కృష్ణ పాల్గొన్నారు

# ముఖ్యమంత్రి సహాయ నిది పేదలకు వరం...ఎంపీ బస్తిపాటి నాగరాజు



**కర్నూలు నంది పత్రిక బ్యూరో.....** ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరం లాంటిదని కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు అన్నారు. గోనెగండ్ల మండలంలోని కుర్నూర్ గ్రామానికి చెందిన శారదమ్మ కు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా అందిన రూ.51,334 ఆర్థిక సహాయం చెక్కును ఆయన పంచలింగాల గ్రామంలోని తన నివాసంలో అందజేశారు.. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరూ ముఖ్యమంత్రి సహాయ నిధి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు...

# రైతులకు శుభవార్త.. రాయితీపై వ్యవసాయ యంత్రాల దరఖాస్తులకు అవకాశం

**వెలుగోడు, మే 8 (నంది పత్రిక):** వ్యవసాయ యాంత్రికరణలో భాగంగా రైతులకు ఆధునిక వ్యవసాయ పరికరాలను రాయితీపై అందించేందుకు ప్రభుత్వం మార్గదర్శకాలు విడుదల చేసినట్లు వెలుగోడు మండల వ్యవసాయ అధికారి స్వాతి తెలిపారు. ఈ మేరకు రైతులు ఈనెల 5వ తేదీ నుంచి 19వ తేదీ వరకు దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించినట్లు పేర్కొన్నారు.వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో అమలు చేస్తున్న ఎస్ఎంఏఎం పథకం కింద ట్రాక్టర్లు, మినీ ట్రాక్టర్లు, హార్వెస్టర్లు, బేలర్లు, తైవాన్ స్ప్రేయర్లు, రోటోవేటర్లు, పవర్ వీడర్లు, పవర్ టిల్లర్లు తదితర వ్యవసాయ యంత్రాలు రాయితీతో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. చిన్న, సన్నకారు రైతులు, మహిళా రైతులు, ఎస్సీ, ఎస్టీ రైతులకు 50 శాతం సబ్సిడీ, ఇతర రైతులకు 40 శాతం సబ్సిడీ అందజేయనున్నట్లు వివరించారు.రైతులు సీడ్. ఏపీ. గవర్నమెంట్.ఇన్/ఎఫ్ఎం. వెబ్సైట్లో నమోదు చేసుకోవాలని సూచించారు. వ్యవసాయ భూమి లేదా ఆర్వోఆర్ భూమి కలిగిన రైతులు మాత్రమే అర్హులని, 2024-25 సంవత్సరంలో ఇప్పటికే సబ్సిడీపై వ్యవసాయ పరికరాలు పొందిన రైతు కుటుంబాలు ఈ పథకానికి అనర్హులని తెలిపారు.దరఖాస్తు చేసుకున్న రైతులను జాయింట్ కలెక్టర్ సమక్షంలో లాటరీ విధానంలో ఎంపిక చేయనున్నట్లు వెల్లడించారు. ఆసక్తిగల రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, మరిన్ని వివరాలకు స్థానిక రైతు సేవా కేంద్రం సిబ్బందిని సంప్రదించాలని సూచించారు

# అధికధరలకు ఎరువులు విక్రయిస్తున్న 5 దుకాణాల లైసెన్స్ 15 రోజులు సస్పెండ్.





## యూరియా,ఎరువులు అధికదరలకు విక్రయిస్తే కఠినచర్యలు. ఎరువుల దుకాణాలు తనికి.

**నంద్యాల సిటీ బ్యూరో మే 8 ( నంది పత్రిక )** నంద్యాలు మండలంలో అధిక ధరలకు ఎరువులు విక్రయిస్తున్న 5 దుకాణాల లైసెన్సులు 15 రోజుల పాటు సస్పెండ్ చేశామని మండల వ్యవసాయ శాఖ అధికారి ప్రసాదరావు పేర్కొన్నారు. మండల వ్యవసాయ అధికారి ప్రసాద రావు నంద్యాల మండలం లో గల పలు ఎరువులు దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది. తనిఖీలో భాగంగా దుకాణాల లో స్టాక్ రిజిస్టర్ ,బిల్ బుక్స్, రసీదులను,దుకాణం లోని నిలువలను పరిశీలించడం జరిగింది. ఆలాగే యూరియా నిల్వలను, రోజువారీ అమ్మకాలను పరిశీలించడం జరిగినది. ఈ సందర్భంగా దుకాణా లలో సరైన ధ్రువపత్రాలు సమర్పించనందున సుమారు 13 లక్షల విలువ గల 83 మెట్రిక్ టన్నుల ఎరువులు తాత్కాలికంగా అమ్మకపు నిలుపుదల చేయడం జరిగింది. అదేవిధంగా వ్యవసాయ పంటలు లేని సమయంలో యూరియా ఎరువులు అధికంగా అమ్మిన 5 దుకాణాల లైసెన్స్ లను 10 నుంచి 15 రోజుల పాటు సస్పెండ్ చెయ్యడం జరిగింది . ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి గారు మాట్లాడుతూ యూరియా వివరాలను ప్రతీ రోజు వ్యవసాయ శాఖ వారు రూపొందించిన బోర్డు యందు అప్డేట్ చెయ్యాలని, స్టాక్ మరియు ధరల పట్టికను రోజు అప్డేట్ చేయాలని, ఎరువులను వీశా కంటే అధికంగా విక్రాయించారదనీ ప్రభుత్వ అనుమతి పొందిన ఎరువులను మాత్రమే విక్రయంచాలని, అవసరమైన అన్ని ధృవ పత్రాలు దుకాణం దారులు సరిగా నిర్వహించాలని లేనిచో ఖీజూ 1985 చట్టం ప్రకారం దుకాణాల పై చట్టపరమైన చర్యలు తీసుకోబడునని హెచ్చరించడం జరిగినది.ల

# మద్యం సేవించి వాహనాలు నడిపితే 10 వేలు జరిమానా - ఎస్సై మల్లికార్జున



**మంత్రాలయం , మే 8,నంది న్యూస్ :-** మద్యం సేవించి వాహనాలు నడిపితే 10 వేల రూపాయలు జరిమానా విధించడం జరుగుతుందని ఎస్సై మల్లికార్జున హెచ్చరించారు. శుక్రవారం స్థానిక జాతీయ రహదారిపై వాహనాలు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఐ దస్తగిరి బాబు ఆదేశాల మేరకు వాహనాల తనిఖీలు చేపట్టామని పేర్కొన్నారు. వాహన దారులు ఖచ్చితంగా రోడ్డు నిభందనలు పాటించాలని వాహనాలకు సంబంధించిన రికార్డులను దగ్గర ఉంచుకోవాలని సూచించారు. అదేవిధంగా ద్విచక్ర వాహన దారులు హెల్మెట్ ధరించి డ్రైవింగ్ లైసెన్స్ కలిగి, వాహన రికార్డులు ఉంచుకోవాలని కోరారు. మద్యం సేవించి వాహనాలు నడపడం నేరమంటూ మిషన్ ద్వారా చెక్ చేస్తూ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుళ్లు ఎంవి రమణ పోలీసులు గోపి, పరమేష్ హోంగార్డ్ నాగేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు.

# ఎల్ బి జి- ఎం జి కాలనీవాసులకు మురికి నీటి కాలువ నిర్మించి సమస్యని పరిష్కరించాలి.సిపిఐ

**కర్నూలు ప్రతినిధి నందిపత్రిక** జొహరాపురంలోని 41 వ వార్డు సచివాలయం అడ్మిన్ టి .మహేష్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్. మునెప్ప నగర సహాయ కార్యదర్శి సి . మహేష్ లు మాట్లాడుతూ కర్నూల్ నగరంలోని 17వ వార్డు నందలి ఎల్బీజీ నగర్ ఎంజినగర్ కాలనీలుగత 20 సంవత్సరాలుగా కొట్టాలేసుకొని జీవనం సాగిస్తున్నారని. అయితే ఎల్బీజీ నగర్ ఎల్జి నగర్ మధ్యలో మురికి నీరు పోవడానికి ఇంతవరకు మట్టి కాలువ ద్వారా అక్కడి నుండి హంద్రీ లో పోవడానికి కాలనీ కింద ఉన్నటువంటి కాలి స్థలం ద్వారా మురికి నీరు వెళుతూ ఉండేదని అయితే కింద ఉన్నటువంటి 914/బి సర్వే నంబర్ స్థలంలో పూర్తిగా మట్టి వేసి మురుగునీరు కిందికి వెళ్లకుండా అక్కడే కాలనీలో నిలిచిపోయిందని వారన్నారు. అయితే ఎల్జి నగర్ లో ఉండే తూము ద్వారా క్రింద ఉండే పొలాలకు కేసి కెనాల్ నీరు వెళ్లేదని అందులోనే మురికి నీరు కూడా అందిట్లోకి పోయేదని అయితే 914/బి సర్వే నంబర్ ఖాళీ స్థలం క్లీన్ చేయడం ద్వారా ఏదైతే దాదాపుగా 6 నుంచి 8 అడుగుల కాల్వ ఉండేది అది ఇప్పుడు పూర్తిగామూతబడిపోయిందని కాబట్టి తక్షణమే మున్సిపల్ అధికారులు స్పందించి ఈ యొక్క మురికి నీరు పోవడానికి కాలువ ఏర్పాటు చేయాలని చెప్పేసి ఈ సందర్భంగా అడ్మిన్ పై అధికారుల దృష్టికి తీసుకొని వెళ్తానని సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు .ఈ కార్యక్రమంలో ఏ ఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కే. శ్రీనివాసులు నగర కార్యవర్గ సభ్యులు సి .కుమార్ యన్ జి నగర్ శాఖ కార్యదర్శి ఎం మహేష్ .చంద్ర వైఫ్ నగర అధ్యక్షులు నాగరాజులు పాల్గొన్నారు



# జూలపల్లె అబ్దుల్లా స్వామి దర్గా ఉరుసు వేడుకల్లో పాల్గొన్న టీడీపీ రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్





**నంద్యాల సిటీ బ్యూరో మే 8 ( నంది పత్రిక )** నంద్యాల జిల్లా గోస్పాడు మండలం జూలేపల్లె గ్రామంలో వెలసిన శ్రీ అబ్దుల్లా స్వామి దర్గా ఉరుసు వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ వేడుకలకు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు . దర్గాను దర్శించుకున్న ఫయాజ్, స్వామి వారికి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫయాజ్ మాట్లాడుతూ మతసామరస్యానికి ప్రతీకగా నిలిచే ఇటువంటి ఉరుసు వేడుకల్లో పాల్గొనడం సంతోషంగా ఉందని, ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గోస్పాడు మండల టిడిపి కన్వీనర్ తులసిశ్వర్ రెడ్డి, జూలపల్లె గ్రామ టిడిపి నాయకులు, దీబగుంట్ల సొసైటీ చైర్మన్ ఓబుల్ రెడ్డి, సుబ్బయ్య, దీపక్ రెడ్డి , ప్రసాద్ రెడ్డి, కార్యకర్తలు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

# మహిళల భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహణ



**వెలుగోడు, మే 8 (నంది పత్రిక):** వెలుగోడు పట్టణంలో ని సాయిబాబా టెంపుల్ కమిటీ హాల్లో మహిళల భద్రత, మైనర్ బాలికల రక్షణపై అవగాహన కార్యక్రమం గురువారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీఐ సురేష్ కుమార్ రెడ్డి ఎస్సై బి సురేష్ పాల్గొని వారు మాట్లాడుతూ, సమాజంలో పెరుగుతున్న ఈవ్ టీజింగ్ ఘటనల పట్ల తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా మైనర్ బాలికల పాఠశాలలు, కళాశాలలకు వెళ్లే సమయంలో జాగ్రత్తలు పాటించాలని, అనుమానాస్పద వ్యక్తుల ప్రవర్తన గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు.తల్లులకు బాలికలపై ప్రత్యేక శ్రద్ధ అవసరమని, పిల్లలతో స్నేహపూర్వకంగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకోవాలని సూచించారు. సోషల్ మీడియా వినియోగంలో జాగ్రత్తలు తీసుకోవాలని, పరిచయస్తులతో వ్యక్తిగత వివరాలను పంచుకోవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో మహిళలు, యువతులు, పెద్ద సంఖ్యలో పాల్గొని మహిళల భద్రతకు సంబంధించిన పలు విషయాలపై అవగాహన పొందారు.

## షార్ట్ సర్క్యూట్ కు గ్యాస్ పేలి గుడిసె దగ్ధం పరామర్శించిన సంధ్య విక్రమ్ కుమార్



**కర్నూలు ప్రతినిధి నందిపత్రిక** కోడుమూరు పట్టణంలో విక్రమ్ నాయుడు గుడిసె షార్ట్ సర్క్యూట్ తో మంటలు వ్యాపించి గ్యాస్ పేలి పూర్తిగా దగ్ధమైన విషయం తెలిసి హుటాహుటిన కోడుమూరు పట్టణం చేరుకొని ఆ కుటుంబాన్ని పరామర్శించి ధైర్యాన్ని భరోసాన్ని నింపి అధికారుల దృష్టికి సమస్యను తీసుకుపోయి అండగా నిలవాల్సిందిగా కోరిన సంధ్యా విక్రమ్ కుమార్ అనంతరం తను కూడా వ్యక్తిగతంగా ఒక నెలకు సరిపడే నిత్యవసర సరుకులను అందజేస్తానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో రాయలసీమ జోన్ జనసేన పార్టీ ప్రోగ్రాం నిర్వహణ సభ్యులు శాలు భాష సీనియర్ నాయకులు రాముడు చనుగొండ్ల మిన్నెల తేజ మరియు భారీగా కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు

## ఉప్పరపల్లిలో గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో సిసి కెమెరాల ఏర్పాటు

**నేరాల నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణే లక్ష్యం:ఎస్సై క్రాంతి కిరణ్**




**కేసముద్రం, మే 08(నంది పత్రిక):**శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణకు సిసి కెమెరాలు ఉపయోగమని కేసముద్రం ఎస్ఐ క్రాంతికిరణ్ అన్నారు. శుక్రవారం ఉప్పరపల్లి గ్రామంలో శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ లక్ష్యంగా గ్రామ సర్పంచ్ ఏర్పుల సునిత కుమరస్వామి ఆధ్వర్యంలో గ్రామంలోని ప్రధాన కూడళ్లు, ముఖ్యమైన ప్రాంతాల్లో సుమారు రూ.85 వేలు విలువ గల ఆరు కెమెరాలు అమర్చినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై క్రాంతి కిరణ్ మాట్లాడుతూ గ్రామాల్లో సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాలకు అడ్డుకట్ట వేయవచ్చు. దొంగతనాలు, అసాంఘిక కార్యకలాపాలను నియంత్రించడంతో పాటు ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు కూడా ఉపయోగపడతాయన్నారు. గ్రామాభివృద్ధికి కృషి చేస్తున్న సర్పంచ్ ను అభినందించారు. ప్రజలు కూడా పోలీసులకు సహకరించాలని పిలుపునిచ్చారు. గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటుపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. 24 గంటల నిఘాతో గ్రామంలో భద్రత పెరుగుతుందని, ఆకతాయిల ఆగడాలకు అడ్డుకట్ట పడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు కుండే బాల కుమార్, మంద ప్రవీణ్, గ్రామ పెద్దలు సంకు శ్రీనివాస్ రెడ్డి, ఎసల్ల సత్యనారాయణ, సుధగాని విజేందర్, మంచాల కుమారస్వామి, కారోబార్ కంచ కట్టయ్య, ఏర్పుల కృష్ణ మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఈ-ఫైళ్ల క్లియరెన్స్‌లో మంత్రి అచ్చెన్నాయుడు సరికొత్త రికార్డు

**- గంటల్లో ఫైళ్ల పరిష్కారం.. మంత్రి అచ్చెన్న పనితీరుకు సీఎం చంద్రబాబు ప్రశంసలు**

**- పారదర్శకత, వేగం, సమర్థత..**

**- మంత్రి అచ్చెన్నాయుడు ప్రత్యేకత**



**అమరావతి, బ్యూరో చీఫ్ మే 8నంది పత్రిక** ఈ-ఫైళ్ల క్లియరెన్స్‌లో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అసాధారణ వేగం ప్రదర్శిస్తూ పరిపాలనలో కొత్త ప్రమాణాలను నెలకొల్పుతున్నారు. ప్రజలకు వేగవంతమైన సేవలు అందించాలనే లక్ష్యంతో ఆయన తీసుకుంటున్న చర్యలు ప్రభుత్వ యంత్రాంగంలో చురుకుదనాన్ని పెంచుతున్నాయి. గతంలో ఈ-ఫైళ్ల క్లియరెన్స్‌కు సుమారు 5 గంటల సమయం తీసుకున్న మంత్రి అచ్చెన్నాయుడు, ప్రస్తుతం భారీ స్థాయిలో ఫైళ్లు వచ్చినప్పటికీ సరాసరి కేవలం 2 గంటల 49 నిమిషాల వ్యవధిలోనే ఫైళ్లను డిస్పోజ్ చేస్తుండటం పరిపాలనా సామర్థ్యానికి నిదర్శనమని అధికారులు వెల్లడించారు. ఈ-ఫైళ్ల క్లియరెన్స్‌ను రోజుల వ్యవధి నుంచి గంటల వ్యవధిలోకి తీసుకురావడంపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంతృప్తి వ్యక్తం చేశారు. పరిపాలనలో వేగం, పారదర్శకత, ప్రజా ప్రయోజనాల పట్ల కట్టుబాటుతో ముందుకు సాగుతున్న మంత్రి అచ్చెన్నాయుడి పనితీరును సీఎం ప్రత్యేకంగా అభినందించారు. మంత్రి అచ్చెన్నాయుడు నాయకత్వంలో వ్యవసాయ, అనుబంధ శాఖల పరిపాలన మరింత సమర్థవంతంగా మారుతోందని, ప్రజలకు వేగవంతమైన సేవలు అందించాలనే ప్రభుత్వ సంకల్పాన్ని ఆయన కార్యాచరణ స్పష్టంగా ప్రతిబింబిస్తోందని అధికారులు పేర్కొన్నారు.

# నంద్యాల రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో ఘనంగా ప్రపంచ రెడ్ క్రాస్ దినోత్సవం,





**రెడ్ క్రాస్ వ్యవస్థాపకుడు జీన్ హెన్రీ డ్యూనన్ట్ కు ఘన నివాళులు**

**రెడ్ క్రాస్ కు లక్ష రూపాయలు విరాళంగా ఇచ్చిన దాత గోళ్ళ సుదర్శనం కు ఘన సన్మానం**

**ప్రభుత్వ ఆసుపత్రి మహిళల వార్డులో పండ్లు, బ్రెడ్లు పంపిణీ**

**నంద్యాల సిటీ బ్యూరో మే 8 ( నంది పత్రిక )** ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నంద్యాల జిల్లా బ్రాంచ్ ఆధ్వర్యంలో రెడ్ క్రాస్ బ్లడ్ స్టోరేజ్ సెంటర్ నందు ప్రపంచ రెడ్ క్రాస్ దినోత్సవం మరియు తలస్మియా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగిందని రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ దస్తగిరి పర్ల తెలిపారు ఈ కార్యక్రమంలో భాగంగా రెడ్ క్రాస్ వ్యవస్థాపకుడు జీన్ హెన్రీ డ్యూనన్ట్ గారికి ఘన నివాళులు అర్పించి, రెడ్ క్రాస్ బ్లడ్ స్టోరేజ్ సెంటర్ ప్రధమ వార్షికోత్సవ వేడుక లో భాగంగా కేక్ కట్ చేసి, నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో తల్లి పిల్లల వార్డులో అందరికీ పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రి ఆర్ ఎం ఓ ఇన్చార్జి సూపర్డెంట్ డాక్టర్ రఫీక్, ప్రముఖ వ్యాపారవేత్త గోళ్ళ సుదర్శనం, రెడ్ క్రాస్ ఆర్గాన్ డొనేషన్ మోటివేషన్ కోఆర్డినేటర్ ఆనంద్ గురూజీ, రెడ్ క్రాస్ ట్రెజరర్ నాగేశ్వరరావు, కార్యవర్గ సభ్యులు ఉస్మాన్ భాష, రెడ్ క్రాస్ మహిళ నాయకురాలు వసుందర దేవి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా దస్తగిరి పర్ల మాట్లాడుతూ మానవత్వం కోసం ఏకమవుదాం అని నినాదంతో ఈ సంవత్సరం రెడ్ క్రాస్ దినోత్సవం జరుపుకోవడం జరుగుతుందని అందులో భాగంగా రెడ్ క్రాస్ సేవలు కోసం లక్ష రూపాయలు విరాళం అందజేసిన ప్రముఖ పారిశ్రామికవేత్త గోళ్ళ సుదర్శన్ ను ఘనంగా సన్మానించడం జరిగింది. ప్రభుత్వ ఆసుపత్రిలో మహిళలకు పిల్లలకు పండ్లు,బెడ్లు పంపించడం జరిగింది అన్నారు .సుదర్శన్ మాట్లాడుతూ రెడ్ క్రాస్ కార్యక్రమాలకు భవిష్యత్తులో తన వంతుగా ఇంకా సహకరిస్తానని అన్నారు . హాస్పిటల్ ఇన్చార్జి సూపర్డెంట్ మాట్లాడుతూ రెడ్ క్రాస్ తక్కువ ధరకే నాణ్యమైన మందులు ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో ఏర్పాటు చేయడమే కాకుండా ప్రపంచ రెడ్ క్రాస్ దినోత్సవం సందర్భంగా తల్లి పిల్లల వార్డులో ప్రతి ఒక్కరికి పనిలో బ్రేడ్లు పంపించడం చాలా సంతోషకరమన్నారు.

# కాంగ్రెస్ లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ మాటలు మాత్రమేనా?

**బీసీ హక్కుల కోసం గొంతెత్తినందుకే రాజ్యాంగ విరుద్ధ సస్పెన్షన్.**

**ఎన్ఎస్యుఐ నాయకులు పెరుమాండ్ల చరణ్ గౌడ్**



**కేసముద్రం, మే 08(నంది పత్రిక):**మహబూబాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నియామకంలో బీసీ సామాజిక వర్గానికి న్యాయం చేయాలని, కాంగ్రెస్ పార్టీ కోసం 2011 నుండి నిరంతరం పోరాడుతున్న ఎన్ ఎస్ యు ఐ, యువజన కాంగ్రెస్ కార్యకర్తలకు ప్రాధాన్యత ఇవ్వాలని శాంతియుతంగా డిమాండ్ చేసినందుకు తనపై ఇండియన్ యూత్ కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి పదవి నుండి ఎటువంటి షోకాజ్ నోటీసు లేకుండా, వివరణ కోరకుండా, అంతర్గత విచారణ నిర్వహించకుండా సస్పెన్షన్ విధించడం పూర్తిగా ప్రజాస్వామ్య విరుద్ధం, రాజ్యాంగ విరుద్ధమని పెరుమాండ్ల చరణ్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనేక సభల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేస్తామని, బీసీ యువతకు రాజకీయంగా అవకాశాలు కల్పిస్తామని, పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తలకు గౌరవం ఇస్తామని ప్రకటించారు. కానీ నేడు వాస్తవ పరిస్థితుల్లో మాత్రం బీసీ వర్గాలకు న్యాయం జరగడం లేదు. నామినేటెడ్ పోస్టుల భర్తీలో బీసీ యువతకు అవకాశాలు దక్కడం లేదు. పార్టీ కోసం కష్టపడిన అనుబంధ సంఘాల కార్యకర్తలను పక్కన పెట్టి, చివరి నిమిషంలో వచ్చిన వారికి పదవులు ఇవ్వడం బాధాకరమని, తాను 2011 నుండి కాంగ్రెస్ సిద్ధాంతాలను నమ్మి గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు పార్టీ కోసం ఎన్నో పోరాటాలు చేశానని, ఎన్ ఎస్ యు ఐ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడిగా విద్యార్థుల సమస్యలపై ఉద్యమాలు నిర్వహించి, బిఆర్ఎస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై, కేంద్ర బీజేపీ ప్రభుత్వ నిరంకుశ నిర్ణయాలపై హైదరాబాద్ నుండి ఢిల్లీ వరకు అనేక నిరసన కార్యక్రమాల్లో పాల్గొన్నట్లు తెలిపారు. పార్టీ కోసం లాఠీ దెబ్బలు తిన్నాను, కేసులు ఎదుర్కొన్నాను, కానీ కాంగ్రెస్ సిద్ధాంతాలపై నమ్మకం కోల్పోలేదనీ, మహబూబాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నియామకంపై తాను చేసిన నిరసన పూర్తిగా శాంతియుతం, ప్రజాస్వామ్యబద్ధమైనదనీ తెలిపారు. బీసీ సమాజానికి న్యాయం చేయాలని, పార్టీ కోసం ఎన్నో సంవత్సరాలు కష్టపడ్డ ఎన్ ఎస్ యు ఐ, యూత్ కాంగ్రెస్ కార్యకర్తలకు అవకాశాలు ఇవ్వాలని మాత్రమే డిమాండ్ చేసినట్లు తెలిపారు. కానీ దానికి ప్రతిఫలంగా తనపై సస్పెన్షన్ విధించడం బీసీ సమాజాన్ని అణచివేయడమేనని, ఈ ఘటన ఒక వ్యక్తిపై జరిగిన అన్యాయం మాత్రమే కాదనీ, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అని చెప్పే నాయకత్వం వాస్తవానికి బీసీ యువత గొంతును ఎంతవరకు అణచివేస్తుందో చూపించే ఉదాహరణగా ఉందన్నారు. బీసీ హక్కుల కోసం ప్రశ్నిస్తే పదవులు తీసేస్తారా? పార్టీ కోసం 15 సంవత్సరాలు కష్టపడిన కార్యకర్తలకు ఇదేనా గౌరవం? అనే ప్రశ్నలు ఇప్పుడు కాంగ్రెస్ కార్యకర్తలలో, ముఖ్యంగా బీసీ యువతలో తీవ్రంగా వినిపిస్తున్నాయి. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్ వెంటనే జోక్యం చేసుకుని, బీసీ సమాజానికి న్యాయం చేయడంతో పాటు తనపై విధించిన సస్పెన్షన్‌ను తక్షణమే ఎత్తివేయాలని వినమ్రంగా విజ్ఞప్తి చేశారు. బీసీలకు న్యాయం జరిగి కాంగ్రెస్ సిద్ధాంతాలను కాపాడే కార్యకర్తలకు గౌరవం దక్కే వరకు తన పోరాటం కొనసాగుతుందని పెరుమాండ్ల చరణ్ గౌడ్ తెలిపారు.

## జిల్లా గ్రంథాలయ సంస్థకు చెల్లించాల్సిన సెస్‌ను ఎప్పటికప్పుడు చెల్లించాలి మున్సిపల్ కమిషనర్లు, జిల్లా పంచాయతీ అధికారికి ఆదేశించిన జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి




**భీమవరం:బ్యూరో చీఫ్ మే 8నంది పత్రిక** జిల్లా గ్రంథాలయ సంస్థకు మున్సిపాలిటీలు, పంచాయతీల ద్వారా చెల్లించాల్సిన గ్రంథాలయ సెస్‌ను ప్రతి నెలా ఎప్పటికప్పుడు చెల్లించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మున్సిపల్ కమిషనర్లు మరియు జిల్లా పంచాయతీ అధికారిని ఆదేశించారు. శుక్రవారం జాయింట్ కలెక్టర్ ఛాంబర్ నుండి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో గ్రంథాలయ సెస్ చెల్లింపులు, వేసవి విజ్ఞాన శిబిరాల నిర్వహణ తదితర అంశాలపై జిల్లాలోని మున్సిపల్ కమిషనర్లు, జిల్లా పంచాయతీ అధికారి, డిప్యూటీ ఎంపీడీవోలు, శాఖ గ్రంథాలయ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, మున్సిపాలిటీ వారీగా జిల్లా గ్రంథాలయ సంస్థకు చెల్లించాల్సిన సెస్ బకాయిల వివరాలను తెలుసుకున్నారు. గ్రంథాలయ భవనాల మరమ్మతులు, మౌలిక సదుపాయాల కల్పన, పుస్తకాల కొనుగోలు, ఉద్యోగుల జీతభత్యాల చెల్లింపులు వంటి అవసరాలు ఈ సెస్ ద్వారానే నిర్వహించ బడుతున్నందున సకాలంలో చెల్లింపులు జరగడం అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు. అలాగే జిల్లాలోని పంచాయతీల నుండి గ్రంథాలయ సంస్థకు చెల్లించాల్సిన సెస్ వసూళ్లపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా పంచాయతీ అధికారి వై.దోసిరెడ్డిని ఆదేశించారు. జిల్లాలోని 31 గ్రంథాలయాలలో నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన శిబిరాలపై సమీక్షిస్తూ, ప్రతి గ్రామం మరియు మండలంలో ఉన్న పిల్లలకు ఈ శిబిరాల గురించి అవగాహన కల్పించేలా మండల స్థాయి అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. విజ్ఞాన శిబిరాల నిర్వహణలో అన్ని శాఖల అధికారులు భాగస్వాములు కావాలని, మండల స్థాయి అధికారులు ప్రత్యేక బాధ్యతతో వ్యవహరించాలని ఆదేశించారు. ఈ శిబిరాలలో చిత్రలేఖనం, చెస్, క్యారమ్స్, స్పోకెన్ ఇంగ్లీష్, యోగ, సింగింగ్ తదితర అంశాలలో నైపుణ్యం కలిగిన వారితో శిక్షణ అందించాలన్నారు. జిల్లా, మండల స్థాయి అధికారులు తమ పిల్లలను కూడా గ్రంథాలయాలకు తీసుకువచ్చి పుస్తక పఠనంపై ఆసక్తి పెంపొందించాలన్నారు. గ్రంథాలయాలలో నిర్వహిస్తున్న ప్రతి కార్యక్రమానికి సంబంధించిన ఫోటోలను తీసి పోర్టల్‌లో అప్లోడ్ చేయాలని సూచించారు. అలాగే గ్రంథాలయాలకు పుస్తకాలను విరాళంగా అందజేసే దాతల పేర్లను ప్రత్యేక బోర్డుపై ప్రదర్శించాలని, దీని ద్వారా మరింత మంది దాతలు ప్రేరణ పొంది పుస్తక దానానికి ముందుకు వస్తారని పేర్కొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పశ్చిమగోదావరి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జుత్తిగ నాగరాజు, గ్రంథాలయ సంస్థ కార్యదర్శి శేఖర్ బాబు, జిల్లా పంచాయతీ అధికారి వై.దోసిరెడ్డి, జిల్లాలోని మున్సిపల్ కమిషనర్లు,

డిప్యూటీ ఎంపీడీవోలు, లైబ్రేరియన్లు మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# సింగం శెట్టి వారి వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎంపీ కవిత.



**కేసముద్రం, మే 08(నంది పత్రిక):** కేసముద్రం మండలం కల్వల గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు సింగంశెట్టి ఏకాంతం అన్న కూతురు శ్రీనిఖిత వివాహ ముందస్తు వేడుకల్లో పాల్గొన్న బిఆర్ఎస్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షురాలు, మాజీ ఎంపీ మాలోత్ కవిత నూతన వధువుకు పట్టు వస్త్రాలను అందజేసి ఆశీర్వదించారు. మాజీ ఎంపీతో పాటు మాజీ బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు మోడెం రవీందర్ గౌడ్, మాజీ వార్డు సభ్యులు కొంతం శ్రీనివాస్, మున్నూరు కాపు సంక్షేమ సంఘం మండల వ్యవస్థాపకుడు ఆకుల సుధాకర్, బిఆర్ఎస్ నాయకులు నలమాస శ్రీనివాస్, న్యాయవాది పిన్ని రాము తదితరులు పాల్గొన్నారు.


# కోవెలకుంట్ల స్కందా కాలనిలో చోరీ

## రూ. 5లక్షల విలువైన బంగారు, వెండి నగల చోరీ



**కోవెలకుంట్ల మే 8నందిపత్రిక** కోవెలకుంట్ల పట్టణంలోని స్కంద కాలనీలో నివాసముంటున్న శ్రీనివాసులు అనే వ్యక్తి ఇంట్లో చోరీ జరిగింది శ్రీనివాసులు పోలీసులకు ఇచ్చిన పిర్యాదు మేరకు వివరాలు శ్రీనివాసులు కుటుంబ సభ్యులతో కలిసి పాణ్యం లో బంధువుల వివాహం ఉండగా ఇంటికి తలాలు వేసి వెళ్లిపోయారు.ఇదే అదనుగా భావించిన దొంగలు రాత్రి సమయంలో ఇంటి తలుపులు పగలగొట్టి ఇంటిలో దాచుకున్న మూడు జతల బంగారు కమ్మలు, చెంప చారలు, ఉంగరాలు, లాకెట్ మరిన్ని వెండి వస్తువులు దోచుకెళ్లారని వాటి విలువ సుమారు రూ. 5లక్షల ఉంటుందని శ్రీనివాసులు పిర్యాదు చేసాడని ఎస్సై మల్లికార్జున రెడ్డి తెలిపారు. పిర్యాదు మేరకు ఎస్సై సంఘటన స్థలాన్ని పరిశీలించి సాక్ష్యాలు సేకరించారు. చోరీ వస్తువుల విలువ సుమారు 5 లక్షల ఉంటుందని బాధితుడు పిర్యాదు లో పేర్కొన్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దొంగలను పట్టుకునేందుకు దర్యాప్తు చేస్తున్నారు.

# వధూవరులను ఆశీర్వదించిన మాజీ జడ్పీటిసి చల్లా శ్రీలక్ష్మీ



**కొలిమిగుండ్ల మే 8నందిపత్రిక** అవుకు వైసీపీ మాజీ జడ్పీటిసి, ఎమ్మెల్సీ స్వర్గీయ చల్లా భగీరధ రెడ్డి సతీమణి చల్లా శ్రీలక్ష్మి శుక్రవారం కొలిమిగుండ్ల గ్రామానికి చెందిన తలారి వెంకటేష్ కుమారుడి వివాహ ఆహ్వానం మేరకు తాడిపత్రి రోడ్డులోని రామ్ కో ఫంక్షన్ హాల్ లో జరిగిన వారి వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.అనంతరం వెంకటేష్ కుటుంబ సభ్యులతో, బంధువులతో,కాసేపు ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో, చల్లా శ్రీలక్ష్మీ అనుచరులు, కార్యకర్తలు, అభిమానులు, పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రాంతాలను గుర్తించిన బేతంచెర్ల సిఐ వెంకటేశ్వరరావు.

**బేతంచర్ల మే 8 (నందిపత్రిక )** బేతంచెర్ల మండలంలో ఎక్కువ శాతం రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న ప్రాంతాలను శుక్రవారం గుర్తించినట్లు బేతంచెర్ల సిఐ వెంకటేశ్వరరావు,డోన్ మోటార్ వెహికిల్స్ ఇన్స్పెక్టర్ క్రాంతి కుమార్ తెలిపారు.బేతంచెర్ల మండలంలోని పట్టణం మరియు వివిధ గ్రామాలలోఎక్కువ సార్లు ప్రమాదాలు ఎక్కువ ఎక్కడ జరుగుతున్నాయో అక్కడికి వెళ్లి గుర్తించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బనగానపల్లె రహదారిపై ఉన్న గులాయిల దగ్గర,అలాగే బుగ్గాని పల్లె క్రాస్ రోడ్డు, ఆర్ఎస్. రంగాపురం మద్దిలేటి స్వామి ముఖద్వారం వద్ద, కొలుములపల్లె క్రాస్ రోడ్డు వద్ద ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్నట్లు నాలుగు ప్రాంతాలను గుర్తించినట్లు పేర్కొన్నారు. అలాగే ఈ ప్రమాదాలు అతి వేగంగా వాహనాలు నడపడం, మద్యం తాగి,డ్రైవింగ్ చేయడం వల్ల ప్రమాదాలు ఎక్కువ జరుగుతున్నట్లు వారు తెలిపారు.మద్యం సేవించి వాహనాలు నడుపరాదని వారు వాహనదారులను హెచ్చరించారు.



# శుభకార్యానికి హాజరైన వైసిపి యువ నాయకులు బుగ్గన అర్జున్ రెడ్డి.




**బేతంచర్ల మే 8 (నందిపత్రిక )** బేతంచెర్ల పట్టణానికి చెందిన గుద్దేటి రాంభూపాల్ రెడ్డి( కాలేజీ భూపాల్) & శ్రీదేవి దంపతుల కుమారుడు సాయి చరణ్ & మణిదీపల వివాహం నిన్న గురువారం జరిగిగింది.శుక్రవారం వారిజి రామ్ భూపాల్ ఇంటి దగ్గరికి వెళ్లి నూతన దంపతులను ఎపి.రాష్ట్ర ఆర్థిక శాఖ మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి తనయుడు లిబుగ్గన అర్జున్ రెడ్డినూతన వదువరులకు అక్షింతలు వేసి ఆశీర్వదించారు.బుగ్గన అర్జున్ రెడ్డి తోపాటు బేతంచెర్ల మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు బుగ్గన నాగభూషణం రెడ్డి, బేతంచెర్ల నగర పంచాయతీ చైర్మన్ సిహెచ్. చలం రెడ్డి, మండల కన్వీనర్ కుంచా తిరుమలేశ్వర రెడ్డి,వైసిపి నాయకులు బుగ్గన కుమార్ రెడ్డి, టౌన్ ప్రధాన కార్యదర్శి, అడపాల తిరుమలేష్, పబ్లిసిటీ వింగ్ వలి భాష, రియాజ్ పాల్గొని నూతన దంపతులను అక్షింతలు వేసి ఆశీర్వదించారు.

# జీవన నైపుణ్యాలు, ఆరోగ్య సమస్యలపై కిషోర బాలికలకు ప్రత్యేక శిక్షణ అవగాహన



**బనగానపల్లె, మే 8 నందిపత్రిక**కిషోరి వికాసం వేసవి సెలవుల శిక్షణ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం బనగానపల్లె మండలంలోని నందవరం గ్రామ అంగన్వాడీ కేంద్రంలో కిషోర బాలికలకు ప్రత్యేక శిక్షణ మరియు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా బాలల సంరక్షణ విభాగం అధికారి ఓ ఆర్ డబ్యూ సునందకుమారి మాట్లాడుతూ, బాలికల్లో జీవన నైపుణ్యాలను మెరుగుపరచడం, వ్యక్తిత్వ వికాసం పెంపొందించడం, ఆరోగ్య పరిరక్షణపై అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమన్నారు. ముఖ్యంగా రక్తహీనత (అనీమియా) వల్ల కలిగే ఆరోగ్య సమస్యలు, వాటి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. సరైన పోషకాహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్య సమస్యలను దూరం చేసుకోవచ్చని సూచించారు.అలాగే ప్రస్తుతం ప్రభుత్వం చేపడుతున్న హెచ్ పివి వ్యాక్సినేషన్ కార్యక్రమం ప్రాముఖ్యతను బాలికలకు వివరించారు. ఈ టీకా ద్వారా భవిష్యత్తులో వచ్చే కొన్ని తీవ్రమైన ఆరోగ్య సమస్యలను నివారించవచ్చని తెలిపారు. పిల్లల్లో ఆరోగ్య సమస్యల పట్ల అవగాహన పెంపొందించడం, శారీరక-మానసిక ఆరోగ్యంపై చైతన్యం కల్పించడం అవసరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం అనంతరం బాలికలకు ఆరోగ్య సూచనలు అందించారు ఈ కార్యక్రమంలో నందవరం సూపర్వైజర్ పద్మావతి, సచివాలయం ఏ ఎన్ ఎం 104 ఆరోగ్య సేవలకు చెందిన ఎం ఎల్ హెచ్ పి సిబ్బంది, అంగన్వాడీ టీచర్లు, కిషోర్ బాలికలు పాల్గొన్నారు.

# ప్రకృతితో మమేకం... పచ్చదనమే ప్రాణం



**జూపాడుబంగ్లా :మే :8: (నంది పత్రిక)** స్థానిక ప్రభుత్వ తహసిల్దార్ కార్యాలయంలో పచ్చని చెట్లు దర్శనమిస్తున్నాయి. మండు వేసవిలోనూ ఇక్కడ చల్లటి గాలులు వీస్తున్నాయి. కార్యాలయం ఆవరణంలో తహసీల్దార్ చంద్రశేఖర్ నాయక్ పలు పూల మొక్కలతో పాటు పండ్లు, అరటి మొక్కలు పెంచుతున్నారు. నాటిన మొక్కలు నేడు పెద్ద చెట్లు గా పెరిగి నీడనిస్తున్నాయి. కార్యాలయ ఆవరణమంతా పచ్చదనముతో కళ కళ లాడుతుంది. ప్రజా అవసరాల నిమిత్తం ప్రభుత్వ కార్యాలయాలకు వివిధ పనుల నిమిత్తం వచ్చే ప్రజలకు మంచి అహోదాన్నిస్తున్నాయి . ప్రభుత్వ అధికారులు కూడా మధ్యాహ్నం భోజన సమయంలో చెట్ల కిందే ఉంటూ కాసేపు విశ్రాంతి తీసుకుని తమ విధులను చురుకుగా కొనసాగిస్తున్నారు. తహసిల్దార్ చంద్రశేఖర్ నాయక్ మొక్కలను సంరక్షించడంతోపాటు పచ్చదనాన్ని పెంపొందిస్తూ పర్యావరణ పరిరక్షణపై ప్రజలకు అవగాహన అనిపిస్తూ స్ఫూర్తిగా నిలుస్తున్నారు. తహసీల్దార్ కార్యాలయం పచ్చని చెట్లతో కళకళలాడుతూ ఆహ్లాదాన్ని ఇస్తుండడం పట్ల ప్రజలు స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. నిత్యం నీరు పెట్టడమే దీంతో ప్రస్తుతం అవన్నీ పెరిగి పెద్దవై పదిమందికి నీడనిస్తున్నాయి.మొక్కల పెంపకం తీసుకున్న శ్రద్ధవల్ల తహసిల్దార్ కార్యాలయం నీడనిచ్చే ప్రదేశముగా రూపాంతరం చెందింది ఎందరికో నీడనిస్తుంది. ఎండలో వివిధ గ్రామాల నుండి వచ్చినవారు కొంతసేపైనా ఆ చెట్ల కింద విశ్రమించి సేద తిడుతున్నారు. కార్యాలయాలకు వచ్చే ప్రజలు ఆ చెట్ల కింద కూర్చొని చల్లటి గాలి పిలుస్తూ వేసి ఉంటున్నారు.

**బాధలు మరిచిపోతాం :-** మనం నిత్యం ఎన్నో ఒడిదొడుకులు మధ్య జీవనం సాగిస్తున్నాము. బయటకు వెళ్లి వచ్చినప్పుడు వీధిలో పచ్చని ఆహ్లాదకర వాతావరణాన్ని చూడగానే మొక్కలు పలకరిస్తున్నట్లు అనిపిస్తుంది. వాటి మీద నుంచి వచ్చే గాలి ఎంతో ఆనందం కలిగిస్తుంది. పక్షులు జీవులు మనం పెట్టింది తిని, నీరు తాగుతుంటే మనసు ఎంతో సంతోషంగా ఉంటుంది. ప్రకృతిని ప్రేమిస్తే జీవితం చాలా ఆనందంగా ఉంటుంది. తహసిల్దార్ చంద్రశేఖర్ నాయక్



# మహిళా భద్రతకే 'శక్తి' టీమ్ ప్రాధాన్యత.. సీఐ సుబ్రహ్మణ్యం





**జూపాడుబంగ్లా: మే :8: (నంది పత్రిక )** మహిళలు, విద్యార్థుల రక్షణ కోసం జూపాడుబంగ్లా పోలీస్ యంత్రాంగం నిరంతరం కృషి చేస్తుందని నందికొట్కూర్ రూరల్ సిఐ సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. నంద్యాల జిల్లా ఎస్.పి. ఆదేశాల మేరకు జూపాడుబంగ్లా శక్తి బృందం ఆధ్వర్యంలో శుక్రవారం అంగన్వాడి, ఆశ వర్కర్లు,మహిళా సంఘాలు బాల్య వివాహాలు నివారణా సంఘాలకు చెందిన సుమారు200 మంది మహిళలు వైఎస్ఆర్ ఫంక్షన్ లో ఉమెన్ సేఫ్టీ, అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా నందికొట్కూరు రూలర్ సిఐ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో మహిళలు ఎదుర్కొంటున్న సవాళ్లను అధిగమించేందుకు సాంకేతికతను వాడుకోవాలని సూచించారు. ముఖ్యముగా 'శక్తి యాప్' ప్రతి ఒక్కరి మొబైల్ లో ఉండాలని, ఏదైనా ఆపద కలిగినప్పుడు ఈ యాప్ ద్వారా తక్షణ పోలీస్ సహాయం పొందవచ్చునని వివరించారు. బాల్య వివాహాల నుండి సామాజిక అరిష్టాలను అరికట్టడంలో మహిళలు చైతన్యవంతులు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఎవరైనా అసభ్యంగా ప్రవర్తిస్తే భయపడకుండా వెంటనే సంబంధిత పోలీస్ అధికారులకు తెలియజేయాలన్నారు. అలాగే చిన్న పిల్లలపై లైంగిక వేధింపుల నిరోధక చట్టం ( పోక్స్) గురించి వివరించారు. మీకు ఏదైనా సమస్య తలెత్తితే వెంటనే సంబంధిత112,181,1091,1098, హెల్ప్ లైన్ నెంబర్లకు కాల్ చేయాలని కోరారు. సమాచారం అందించిన వెంటనే పోలీస్ స్పందించి చట్టపరమైన చర్యలు తీసుకుంటారని తెలిపారు. పోలీస్ శాఖ ఎప్పుడు అండగా ఉంటుందని చెప్పారు. భయం విడిచి ఏ సమస్య వచ్చినా వెంటనే ఫిర్యాదు చేయాలనిపించారు. ప్రతి మహిళ తమ స్మార్ట్ ఫోన్లో శక్తి యాప్ ను డౌన్లోడ్ చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఐ కే. మల్లికార్జున, ఏఎస్ఐ సంజీవుడు, డిప్యూటీ తహసిల్దార్ ఎన్. నాగన్న, ఎంపీపీ మిద్దె నీలమ్మ, ఏపిఎం అంబమ్మ , కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షురాలు టీ. షాజహాన్, సిపిఐ రమేష్, వెలుగు సీసీలు, పొదుపు మహిళలు, వివో ఏలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# విజయ్‌కి బిగ్ రిలీఫ్... మద్దతు లేఖను ఈమెయిల్ చేసిన వీసీకే పార్టీ

**టీవీకేకు లేఖను ఈమెయిల్ చేసినట్లు 'ఎక్స్' ద్వారా వెల్లడి**

**అసెంబ్లీ ఎన్నికల్లో రెండు స్థానాలు గెలిచిన వీసీకే పార్టీ**

**వీసీకే మద్దతుతో 118కి చేరిన విజయ్ బలం**

టీవీకే పార్టీకి, ఆ పార్టీ అధినేత విజయ్‌కి వీసీకే పార్టీ భారీ ఊరటను కలిగించింది. విజయ్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి తాము మద్దతు పలుకుతున్నట్లు వీసీకే తన అధికారిక 'ఎక్స్' హ్యాండిల్ ద్వారా ట్వీట్ చేసింది. మద్దతు లేఖను టీవీకే పార్టీకి మెయిల్ చేసినట్లు తెలిపింది. తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో వీసీకే రెండు స్థానాలు గెలుచుకుంది. కాంగ్రెస్, వామపక్షాల మద్దతుతో విజయ్‌కి మద్దతు పలుకుతున్న ఎమ్మెల్యేల బలం 116గా ఉంది. తాజాగా వీసీకే మద్దతు లేఖ పంపించడంతో బలం 118కి చేరుకుంది. వీసీకే పార్టీ నిన్నటి వరకు ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. ఈరోజు మాత్రం విజయ్‌కి మద్దతివ్వాలని నిర్ణయించింది. అయితే వివిధ డిమాండ్లకు టీవీకే అంగీకరించకపోవడంతో వీసీకే మద్దతుపై వెనక్కి తగ్గినట్లు వార్తలు వచ్చాయి. ఏం జరిగిందో ఏమో కానీ, ఆ తర్వాత కాసేపటికే మద్దతు పలుకుతున్నట్లు లేఖను ఈమెయిల్ చేసినట్లు తెలిపింది. ఎక్స్ వేదికగా తమ పార్టీ అధినేత, టీవీకే చీఫ్‌తో చేయి కలుపుతున్నట్లుగా ఉన్న ఏఐ చిత్రాన్ని షేర్ చేసింది.



# ధర్మ ప్రచారం సేవా గుణం తమ లక్ష్యం





**పి. శ్రీనివాసాచార్యులు.**
**శ్రీశ్రీశ్రీ లక్ష్మీ చెన్నకేశవ హిందూ ధర్మ సేవ చారిటబుల్ ట్రస్ట్ ప్రారంభించిన కే చంద్రమోహన్**

**శిరివెళ్ల (నంది పత్రిక) :-** సిరివెళ్ల మండల పరిధిలోని కోటపాడు గ్రామంలో శ్రీశ్రీశ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి హిందూ ధర్మ ప్రచార సేవా చారిటబుల్ ట్రస్ట్ కేంద్రాన్ని కే చంద్రమోహన్ ముఖ్య అతిథిగా హాజరై శుక్రవారం ప్రారంభించారు. ప్రత్యేక పూజా కార్యక్రమాలు వేదమంత్రాల మధ్య రిబ్బన్ కట్ చేసి సేవా చారిటబుల్ ట్రస్ట్ ప్రారంభించారు. నంద్యాల జిల్లా శిరివెళ్ల మండలం కోటపాడు గ్రామంలోని గిరిపురం కాలనీలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అర్చక సమాఖ్య ప్రధాన కార్యదర్శి పి. శ్రీనివాసాచార్యులు చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులుగా హాజరై శ్రీశ్రీశ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి హిందూ ధర్మ ప్రచార సేవా చారిటబుల్ ట్రస్ట్ యొక్క విధివిధానాలను హిందూ ధర్మ పరిరక్షణ కార్యక్రమాలను సేవా భావాలను వివరించారు. ప్రస్తుతం సాంకేతిక పరిజ్ఞానం విస్తరించి పూర్వపు ఆచార సాంప్రదాయాలను పక్కనపెట్టి ఆధ్యాత్మిక మరియు కుటుంబ సాంప్రదాయ విలువలు రోజురోజుకు సన్నగిల్లుతున్నాయని శ్రీనివాసచార్యులు తెలియజేశారు. విలువలు విశ్వేషనీయత హిందుధర్మ పరిరక్షణ ప్రచారసదుద్దేశం కుటుంబ సాంప్రదాయం సన్నగిల్లుతున్న తరుణంలో సమాజంలో సేవ గుణం అంకితభావం దేశభక్తి ఐక్యమత్యం సమాజంలోని పౌరులకు పెంపొందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని పి శ్రీనివాసచార్యులు పేర్కొన్నారు.నేడు సమాజంలో అనేక సవాళు ఎదురవుతున్నాయని ఈ నేపథ్యంలో కులాలు వేరైనా మనమంతా హిందువుల మని ఐక్యత చాటాలని పిలుపునిచ్చారు. శ్రీశ్రీశ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి హిందూ ధర్మ ప్రచార సేవా ట్రస్ట్ వృద్ధులు అభాగ్యులకు సేవలు అందిస్తూ హిందూ ధర్మ పరిరక్షణకు నిరంతరం కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రెటరీ పి ప్రభావతమ్మ, కోశాధికారి పి సౌజన్య, ఉపాధ్యక్షులు కే కృష్ణ ఆంజనేయులు, నంద్యాల జిల్లా అధ్యక్షులు పి మదన గోపాల్, నంద్యాల జిల్లా కార్యదర్శి బి నర్సయ్య, గౌరవ అతిధి యస్ మీనా, అనంతపురం జిల్లా అధ్యక్షులు గూగూడు గోపాల్ తదితర కమిటీ నాయకులు సభ్యులు పాల్గొన్నారు.

# ప్రజల సానుకూల అభిప్రాయం 75.9 శాతంతో పశ్చిమగోదావరి జిల్లా రాష్ట్రంలో మూడవ స్థానం



**భీమవరం బ్యూరో చీఫ్ మే 8 నంది పత్రిక** అమరావతి సచివాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి అధ్యక్షతన గురువారం నుండి రెండు రోజులపాటు నిర్వహిస్తున్న కలెక్టర్ల సమావేశంలో పశ్చిమగోదావరి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పాల్గొన్నారు. రాష్ట్రంలో అమలవుతున్న ప్రభుత్వ పథకాల అమలు, ప్రజలకు అందుతున్న సేవలపై సమీక్ష నిర్వహించడంతో పాటు వివిధ జిల్లాల పనితీరుపై చర్చ జరిగింది. గత కలెక్టర్ల సదస్సు తృతీయ త్రైమాసికం (డిసెంబర్ 2025 ఫిబ్రవరి 2026)లో పశ్చిమగోదావరి జిల్లా 73.9 శాతం స్కోరు సాధించి రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలవగా, ప్రస్తుత కలెక్టర్ల సదస్సు నాల్గవ త్రైమాసికం (మార్చి 2026 ఏప్రిల్ 2026)లో 75.9 శాతం స్కోరు సాధించి గత త్రైమాసికంతో పోలిస్తే 2.0 శాతం పురోగతి నమోదు చేసింది. ఐవీఆర్ఎస్ (×ం=రా) ద్వారా ప్రజల అభిప్రాయ సేకరణ నిర్వహించగా, పశ్చిమగోదావరి జిల్లా 75.9 శాతం ప్రజల సానుకూల అభిప్రాయం నమోదు చేసుకుని రాష్ట్రంలో మూడవ స్థానంలో నిలిచింది. ప్రభుత్వం అందిస్తున్న వివిధ సేవలు, సంక్షేమ పథకాల అమలు, ప్రజలకు అందుతున్న సౌకర్యాలపై మొత్తం 35 అంశాలపై ఐవీఆర్ఎస్ ద్వారా సర్వే నిర్వహించారు. ప్రజలు ఇచ్చిన అభిప్రాయాల ఆధారంగా జిల్లాకు అత్యుత్తమ ఫలితాలు నమోదయ్యాయి. ఈ సర్వేలో ముఖ్యంగా అన్నా క్యాంటీన్ల నిర్వహణ, ఏపీఎస్ఆర్టీసీ సేవల మెరుగుదల, మహిళలపై నేరాల నియంత్రణ చర్యలు, దీపం-×× పథకం అమలు, ఎఫ్-లైన్ సేవలు, విద్యుత్ సరఫరా సేవలు, గంజాయి నియంత్రణ చర్యలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు (పీహెచ్ సి ), పట్టణ ఆరోగ్య కేంద్రాలు ( యు హెచ్ సి ) అందిస్తున్న వైద్య సేవలు, గృహ నిర్మాణ కార్యక్రమాలు, ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ, పంచాయతీ స్థాయిలో అందుతున్న సేవలు, ఆర్ అండ్ ఎస్ రిజిస్ట్రేషన్లు, చౌక ధరల దుకాణాల ద్వారా వస్తువుల పంపిణీ, ఆర్ఓఆర్ సర్వే, పారిశుధ్య నిర్వహణ, దేవాలయ సేవలు తదితర అంశాల్లో జిల్లా మెరుగైన పనితీరును ప్రదర్శించింది. ప్రత్యేకంగా శాప్ కార్యక్రమంలో 14.0 నుంచి 52.5కి పెరిగి 38.5 శాతం వృద్ధి నమోదు కావడం విశేషం. అదేవిధంగా వాహన సేవలు 14.1 శాతం, సారథి సేవలు 10.7 శాతం, రవాణా శాఖ పన్ను సేవలు 9.5 శాతం, గుంతల నివారణ 6.6 శాతం, బిసి డబ్ల్యూ వసతి గృహాలు 5.8 శాతం, ఆసుపత్రి సేవలు (పీహెచ్ సి & యూపీహెచ్ సి ) 5.1 శాతం, రేషన్ పంపిణీ 5.0 శాతం మెరుగుదల సాధించాయి. విద్యా రంగంలో కూడా మంచి పురోగతి కనిపించింది. పాఠశాల విద్య 86.6 శాతానికి చేరుకోగా, కళాశాల విద్య 3.7 శాతం వృద్ధి నమోదు చేసింది. అన్న క్యాంటీన్లు, శ్రీ ఎస్ జి ఎస్ డబ్ల్యు , ఆర్ ఓ ఆర్ సర్వే, గంజాయి నియంత్రణ చర్యలు, ఏపీఎస్ఆర్టీసీ సేవలు తదితర అంశాల్లో కూడా మెరుగైన ఫలితాలు సాధించబడ్డాయి. ఇక కొన్ని అంశాల్లో స్వల్ప తగ్గుదల కనిపించింది. ముఖ్యంగా గృహ నిర్మాణ పథకంలో 6.6 శాతం, ఫీ-లైన్ సర్వేలో 5.0 శాతం తగ్గుదల నమోదైంది. అలాగే పంచాయతీ సేవలు ఎస్ డబ్ల్యూ ఎం , ఎస్ డబ్ల్యూ వసతి గృహాలు, దీపం-××, పారిశుధ్యం మౌడ్ , వీధి దీపాలు/తాగునీరు, పిల్లలు (636 నెలలు) వంటి అంశాల్లో స్వల్ప తగ్గుదల కనిపించింది. జిల్లాలోని వివిధ శాఖల అధికారులు సమిష్టిగా కృషి చేయడం, ప్రజలకు వేగవంతంగా సేవలు అందించడంపై ప్రత్యేక దృష్టి సారించడం వల్ల ఈ ఫలితాలు సాధ్యమయ్యాయని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రజల అభిప్రాయాలను ఆధారంగా తీసుకుని సేవల నాణ్యతను మరింత మెరుగుపరచేందుకు జిల్లా యంత్రాంగం నిరంతరం కృషి కొనసాగిస్తుందని పేర్కొన్నారు...

# గ్రామాల్లో పారిశుధ్యంపై రాజీ పడబోం – ఎవరైనా అలసత్వం వహిస్తే మాత్రం ఉపేక్షించబోం:





**అధికారుల పని తీరుపై దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అసంతృప్తి..**
**పెదవేగి మండలం రామసింగవరంలో ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ఆకస్మిక పర్యటన - అధ్వాన్నంగా ఉన్న డ్రైనేజీల నిర్వహణపై అసంతృప్తి.**
**ప్రభుత్వ లక్ష్యాలకు విఘాతం కలిగిస్తే ఉపేక్షించేది లేదు:**
**అధికారులకు హితవు**
**- గ్రామాలను స్వచ్ఛ గ్రామాలుగా తీర్చిదిద్దడంలో కూటమి శ్రేణులు కూడా భాగస్వామ్యం కావాలనీ సూచన..**

**పెదవేగి,బ్యూరో చీఫ్ మే8నంది పత్రిక**
గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణ మరియు ప్రజారోగ్యం విషయంలో నిర్లక్ష్యం వహిస్తే ఎంతటి వారినైనా సహించేది లేదని దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ అధికారులను సున్నితంగా హెచ్చరించారు. శుక్రవారం ఉదయం పెదవేగి మండలం రామసింగవరం గ్రామంలో ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ఆకస్మికంగా పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామాల్లోని అంతర్గత వీధుల్లో డ్రైనేజీలు పూడిక తీయక, మురుగునీరు నిలిచిపోయి అధ్వాన్నంగా ఉన్న పరిస్థితిని చూసి ఆయన తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉండటంపై స్థానిక అధికారులు, సిబ్బంది పని తీరుపై ఎమ్మెల్యే అసంతృప్తి వ్యక్తం చేశారు. "రాష్ట్ర ప్రభుత్వం 'స్వచ్ఛ ఆంధ్ర – స్వర్ణాంధ్ర' పేరుతో ప్రతిష్టాత్మకంగా కార్యక్రమాలు నిర్వహిస్తుంటే, క్షేత్రస్థాయిలో డ్రైనేజీలు ఈ విధంగా ఉండటం అధికారుల అలసత్వానికి నిదర్శనమని" విమర్శించారు. తక్షణమే తమ పనితీరు మార్చుకోవాలని, గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణ పట్ల చిత్తశుద్ధితో విధులు నిర్వహించాలని సూచించారు. లేనిపక్షంలో కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు..



కేవలం అధికారులే కాకుండా, స్థానిక కూటమి నాయకులు మరియు కార్యకర్తలు కూడా గ్రామాల అభివృద్ధిలో బాధ్యత వహించాలని ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ కోరారు. "పారిశుధ్య నిర్వహణపై ప్రజల్లో అవగాహన కల్పిస్తూ, అధికారులతో సమన్వయం చేసుకుని సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. ప్రతి గ్రామాన్ని స్వచ్ఛ గ్రామంగా తీర్చిదిద్దే బాధ్యత మనందరిపై ఉందని" ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ పిలుపునిచ్చారు.గ్రామస్తులతో నేరుగా మాట్లాడిన ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ గారు పారిశుధ్యం సహా ఇతర స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. నిలిచిపోయిన మురుగునీటిని వెంటనే తొలగించి, బ్లీచింగ్ చల్లించాలని పంచాయతీ సిబ్బందిని ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో నిరంతరం అప్రమత్తంగా ఉంటానని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు..

# గంగమ్మ తల్లి ఆశీర్వచనం అందరికి ఉండాలి



**తిరుపతి బ్యూరో చీఫ్ మే 8నంది పత్రిక** తిరుపతి ప్రజల పైన తాతయ్య గుంట గంగమ్మ ఆశీర్వాదం ఎప్పుడు ఉండాలని కోరుకుంటానని నగరపాలక సంస్థ ఇంచార్జ్ కమిషనర్ శారద దేవి అన్నారు. శుక్రవారం సాయంత్రం నాలుగు గంటలకు తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయం నుండి ఇంచార్జ్ కమిషనర్ ఆధ్వర్యంలో సారెను ఊరేగింపుగా గంగమ్మ ఆలయం వరకు చేరుకున్నారు. ఈ సందర్భంగా ఇంచార్జి కమీషనర్ మాట్లాడుతూ గంగమ్మ తల్లి. ఉత్సావాలను ఎంత సంబరంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు. ఆనవాయితీ ప్రకారం తిరుపతి నగర పాలక సంస్థ నుంచి గంగమ్మ తల్లికి సారె సమర్పించడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమం లో డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజనీర్ శ్యామ్ సుందర్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవెన్యూ ఆఫీసర్ సేతు మాధవ్, రవి, మునిసిపల్ ఇంజనీర్లు తులసి కుమార్, గోమతి, డిసిపీ ఖాన్, తదితరులు పాల్గొన్నారు.



## గ్రామ సమైక్యత ఆధ్యాత్మికత సాంప్రదాయాల కోసమే ప్రతిష్ట మహోత్సవాలు :- కంపరాజు రాజేష్ గౌడ్ లక్ష్మీ ప్రియాంక దంపతులు.



**శిరివెళ్ల( నంది పత్రిక):-** సిరివెళ్లమండల పరిధిలోని నల్లమల అటవీ సమీపంలో గల మహాదేవపురం గ్రామంలో ఆలయ జీర్ణోద్ధరణ నిర్మాణం దేవతా విగ్రహాల ప్రతిష్ట మహోత్సవాల సందర్భంగా గ్రామంలో ఆధ్యాత్మిక వైభవం విరాజిల్లుతున్నదని కంపరాజు రాజేష్ గౌడ్ పేర్కొన్నారు.గ్రామంలో నిర్వహిస్తున్న లక్ష్మీనరసింహస్వామి ఆలయం మరియు గ్రామ దేవతల విగ్రహాల ప్రతిష్ఠాపన పూజా కార్యక్రమాలు ప్రతి కుటుంబంలో భక్తి భావాన్ని పెంపొందిస్తున్నాయని అన్నారు. గ్రామంలో ప్రతిస్టా మహోత్సవాల సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై ఆలయ మరియు దేవతలను దర్శించుకుని తీర్థప్రసాదాలను స్వీకరించారు.

ప్రతి పల్లెలో గ్రామ దేవతల విగ్రహ ప్రతిష్టాపన అనాదిగా వస్తున్న ఆనవాయితీ అని . నేడు మహదేవపురంలో సైతం ప్రతిష్ట మహోత్సవాలు జరగడం ఎంతో శుభసూచకం అని కంపరాజు రాజేష్ గౌడ్ పేర్కొన్నారు.

**గ్రామ సమైక్యత ఆధ్యాత్మిక భక్తి భావం క్రమశిక్షణ కోసం** ఆచార సంప్రదాయాలను గౌరవించుకోవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు.ఆలయ దేవతా విగ్రహాల ప్రతిష్టాపన కార్యక్రమం కుల మత వర్గ పార్టీలకతీతంగా భక్తి శ్రద్ధల మధ్య జరుపుకునే గ్రామ పండుగ అని అన్నారు. లక్ష్మీనరసింహస్వామి మరియు గ్రామదేవతల కరుణకటక్షాలకు గ్రామస్తులు పాత్రులు కావాలని కోరుకున్నట్లు కంపరాజు రాజేష్ గౌడ్ లక్ష్మీ ప్రియాంక దంపతులు పేర్కొన్నారు.

# శ్రీశైలం దేవస్థానంలోవెండి నాగాభరణం సమర్పణ



**శ్రీశైలం మే 08(నంది పత్రిక)** శ్రీ జి. చిరంజీవి,, నాగర్ కర్నూల్ వారు అయిదు శిరస్సులతో కూడిన వెండి నాగాభరణాన్ని దేవస్థానమునకు సమర్పించారు. ఈ వెండి నాగాభరణం బరువు 565 గ్రాములు.ఆలయ ప్రాంగణములోని ఆశీర్వచన మండపములో దాతలు వీటిని అమ్మవారి ఆలయ పర్యవేక్షకులు గంజి రవి, అమ్మవారి ఆలయం ఇన్స్పెక్టర్ కె. మల్లికార్జున, గుమాస్తా శ్రీమతి సావిత్రిలకు అందజేశారు. అనంతరం వీరికి తగు రశీదును అందజేసి వేదాశీర్వచనముతో శ్రీస్వామిఅమ్మవార్ల శేషవస్త్రాలను, ప్రసాదాలు అందజేయడం జరిగింది.



# రెవెన్యూ సేవల్లో పారదర్శకతే ప్రభుత్వం ధ్యేయం





## రాజముద్రతో కూడిన పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే శిరీషాదేవి పాల్గొన్న అరకు పార్లమెంట్ అధ్యక్షురాలు ఎమ్.తేజోవతి

**రంపచోడవరం బ్యూరో చీఫ్ మే 8నంది పత్రిక** రెవెన్యూ సేవల్లో పూర్తి పారదర్శకతగా కార్య నిర్వహణ సాగేలా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటి చైర్ పర్సన్, ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి , అరకు పార్లమెంట్ అధ్యక్షురాలు ఎమ్.తేజోవతి లు అన్నారు. రాజవొమ్మంగి మండలం సుబ్బంపాడు గ్రామంలో మీ భూమి- మీ హక్కు పథకంలో భాగంగా తహసిల్దార్ అల్లు సత్యనారాయణ అధ్యక్షతన రైతులతో సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి విచ్చేసిన ఆమెకు గ్రామస్తులు, రెవెన్యూ సిబ్బంది ఘన స్వాగతం పలికారు. అనంతరం నిర్వహించిన పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ గత ప్రభుత్వం రైతుల పట్టాదారు పాసు పుస్తకాల్లో జగన్ మోహన్ రెడ్డి ఫోటో వేసి పంపిణీ చేశారని ఎద్దేవా చేశారు. సొమ్ము ఒకడిది సోకు ఒకడిది అన్నట్లు ఆస్తి రైతులది అయితే వారి హక్కు పత్రాలు పై వేరే వారి ఫోటోతో మంజూరు చేశారని ఇలాంటి చర్య ఆమోదయోగ్యం కాదన్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం ప్రభుత్వ రాజముద్ర తో పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ ప్రక్రియ పారదర్శకంగా జరుగుతుందని స్పష్టం చేశారు. పట్టాదారు పాసు పుస్తకాల్లో ఎలాంటి లోపాలు లేకుండా క్షుణ్ణంగా పరిశీలించి మంజూరు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఆమె మరియు అరకు పార్లమెంట్ అధ్యక్షురాలు ఎమ్. తేజోవతి ల చేతుల మీదుగా 64మందికి పట్టా దారు పాసుపుస్తకాలు పంపిణీ చేశారు. ఇంకా 12 మందికి పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ చేయాల్సి ఉందని చిన్న చిన్న సవరణల తో త్వరలో వాటిని పంపిణీ చేస్తామని రెవిన్యూ అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా రైతులు ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రభుత్వం అమలు చేసిన ఈ నిర్ణయం చాలా బాగుందని సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో తహసిల్దార్ అల్లు సత్యనారాయణ, మండల పరిషత్ అభివృద్ధి అధికారి లోకుల యాదగిరీ శ్వర రావు, మండల పార్టీ అధ్యక్షులు ఞా××జ డైరెక్టర్ గొల్లపూడి పెద్దిరాజు, జనసేన మండల పార్టీ అధ్యక్షులు బొదిరెడ్డి త్రిమూర్తులు, తెదేపా మండల ప్రధాన కార్యదర్శి వాసం శెట్టి గంగాధర్, తెదేపా సీనియర్ నాయకులు, దంతులూరి శివ రామచంద్ర రాజు శివాజీ, గణజాల తాతారావ్, పెదిరెడ్ల సత్యనారాయణ, ఎంపీటీసీ సత్యనారాయణ, మండల పార్టీ ఉపాధ్యక్షులు జెట్టి మధు, అధిక సంఖ్యలో కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**ప్రజా సమస్యల పరిష్కార మే లక్ష్యంగా ప్రజాదర్బార్**

పార్టీ అమలుచేస్తున్న ప్రజా దర్బార్ లను సద్వినియోగం చేసుకోండి

×రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటి చైర్ పర్సన్,ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి & అరకు పార్లమెంట్ అధ్యక్షురాలు ఎమ్. తేజోవతి ప్రజా సమస్యల పరిష్కార చర్యల్లో ప్రభుత్వం చిత్తశుద్ధి తో పని చేస్తోందని రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటి చైర్ పర్సన్, ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి అన్నారు. రాజవొమ్మంగి మండలం సుబ్బంపాడు గ్రామంలో మండల పార్టీ అధ్యక్షులు ఏపీఐఐసీ డైరెక్టర్ గొల్లపూడి పెద్దిరాజు అధ్యక్షతన శుక్రవారం ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి ఫలాలు క్షేత్ర స్థాయిలో అందరికీ అందే క్రమంలో ఎలాంటి లోపాలు ఉన్నా వెంటనే సరిచేయాల్సిన బాధ్యత ప్రభుత్వ అధికార యంత్రాంగం పై ఉందన్నారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలు పై పలు వినతులు రాగా స్పందించిన ఆమె సంబధిత అధికారులకు పరిష్కారం కోసం చరవాణి లో మాట్లాడి పరిష్కారం చేయాలని ఆదేశించారు. కొన్ని సమస్యలు ప్రాధాన్యత క్రమంలో పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు. ప్రతీ సమస్యా పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారు. పలు మౌలిక వసతుల కల్పన కోసం వినతులు రాగా ఆయా శాఖల అధికారులుకు సిఫార్సు చేసి త్వరగా పరిష్కారం చేయాలని ఆదేశించారు. పరిష్కారంలో ఎలాంటి జాప్యం ఉన్నా దరఖాస్తుదారుకి తెలియ జేసి ఎప్పటికి పూర్తి చేస్తారో స్పష్టంగా దరఖాస్తుదారులకు తెలియజేయాలని సూచించారు. మరో వక్త అరకు పార్లమెంట్ అధ్యక్షురాలు ఎమ్.తేజోవతి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతీ సంక్షేమ పథకాలను అర్హులకు అందజేయాలని కోరారు. దీనిలో సంబశీధిత శాఖాధికారులు పూర్తి పారదర్శకంగా వ్యవహరించాలని సూచించారు. కార్యక్రమంలో తహసిల్దార్ అల్లు సత్యనారాయణ మండల పరిషత్ అభివృద్ధి అధికారి లోకుల యాదగిరీశ్వర రావు, ఏపీఐఐసీ డైరెక్టర్ గొల్లపూడి పెద్దిరాజు, తెదేపా సీనియర్ నాయకులు దంతులూరి శివ రామచంద్ర రాజు ఏశివాజీ గణజాల తాతారావ్, జనసేన మండల పార్టీ అధ్యక్షులు బొదిరెడ్డి త్రిమూర్తులు, తెదేపా మండల పార్టీ ప్రధాన కార్యదర్శి వాసంశెట్టి గంగాధర్, ఉపాధ్యక్షులు జెట్టి మధు, ఎంపీటీసీ సత్యనారాయణ, పెదిరెడ్ల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

**కార్యకర్తల ప్రతిభకు పార్టీ తగిన గుర్తింపునిస్తుంది**

**ప్రజల ప్రతీ సమస్యా తీరుస్తాం** రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటి చైర్ పర్సన్ ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి & అరకు పార్లమెంట్ అధ్యక్షురాలు ఎమ్.తేజోవతిలి

కార్యకర్తలు పార్టీకి, ప్రభుత్వానికి వారదులుగా ఉండాలని రంపచోడవరం ఎమ్మెల్యే, రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటి చైర్ పర్సన్ మిరియాల శిరీషాదేవి అన్నారు. రాజవొమ్మంగి మండలం సుబ్బంపాడు గ్రామంలో మండల పార్టీ అధ్యక్షులు ఏపీఐఐసీ డైరెక్టర్ గొల్లపూడి పెద్దిరాజు అధ్యక్షతన శుక్రవారం కార్యకర్తల సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ కార్యకర్తల యోగక్షేమాలు పై క్షుణ్ణంగా అడిగి తెలుసుకున్నారు. గ్రామాల్లో కార్యకర్తలకు ఎదురవుతున్న ఇబ్బందులు సమస్యలు పై వివరాలు అడిగి తెలుసుకున్నారు. కార్యకర్తల ప్రతిభకు తగిన గుర్తింపు ఇచ్చే క్రమంలో పూర్తి బాధ్యత నాదే అని భరోసా ఇచ్చారు. ప్రతీ కార్యకర్త పడే కష్టం తనకు తెలుసన్నారు. త్వరలో జరిగే స్థానిక సంస్థలు ఎన్నికలలో కూటమి పార్టీ అభ్యర్థుల గెలుపుకు కృషి చేయాలని సూచించారు. కార్యకర్తల కష్టానికి తగిన ప్రతిఫలం పార్టీ ఇస్తుందన్నారు. పార్టీ సిద్ధాంతాలు, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పనులు ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. గ్రామాల్లో ఎదురయ్యే ప్రతీ సమస్యా తన దృష్టిలో పెట్టాలని సూచించారు. ఆయా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. మరో వక్త అరకు పార్లమెంట్ అధ్యక్షురాలు ఎమ్. తేజోవతి మాట్లాడుతూ కార్యకర్తల సంక్షేమం కోసం తెలుగుదేశం పార్టీ ఎనలేని శ్రద్ధ తీసుకుంటుందన్నారు. త్వరలో జరిగే మహానాడు వేడుకలను జయప్రదం చేయాలని సూచించారు.

కార్యకర్తలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానన్నారు. పార్టీలో కష్టపడే ప్రతీ ఒక్కరూ ఊహించని రీతిలో అవకాశాలు పొందుతా రన్నారు. అందరూ కలిసి మెలిసి స్థానిక సంస్థలు ఎన్నికలలో విజయపథంలో నడవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీఐఐసీ డైరెక్టర్ గొల్లపూడి పెద్దిరాజు, తెదేపా సీనియర్ నాయకులు దంతులూరి శివ రామచంద్ర రాజు ఏశివాజీ, గణజాల తాతారావ్, ఎంపీటీసీ సత్యనారాయణ, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి వాసం శెట్టి గంగాధర్, మండల పార్టీ ఉపాధ్యక్షులు జెట్టి మధు, పెదిరెడ్ల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.





# గుడిమెట్లలో ఘనంగా విగ్రహ ప్రతిష్ట మహోత్సవం..



**విజయవాడ బ్యూరో చీఫ్ మే 8 నంది పత్రిక** భక్తిశ్రద్ధలతో పాతపాటి అంకమ్మ, నీలగిరి అంకమ్మ, గంగమ్మ, కాటమరాజు విగ్రహాల ప్రతిష్ట... విశేష పూజల్లో ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పాల్గొన్నారు. చందర్లపాడు మండలం గుడిమెట్ల గ్రామంలో పాతపాటి అంకమ్మ, నీలగిరి అంకమ్మ, గంగమ్మ, కాటమరాజు విగ్రహ ప్రతిష్ట మహోత్సవం శుక్రవారం భక్తిశ్రద్ధల నడుమ ఘనంగా నిర్వహించబడింది. ఈ మహోత్సవానికి గ్రామ ప్రజలు, భక్తులు భారీగా తరలివచ్చి ఆలయ ప్రాంగణాన్ని జన సంద్రముగా మార్చారు. భక్తుల హారతులు, మంగళవాయిద్యాలు, ప్రత్యేక పూజలతో గ్రామమంతా ఆధ్యాత్మిక వాతావరణంలో మునిగిపోయింది.ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య కూటమి నాయకులతో కలిసి పాల్గొని దేవాలయ అర్చకులతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయ అర్చకులు ఆమెకు వేద ఆశీర్వచనాలు అందించి స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య భక్తులకు ఉచితంగా మజ్జిగ పంపిణీ చేసి సేవా కార్యక్రమంలో పాల్గొన్నారు. అలాగే భక్తులకు అన్నదానం నిర్వహించి స్వయంగా భోజన వితరణ చేశారు. అనంతరం భక్తులతో కలిసి తీర్థ ప్రసాదాలు స్వీకరించి సామూహిక భోజనంలో పాల్గొన్నారు.గ్రామ దేవతల మహోత్సవం విజయవంతంగా నిర్వహించడంలో గ్రామ పెద్దలు, యువత, మహిళలు, భక్తులు సమిష్టిగా కృషి చేయడం అభినందనీయమని తంగిరాల సౌమ్య పేర్కొన్నారు. కార్యక్రమంలో వివిధ రాష్ట్ర కార్పోరేషన్ల చైర్మన్లు మరియు డైరెక్టర్లు, కూటమి నేతలు,భక్తులు, గ్రామస్తులు,పెద్ద ఎత్తున స్థానిక ప్రజానీకం పాల్గొన్నారు.



## స్వచ్ఛంద సంస్థలువసతి గృహాలలో ఆశ్రయం పొందుతున్న బాలబాలికల సంక్షేమం పర్యవేక్షించాలి జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ అభిషేక్ గౌడ్



**ఏలూరు,బ్యూరో చీఫ్ మే, 8 నంది పత్రిక** స్వచ్ఛంద సంస్థల వసతి గృహాలలో ఆశ్రయం పొందుతున్న బాలబాలికల సంక్షేమాన్ని పర్యవేక్షించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ డా. అభిషేక్ గౌడ అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్ లో శుక్రవారం జిల్లా స్థాయి చైల్డ్ కేర్ ఇన్స్టిట్యూషన్ ఇన్స్పెక్షన్ కమిటీ సమావేశం జాయింట్ కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జేసీ అభిషేక్ గౌడ మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటివరకు లైసెన్స్ పొందిన 23 చిల్డ్రన్ హోమ్ లను అధికారులు ప్రతీ నెలా సందర్శించి వారి యోగక్షేమాలను, ఆరోగ్య పరిస్థితులను ఎప్పటికప్పుడు పరీక్షిస్తూ ఉండాలన్నారు. జిల్లాలో ఇంకా రిజిస్టర్ కాకుండా విద్యా సంస్థలతో అనుసంధానమై ఉన్న చిల్డ్రన్ హోమ్ లను వాటిని కూడా పరిశీలించి రిజిస్టర్ అయ్యేలా చర్యలు తీసుకోవాలని డిఈఓ ను జేసీ ఆదేశించారు. చిల్డ్రన్ హోమ్స్, హాస్టల్స్ ను హాస్టల్స్ నియమ నిబంధనల ప్రకారము ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ ద్వారా అనుమతి పొంది నిర్దిష్టమైన ప్రమాణాలను పాటిస్తూ నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని డి ఇ ఓ కు సూచించారు. . గా ఇప్పటివరకు ఈ చైల్డ్ కేర్ ఇన్స్టిట్యూషన్స్ సందర్శించిన సమయంలో గుర్తించిన హోమ్ ల యొక్క పరిస్థితుల్ని వెంటనే వాటిని మార్పు చేసుకోవాలని అక్కడ ఆశ్రయం పొందుతున్న బాలలకు మరింత మంచి సౌకర్యాలు అందించాలని వారికి నెలవారి ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని అదేవిధంగా వారి యొక్క మానసిక అభివృద్ధిని సైకియాట్రిస్ట్ విభాగం నుంచి ఉన్న కౌన్సిలర్స్ ద్వారా ఒక ప్రస్నావళి రూపొందించి దానిద్వారా పిల్లల్లో మానసిక పరిపక్వతను గమనించాలని, ఏదైనా మానసిక రుగ్మత, ఆందోళనలకు గురయ్యే లక్షణాలను గమనిస్తే వెంటనే వాటిని కౌన్సింగ్, చికిత్స ద్వారా నివారించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ కన్వీనర్ డీసీపీవో సిహెచ్ సూర్య చక్రవేణి , డీఈవో వెంకట లక్ష్మమ్మ ఐసిడిఎస్ పిడి పి శారద , సిబ్బంది కుమారి జ్యోతి, ,జిసిడిఓ నవీన, జిల్లా స్థాయి కమిటీ సభ్యులు ఐకే రాజు - రవితేజ చిల్డ్రన్ హోమ్, మెడికల్ డిపార్ట్మెంట్ నుంచి డాక్టర్ వి సాహిత్య, సైకియాట్రిస్ట్ విభాగం నుంచి డాక్టర్ ప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టు రవి ప్రాణాలకు అండగా నిలిచిన మీడియా కుటుంబం

## సీఎం సహాయ నిధి నుంచి రూ.7 లక్షలు మంజూరుకు గంట్ల శ్రీనుబాబు విన్నపాలతో ఎమ్మెల్యే గణబాబు చొరవ జర్నలిస్టుల సహకారంతో మరో రూ.2 లక్షలు సమీకరణ

**విశాఖపట్నం :** నగరానికి చెందిన జర్నలిస్టు రవి (ఎన్ఏడీ) తీవ్ర ఊపిరితిత్తుల సమస్యతో అరిలోవలోని అపోలో హాస్పిటల్స్ లో (లైఫ్ సపోర్ట్)పై చికిత్స పొందుతున్నారు. వైద్యులు కనీసం 20 రోజులపాటు అత్యంత ఖరీదైన చికిత్స అవసరమని సూచించడంతో కుటుంబ సభ్యులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ఈ విషయం తెలుసుకున్న జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీను బాబు వెంటనే స్పందించి ఆసుపత్రికి వెళ్లి రవిని పరామర్శించారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పడంతో పాటు తన వంతు ఆర్థిక సహాయం అందించారు. జర్నలిస్టులకు ఎలాంటి ఆపద వచ్చినా ముందుండే శ్రీను బాబు, ఈ విషయంలో ప్రత్యేక చొరవ తీసుకోవడం మీడియా వర్గాల ప్రశంసలు అందుకుంటోంది. అలాగే స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ గణబాబు దృష్టికి సమస్యను తీసుకెళ్లి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రూ.7 లక్షలు మంజూరయ్యేలా కృషి చేశారు. తక్షణ స్పందనతో సహాయం అందించేందుకు ముందుకు వచ్చిన ఎమ్మెల్యే గణబాబుకు జర్నలిస్టు సంఘాలు, మీడియా ప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు.ఇదిలా ఉండగా, 'నగరంలో నేడు' గ్రూప్ అడ్మిన్ ఎమ్మెస్సార్ ప్రసాద్ కూడా మానవతా దృక్పథంతో ముందుకొచ్చి జర్నలిస్టులను సమన్వయం చేశారు. ఆయన చొరవతో మీడియా మిత్రుల సహకారంతో సుమారు రూ.2 లక్షలు సమీకరించి రవి కుటుంబానికి అందజేశారు.ఇటీవల అనారోగ్యంతో బాధపడుతున్న పలువురు జర్నలిస్టులకు కూడా గంట్ల శ్రీను బాబు అండగా నిలుస్తూ సహాయం అందిస్తున్నారని మీడియా వర్గాలు పేర్కొంటున్నాయి. సహచర జర్నలిస్టు ప్రాణాలను కాపాడేందుకు మీడియా కుటుంబం మొత్తం ఒక్కటిగా నిలవడం అభినందనీయమని పలువురు అభిప్రాయపడ్డారు. జర్నలిస్టు రవి త్వరగా కోలుకుని తిరిగి సాధారణ జీవితంలోకి రావాలని సహచరులు, స్నేహితులు ఆకాంక్షిస్తున్నారు.



# రెవిన్యూ లో కలెక్షన్ రాజాలు... వార్త పై రెవిన్యూ మంత్రి ఆరా..

## విచారణ చేసి పకడ్బందీగా చర్యలు తీసుకుంటాం రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్

**నంద్యాల బ్యూరో, మే08(నంది పత్రిక):-** నంద్యాల జిల్లాలోని రెవెన్యూ విభాగంలో మితిమీరిపోతున్న అవినీతి అధికారుల పై గురువారం నంది దిన పత్రికలో వార్త ప్రసారం అయిన విషయం పాఠకులకు తెలిసింది. అయితే ఈ వార్త సోషల్ మీడియా ద్వారా రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్ కు వెళ్లడంతో ఆయన ఈ సమస్యను సీరియస్ గా తీసుకున్నట్లు సమాచారం.. జిల్లాలోని ఆ ముగ్గురు అవినీతి అక్రమాలపై పూర్తి సమాచారం ఇవ్వాలని జిల్లా కేంద్రానికి ఒక నోటీసు పంపినట్టు సమాచారం.. రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి ని నంది పత్రిక విలేకరి ఫోన్లో సంప్రదించగా వారి పీఏ మాట్లాడుతూ నంద్యాల జిల్లాలోని అవినీతి రెవెన్యూ అధికారులపై రెవిన్యూ మంత్రి ఆధ్వర్యంలో కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి





## ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ వైసీపీ ప్రభుత్వంలో ఎలాంటి అభివృద్ధి జరగలేదు ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ

**ఆళ్లగడ్డప్రతినిధి మే 8 నంది పత్రిక** ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ అన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక గ్రీవెన్స్ కార్యక్రమం ఆళ్లగడ్డ పట్టణంలోని కుద్బా వీధిలోని సచివాలయం దగ్గర నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి సమస్యలు తెలుసుకుని పరిష్కరిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలందరితో చాలా సమస్యలు తెలుసుకోవడం జరిగిందని ఎక్కువ శాతం కొత్త ఇంటి నిర్మాణం కోసమే అప్లై చేశారని, త్వరలోనే కలెక్టర్, ఎమ్మార్వో తో మాట్లాడి త్వరగా వీరికి కొత్త ఇల్లు కట్టించేలాగా చూస్తానని ఎమ్మెల్యే తెలిపారు. గత ప్రభుత్వంలో వైసీపీ నాయకులు టిట్కో ఇళ్లకి డబ్బులు కట్టించుకొని చాలా వరకు ఇల్లు ఇవ్వలేదని, కట్టిన డబ్బులు కూడా వెనక్కి ఇప్పించలేదని మా ప్రభుత్వం వచ్చాక డబ్బులు కట్టిన ప్రతి ఒక్కరికి తిరిగి ఇప్పిస్తున్నామన్నారు. తెలుగుదేశం పార్టీ వచ్చిన తర్వాతనే అభివృద్ధి పనులు ముందుకు సాగుతున్నాయని, వైసీపీ పాలనలో ఎలాంటి అభివృద్ధి లేదని, వైసీపీ నాయకులకు ఏం చేయాలో అర్థం కావడం లేదని, అధికారపక్షం ప్రతిపక్షం రెండు మేమే ఉండడంతో వైసిపి నాయకులు ఖాళీగా ఉన్నారని విమర్శించారు. గ్రీవెన్స్ కార్యక్రమంలో తీసుకున్న అర్జీలు అన్ని కచ్చితంగా సీఎం చంద్రబాబు నాయుడు దృష్టికి వెళ్తాయని ప్రతి ఒక సమస్య కచ్చితంగా పరిష్కారం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ కిషోర్, మాజీ కౌన్సిలర్ సలాం బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.





# మత్స్యకారులు ఆదాయ వనరులను పెంచుకోవాలి





## ఎమ్మెల్యే దానం నాగేందర్ సంచార చేపల విక్రయ వాహనాన్ని లబ్ధిదారునికి అందచేత సంఘాలు సమిష్టిగా కృషి చేయాలి

మత్స్య కారుల సహకార సంఘాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఖైరతాబాద్ శాసనసభ్యులు దానం నాగేందర్ అన్నారు. శుక్రవారం డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ భవన్ లో జిల్లా మత్స్యశాఖ ఆధ్వర్యంలో మత్స్యకారులకు శిక్షణ, అవగాహన కార్యక్రమంలో తెలంగాణ మత్స్యకారుల సహకార సంఘాల సమాఖ్య చైర్మన్ చైర్మన్ మెట్టు సాయికుమార్ తో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ మత్స్యకారులు ఆదాయ వనరులను మరింతగా పెంచుకోవాలని, ప్రభుత్వం అందించే ప్రతి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజు కార్యక్రమంలో భాగంగా మత్స్య సంపద, మత్స్యకారులకు అవగాహన కార్యక్రమాన్ని చేపట్టటం సంతోషదాయకమని అన్నారు. ముఖ్యమంత్రి మత్స్య సంక్షేమం, అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారని గుర్తు చేశారు. సంఘాలు సమిష్టిగా ఉంటూ ప్రతి ఒక్కరికి అండగా నిలవాలని, మత్స్య వ్యాపారులు హోల్ సేల్, రిటెల్ రంగాలను మరింతగా పెంచుకోవాలని సూచించారు. తెలంగాణలో చేపల ఉత్పత్తి రోజురోజుకు మరింతగా పెరుగుతుందని చేపలు తినటం వలన సంపూర్ణ ఆరోగ్యంతో ఉంటారని, కులవృత్తిని తప్పక సాగించాలని ఆదాయ వనరులు మరింతగా పెంచుకోవాలని అన్నారు. ఇలాంటి శిక్షణ, అవగాహన కార్యక్రమాలను మత్స్య కారులు, సహకార సంఘాలు తప్పకుండా సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

**అనంతరం చైర్మన్ మెట్టు సాయికుమార్..** మత్స్యకారుల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, మహిళా వ్యాపారులకు వ్యాపార రంగంలో మోపెడ్స్ అందించటం జరిగిందని, సంఘాలను బలోపేతం చేయటంలో వారి యొక్క అనుభవాలను పరిగణలోకి తీసుకొని సంఘాల కృషికి ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలో ఐదు లక్షల సభ్యత్వాలు ఉన్నాయని తెలంగాణలో మత్స్య సంపద గణనీయంగా పెంచేందుకు ప్రత్యేక కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. మత్స్యకారులకు ఆదాయ వనరులు, మార్కెటింగ్ విధానం, చేపల పెంపకం, చేపల ఉత్పత్తులు, అలాగే ప్రభుత్వ పథకాలు అమలు తదితర అంశాలపై ప్రత్యేక శిక్షణను కల్పిస్తున్నట్లు వివరించారు. తెలంగాణలో జీవనదులు, రిజర్వాయిలు, అలాగే చెరువులు అద్భుతంగా ఉన్నాయని మత్స్య సంపద ను పెంచేందుకు సంఘాలు ప్రత్యేక కృషి చేయాలని తెలిపారు. అనంతరం బాలమ్మ అనే లబ్ధిదారునికి రూ.10 లక్షల విలువగల సంచార చేపల విక్రయ వాహనాన్ని, సంఘాల సభ్యులకు సర్టిఫికెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు జితేందర్ రెడ్డి, జిల్లా మత్స్యశాఖ అధికారి డాక్టర్ రజిని, సంక్షేమ అధికారులు ప్రవీణ్ కుమార్, కోటాజీ, ప్రొఫెసర్లు, సంఘాల సభ్యులు, మత్స్యకారులు తదితరులు పాల్గొన్నారు.

# కమర్షియల్ ఎల్ పీజీ సిలిండర్ ధరల భారీ పెరుగుదలపై ప్రధాని జోక్యం చేసుకోవాలి

కమర్షియల్ ఎల్పీజీ సిలిండర్ ధరలలో జరిగిన అపూర్వమైన పెరుగుదల కారణంగా వేలాది చిన్న ఆహార విక్రేతలు, టిఫిన్ సెంటర్లు, టీ స్టాళ్లు, హోటల్స్, బేకరీలు, రోడ్డు పక్కన ఉన్న భోజన కేంద్రాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. ఈ విషయం పై ప్రధాని నరేంద్ర మోడీ తక్షణ జోక్యం చేసుకోవాలని తెలంగాణ స్టేట్ హోటల్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్.వెంకట్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. శుక్రవారం ఎస్.వెంకట్ రెడ్డి నేతృత్వంలో తెలంగాణ స్టేట్ హోటల్స్ అసోసియేషన్ ప్రతినిధి బృందం బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రాంచందర్రావు ను కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. ఇటీవల కమర్షియల్ ఎల్పీజీ సిలిండర్ ధరలు భారీగా పెరగడం వల్ల చిన్న వ్యాపారులు, స్వయం ఉపాధి పొందుతున్న ఆహార వ్యాపార నిర్వహకులు తీవ్రమైన ఆర్థిక ఒత్తిడికి గురయ్యారు. ఈ సంస్థలు ప్రధానంగా మధ్యతరగతి కుటుంబాలు, విద్యార్థులు, హాస్టల్ నివాసితులు, కూలీలు, రోజువారీ వేతనదారులకు అందుబాటు ధరలో ఆహారం అందిస్తున్నాయి. మార్కెట్లో ధరల సున్నితత్వం కారణంగా ఇంధన వ్యయం పెరిగినా, ఆహార ధరలను అనుపాతంగా పెంచడం వీరికి సాధ్యపడటం లేదు. చాలా మంది వ్యాపారులు అధిక ధరలకు ఎల్పీజీ సిలిండర్లు కొనుగోలు చేస్తున్నారని సమాచారం. దీనివల్ల వారి వ్యాపార నిర్వహణ కష్టసాధ్యమవుతోంది. కొన్ని చిన్న సంస్థలు మూసివేయబడే పరిస్థితి ఏర్పడింది లేదా వంట కోసం కట్టెలు మరియు బొగ్గు వంటి పర్యావరణానికి హానికరమైన ప్రత్యామ్నాయాలను ఉపయోగించే ప్రమాదం ఉంది. ఈ సమస్య కేవలం వాణిజ్య పరమైనది మాత్రమే కాదు, ఇది నేరుగా వేలాది చిన్న వ్యాపారుల జీవనోపాధి, తక్కువ ఆదాయం గల ప్రజలకు అందుబాటు ధరలో ఆహారం అందుబాటులో ఉండటం, చిన్న ఆహార సంస్థలకు సబ్సిడీ / మద్దతు వ్యవస్థల అవసరం, బ్లాక్ మార్కెట్ దోపిడీ, కృత్రిమ కొరత నివారణ, సూక్ష్మ, చిన్న ఆహార వ్యాపారాలను మూసివేత, ఆర్థిక పతనం నుండి రక్షించడం. అదనంగా, కమర్షియల్ ఎల్పీజీ సిలిండర్లపై ప్రస్తుతం 18% జీఎస్టీ విధించబడుతోంది. తరచుగా ధరలు పెరగడం, అధిక జీఎస్టీ కారణంగా హోటల్, ఆతిథ్య రంగాలలో అవసరమైన సేవల ఖర్చు మరింత పెరిగింది. కనీసం 5% జీఎస్టీ రేటు ఐటీసీ సౌకర్యంతో అమలు చేయాలని మనవి. మీ సమయోచిత జోక్యం ఆహార, హాస్పిటాలిటీ రంగంపై ఆధారపడి జీవిస్తున్న వేలాది కుటుంబాలకు గొప్ప ఉపశమనం కలిగిస్తుంది. ఈ విషయాన్ని సానుభూతితో, అత్యవసరంగా పరిగణించబడుతుందని ఆశిస్తున్నామని వారు తెలిపారు.



# మ్యాజిక్ ఫిగర్ లేకపోవడం గవర్నర్ తప్పా ?

రాజ్యాంగం, ప్రజాస్వామ్యం, చట్టాలు, శాసనసభ, లోక్‌సభ అంటే తెలియని వారంతా..ఇప్పుడు చట్టసభలకు ఎన్నికవుతున్నారు. భారత ప్రజాస్వామ్యంలో ఉన్న వెసలుబాటు కారణంగా ఎవ్వరైనా చట్టసభలకు ఎన్నిక కావచ్చు. ఎన్నికయ్యాక అయినా చట్టాలు, రాజ్యాంగ గురించి తెలుసుకుంటే బాగుండేది. కానీ అలా జరగడం లేదు. డబ్బులు, పలుకుబడి, మందబలం ఉంటే ప్రజాప్రతినిధులు అవుతున్నారు. ఇవన్నీ ఒక ఎత్తయితే ఏమీ తెలియకండా బయట ఉండేవారు చట్టాల గురించి, రాజ్యాంగం గురించి మాట్లాడేస్తున్నారు. తమిళనాడు విషయంలో ఇదే జరుగుతోంది. టివికె పార్టీ పార్టీ పెట్టి,108 సీట్లు నెగ్గి, అత్యధిక మెజార్టీ సీట్లతో విజయ్ ముందున్నారు. ఆయన ప్రభుత్వం ఏర్పాటు చేయాలంటే 118 సీట్లు ఉండాలి. కేవలం అందరికన్నా మెజార్టీ సాధిస్తే లేదా అతిపెద్ద పార్టీగా అవతరిస్తే ప్రభుత్వం ఏర్పాటు చేయాలని రూల్ ఏమీ లేదు. 118 సీట్లకు సంబంధించి మద్దతు పత్రాలను సమర్పించాలని గవర్నర్ విశ్వనాథ్ కర్లేకర్ కోరడంలో కూడా వింతేమీ లేదు. మద్దతు ఉందని తెలిస్తే తప్పకుండా ప్రభుత్వ ఏర్పాటుకు గవర్నర్ ఆహ్వానించాల్సిందే. అలా కాకుండా అతిపెద్ద పార్టీగా గెలిచాం కనుక ప్రభుత్వ ఏర్పాటుకు పిలవాలని గవర్నర్‌ను డిమాండ్ చేయడం సరికాదు. అలాగే గవర్నర్‌ను నిందించడం అంతకన్నా సరికాదు. అందుకే చట్టం, రాజ్యాగం తెలియని నటులు ప్రకాశ్ రాజ్, విశాల్, కాంగ్రెస్ నేతలు గవర్నర్ తీరును తప్పు పడుతున్నారు. వీరంతా బిజెపి వ్యతిరేకులు కనుక గవర్నర్‌ను తప్పు పడుతున్నారు. గతంలో అనేక రాష్ట్రాల్లో ఇలా మద్దతు ఉన్నా లేకున్నా ప్రభుత్వాల ఏర్పాటుకు పిలిచి, బొక్కబోర్లా పడ్డ సంఘటనలు ఉన్నాయి. అలాగే హార్స్ ట్రేడింగ్ జరగడం చూశాం. కాబట్టి గవర్నర్ అనుసరించిన విధానమే రాజ్యాంగబద్ధం. అందుకే ఎన్నికల ఫలితాలు వచ్చి ఐదు రోజులు కావస్తున్నా.. వ్యవహారం ముందుకు కదలడం లేదు. టివికె అధినేత విజయ్‌కు మద్దతు ఇచ్చే వారు లేఖలు సమర్పించి ఉంటే ఈ పంచాయితీ రాదు. తమిళనాడు రాజకీయం రసకందాయంలో పడడానికి హంగ్ ఏర్పడడమే ప్రధాన కారణం. అలాగే గట్టిగా ఏ ఒక్క పార్టీ కూడా మద్దతు ఇస్తున్నట్లు ప్రకటించలేదు. ఐదు సీట్లు కాంగ్రెస్ మాత్రమే ప్రకటించింది. అదికూడా మద్దతు లేఖ సమర్పించలేదు. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో ఏ ఒక్క పార్టీ, కూటమికి మెజారిటీ రాకపోవడంతో ప్రభుత్వ ఏర్పాటులో ప్రతిష్టంభన ఏర్పడింది. దీనికి గవర్నర్ తప్పు కాదు.ఆయన బిజెపి మనిషి కనుక ఇలా చేశారని అనేవాళ్లు మూర్ఖులు తప్ప మరొకరు కాదు. 234 సీట్లున్న తమిళనాడు అసెంబ్లీలో సినీ హీరో విజయ్ నేతృత్వంలోని టీవీకే 108 స్థానాల్లో గెలిచి మెజారిటీకి కాస్తా దూరంలో నిలిచి పోయారు. స్టాలిన్ నాయకత్వం లోని డీఎంకే కూటమి 73 స్థానాలకు పరిమితం కాగా, పళనిస్వామి నేతృత్వంలోని అన్నా డీఎంకే కూటమి 53 స్థానాలు గెలుచుకున్నది. ఈ మూడింటిలో ఏవో రెండు పార్టీలు కలిస్తే తప్ప ప్రభుత్వ ఏర్పాటుకు అవకాశం లేదు. ఎవరికి వారే భీష్మించుకొని కూర్చోవడంతో కొత్త ప్రభుత్వం ఏర్పాటు ఆగిపోయింది. గవర్నర్‌ను విజయ్ సంప్రదించినా ఫలితం దక్కలేదు. ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానించా లంటే మ్యాజిక్ ఫిగర్ సభ్యుల మద్దతు తప్పనిసరి అని గవర్నర్ స్పష్టంచేశారు. దీంతో తమిళనాడులో సీఎం పీఠం ఎవరిది అనే తీవ్ర ఉత్కంఠ దేశవ్యాప్తంగా నెలకొన్నది. బీహార్‌లో 2005 ఎన్నికల్లో జేడీయూ, ఆర్జేడీ, ఎల్‌జేపీలో ఏ పార్టీ కూడా మ్యాజిక్ ఫిగర్ దాటలేదు. దీంతో అక్కడ ప్రభుత్వ ఏర్పాటులో ప్రతిష్టంభన నెలకొన్నది. తాము ఎవరికీ మద్దతిచ్చేది లేదని మూడు పార్టీల నేతలు భీష్మించుకున్నారు. విధి లేని పరిస్థితుల్లో గవర్నర్ బూటాసింగ్ రాష్ట్రపతి పాలనకు సిఫారసు చేశారు. అసెంబ్లీ రద్దు చేశారు. వ్యవహారం కోర్టు దాకా వెళ్లింది. ప్రతిష్టంభన పేరుతో అసెంబ్లీని రద్దు చేయడం అప్రజాస్వామికమని సుప్రీంకోర్టు తప్పుపట్టింది కానీ అప్పటికే రద్దయిన అసెంబ్లీ పునరుద్ధరించలేదు. ఆరునెలలకే అసెంబ్లీ ఎన్నికలు జరిగి జేడీయూ అధికారంలోకి వచ్చింది. సర్కారియా కమిషన్ సిఫారసుల ప్రకారం గవర్నర్ తొలుత మెజారిటీ సాధించిన పార్టీకి లేదా ప్రీపోల్ సంకీర్ణానికి అవకాశం ఇవ్వాలి. లేదా ఎన్నికల తర్వాత ఏర్పడ్డ సంకీర్ణానికి అవకాశం ఇచ్చి బలపరీక్షకు పురమాయిం చాలి. సర్వసాధారణంగా జరుగుతున్న తంతు ఇదే. ఎన్నికల్లో ఎవరికీ మెజారిటీ రాని సందర్భంలో అత్యధిక స్థానాలు గెలిచిన పార్టీని ప్రభుత్వం ఏర్పాటు కోసం ఆహ్వానించ వచ్చునా లేదా అన్న విషయంలో మాత్రం గవర్నర్లు ఒక్కొక్క సందర్భంలో ఒక్కొక్క విధంగా నిర్ణయాలు తీసుకున్నారు. అలా తీసుకున్న సందర్భం లో విమర్శలు కూడా ఎదుర్కొన్నారు. ఇలా గోవా, కర్నాటక, మహారాష్ట్రల్లో తలబొప్పి కట్టిన సంఘటనలు ఉన్నాయి. రాజ్యాంగంలోని ఆర్టికల్ 164 నిబంధన ప్రకారం ముఖ్యమంత్రిని గవర్నర్ నియమిస్తారు. ముఖ్యమంత్రి సలహాపై ఇతర మంత్రులను నియమిస్తారు. గవర్నర్ అభీష్టం ఉన్నంతకాలం వారు పదవిలో ఉంటారు. ఈ మేరకు గవర్నర్‌లు అంతా ఒకే రీతిన వ్యవహరించారు. కానీ ఎన్నికల్లో హంగ్ ఏర్పడితే ముందుగా ఎవరిని ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానించాలన్న విషయంలో ఒక విధానం అంటూ లేకుండా పోయింది. అక్కడే గవర్నర్ల విచక్షణాధికారం చట్టాన్ని అపహాస్యం చేసిన సందర్భాలు చూశాం. రాజకీయ నేతలను గవర్నర్లుగా నియమించడం మొదలయ్యాక విచక్షణాధికారం ఆయా పార్టీల విధానాలకు అనుగుణంగా మారింది. ఇలాంటి దుష్ట సంప్రదాయాలను కాంగ్రెస్ పార్టీ మొదలు పెట్టింది. బిజెపి కొనసాగిస్తోంది. అత్యధిక స్థానాలు గెలుచుకున్న పార్టీని ప్రభుత్వం ఏర్పాటుకు అనుమతించాలా వద్దా అనే విషయంలో ఒక స్పష్టత ఇస్తే తమిళనాడు వంటి వివాదాలు భవిష్యత్తులో తలెత్తవు. ఆ దిశగా కేంద్రం రాజ్యాంగ సవరణ చేస్తే మరీ మంచిది. డీఎంకే, అన్నాడీఎంకే కూటములు ప్రభుత్వ ఏర్పాటుకు ముందుకు రాని నేపథ్యంలో విజయ్‌కి గవర్నర్ అవకాశం ఇస్తే పెద్దగా అభ్యంతరాలు ఎందుకని చాలామంది ప్రశ్నిస్తున్నారు. కానీ ఇక్కడా గవర్నర్ తన పరిధి మేరకు, రాజ్యాంగ బద్ధంగానే మద్దతు లేఖలు కోరారు. అందులో తప్పుకూడా లేదు. తన బలాన్ని నిరూపించుకోవడానికి రెండు వారాల సమయం కావాలని అడగడంతోనే అక్కడ మెలిక ఉంది. అధికారంలోకి వచ్చిన తరవాత ఓ పదిమంది ఎమ్మెల్యేలను కొనడం సులువు. అలాంటి ఉదాహరణలు కోకొల్లలు. కాబట్టి హార్స్ ట్రేడింగ్‌కు అవకాశం లేకుండా, నడుచుకోవాలన్న గవర్నర్ నిర్ణయం సమర్థనీయం. అన్నా డీఎంకే, డీఎంకేల్లో ఒకరు మద్దతిస్తే విజయ్ ముఖ్యమంత్రి కావచ్చు. లేదా డీఎంకే, అన్నా డీఎంకే కూటములు కలిస్తే కాంగ్రెస్, బీజేపీ సహకారం లేకపోయినా ప్రభుత్వం ఏర్పాటు చేయగలిగే 121 సీట్ల బలం వారికి ఉన్నది. ఈ క్రమంలో గవర్నర్‌ను విమర్శించే వారు చట్టాలను, రాజ్యాంగాన్ని తెలుసుకుంటే మంచిది. మరీ ముఖ్యంగా సినిమా నటులకు ఇది వర్తిస్తుంది.

# గవర్నెన్స్‌లో స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ ముఖ్యం

స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్స్‌లో ఫైళ్ల క్లియరెన్స్ అనేది అతి ముఖ్యమైన అంశమని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. సీఎస్, సెక్రటరీలు, హెచ్‌వోడీలు మొదలుకొని.. మండల స్థాయి వరకు ఫైళ్ల క్లియరెన్సులో వేగం పెంచాలని ఆదేశించారు. రు. ప్రజలకు త్వరితగతిన సేవలు అందిస్తూ.. ఆన్‌లైన్ సేవలను పూర్తిగా అందుబాటులోకి తెస్తే ప్రజల సమయం వృధా కాదని తెలిపారు. టెక్నాలజీ ఇంటిగ్రేషన్ జరిగితే పాలన సులభతరం అవుతుందని సూచించారు. వాట్సాప్ గవర్నెన్సు మనమిత్ర ద్వారా పౌరసేవలపై ప్రజలకు శిక్షణ ఇస్తున్నామని సీఎం తెలిపారు. మాన్యువల్ ఫైళ్లనేవి దాదాపు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రెండో రోజు కలెక్టర్ల సదస్సులో ఫైళ్లక్లియరెన్స్, అవేర్, డేటా లేక్ అంశాలపై సీఎం సమీక్షించారు. ఫైళ్లను త్వరగా క్లియర్ చేస్తే ప్రభుత్వ సేవలు మరింత త్వరగా అందుతాయని సీఎం అన్నారు. పాలనకు టెక్నాలజీ అనుసంధానించడంతోపాటు... హ్యూమన్ టచ్ కూడా ముఖ్యమని వ్యాఖ్యానించారు. 24 గంటల్లోపు ఈ-ఫైల్స్ డిస్పోజ్ చేసేలా మంత్రులు, అధికారులు శ్రద్ధ పెట్టాలని తెలిపారు. ఫైళ్ల క్లియరెన్స్ విషయంలో అందరి పనితీరును ఎప్పటికప్పుడు నమోదు చేస్తూనే ఉన్నామని వెల్లడించారు. జిల్లాల్లో ఇ-ఆఫీస్ ద్వారా లేని ఫైల్స్ ఎన్ని ఉన్నాయో గుర్తించాలని సూచించారు. జిల్లా స్థాయిలో హెచ్‌ఓడీలు తప్పనిసరిగా ఈ-ఫైల్స్ మాత్రమే జనరేట్ చేయాలని ఆదేశించారు. ప్రజలకు సేవలందించే విషయంలో, మరింత మెరుగైన పాలనకు కలెక్టర్లు వినూత్నంగా ఆలోచించాలన్నారు. క్లియరెన్స్ రోజుల వ్యవధి నుంచి గంటల వ్యవధిలోకి రావడంపై సీఎం సంతృప్తి వ్యక్తం చేశారు. క్లియరెన్స్‌లో వేగంగా ఉన్న మంత్రులు, కలెక్టర్లు, ఎస్పీలు, సెక్రటరీలను సీఎం అభినందించారు. పెద్దమొత్తంలో ఫైళ్ల వచ్చినా సరాసరి 10 గంటల వ్యవధిలో డిస్పోజ్ చేసిన సీఎస్ సాయి ప్రసాద్‌కు సీఎం అభినందనలు తెలిపారు. అవేర్ సహా వాట్సాప్ గవర్నెన్సు వినియోగంపై కలెక్టర్లకు సీఎం సూచనలు చేశారు. ప్రభుత్వ నిబంధనలు, ప్రొసీజర్స్ సులభతరం కావాలన్నారు. కార్యాలయాల చుట్టూ తిరుగుతూ ఉంటే ఎంత టైమ్ వృధా అవుతుందో ఆలోచించాలని అన్నారు. ఇప్పటికే 29 లక్షల మందికి ట్రైనింగ్ ఇచ్చామని.. 90 శాతం ప్రభుత్వ సేవలు వాట్సాప్‌లో అందుబాటులో ఉన్నాయని ముఖ్యమంత్రి వెల్లడించారు. డిసెంబర్ నాటికి అన్ని సేవలను వాట్సాప్‌లో అందించేలా చూడాలని ఆదేశించారు. మాన్యువల్ టచ్ పాయింట్ల వద్దకు వచ్చే ప్రజలకు వాట్సాప్ వినియోగాన్ని వివరించాలన్నారు. స్మార్ట్ ఫోన్లు లేని కుటుంబాలు 34 శాతంగా ఉన్నాయన్నారు. ఆన్‌లైన్ సేవల ద్వారా అవినీతితో పాటు దుర్వినియోగం కూడా తగ్గుతుందని చెప్పుకొచ్చారు. అవేర్ 2.0 నుంచి వచ్చే సమాచారాన్ని ఇంటిగ్రేట్ చేసుకుంటూ నిర్ణయాలు తీసుకోవాలని కలెక్టర్లకు సీఎం సూచించారు. పిడుగుల హెచ్చరికలను జారీ చేయటంలో ఇంకా పర్ఫెక్షన్ రావాలన్నారు. తుఫాన్ల హెచ్చరికల సమయంలో నేరుగా మొబైళ్లకే మెసేజ్‌లు పంపించాలని తెలిపారు. తుఫాన్ల హెచ్చరికలను స్వర్ణ గ్రామ, వార్డుల ద్వారా కూడా పంపించాలని అన్నారు. సీవీడ్ సాగుపై తీరప్రాంత జిల్లాల కలెక్టర్లు దృష్టి సారించాలని సూచించారు. అర్బన్ డెవలప్మెంట్ అథారిటీల్లో అక్రమ కట్టడాలపై దృష్టి సారించాలన్నారు. మున్సిపాలిటీలు, సెమీ అర్బన్ ప్రాంతాల్లో ఎలాంటి అక్రమ నిర్మాణాలు లేకుండా చూడాలని ముఖ్యమంత్రి చంద్రబాబు సూచనలు చేశారు. అవేర్ సహా వాట్సాప్ గవర్నెన్సు వినియోగంపై కలెక్టర్లకు సీఎం సూచనలు చేశారు. ప్రభుత్వ నిబంధనలు, ప్రొసీజర్స్ సులభతరం కావాలన్నారు. ఆన్‌లైన్ సేవలను పూర్తిగా అందుబాటులోకి తెస్తే ప్రజల సమయం వృధా కాదని తెలిపారు. టెక్నాలజీ ఇంటిగ్రేషన్ జరిగితే పాలన సులభతరం అవుతుందని సూచించారు.

# ప్రభుత్వ పథకాల అమలులో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ అధికారులు సమన్వయంతో పనిచేయాలి : ఎంపీ ఈటల రాజేందర్





**ప్రైవేట్ పాఠశాలలు 25 % ఉచిత విద్యను అందించేలా చర్యలు తీసుకోవాలి**

**10 వేల కంటే ఎక్కువ జనాభా ఉన్న ప్రాంతాల్లో పీహెచ్సీలు ఏర్పాటు చేయాలి**

**అంగన్వాడీ కేంద్రాల్లో మెరుగైన వసతులు కల్పించాలి**

**పట్టణ పార్కుల అభివృద్ధిపై దృష్టి సారించాలి**

**డబల్ బెడ్ రూమ్ కి సంబంధించి స్థానిక ప్రజలకు ప్రాధాన్యం ఇవ్వాలి**

:-మేడ్చల్ మల్కాజిగిరి కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎంపీ ఈటల రాజేందర్ అధ్యక్షతన జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ కమిటీ (దిశ) సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు చామకూర మల్లారెడ్డి (మేడ్చల్), మర్రి రాజశేఖర్ రెడ్డి (మల్కాజిగిరి), బండారి లక్ష్మారెడ్డి (ఉప్పల్), మల్కాజిగిరి మున్సిపల్ కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి, అడిషనల్ కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, మున్సిపల్ ఛైర్మన్లు, అన్ని శాఖల కేంద్ర, జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ ఈటల రాజేందర్ శాఖల వారీగా సమీక్ష జరుపుతూ అధికారులకు పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. అంగన్వాడీ కేంద్రాల్లో మెరుగైన వసతులు కల్పించాలని, గర్భిణీలు, పిల్లలకు పౌష్టికాహారం అందించడంలో రాజీ పడకూడదని సూచించారు. గృహ హింసకు గురవుతున్న మహిళలకు అండగా ఉండేందుకు సఖి కేంద్రాల పనితీరుపై నిరంతరం పర్యవేక్షణ ఉండాలన్నారు. ఆసుపత్రుల్లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని, పరిసరాలను శుభ్రంగా ఉంచుతూ మౌలిక సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు. 10 వేల కంటే ఎక్కువ జనాభా ఉన్న ప్రాంతాల్లో పీహెచ్సీలు ఏర్పాటు చేసి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి అన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకమైన ఆయుష్మాన్ భారత్ ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రుల్లో అమలయ్యేలా చర్యలు తీసుకోవాలి తెలిపారు. ఇతర రాష్ట్రాల నుండి వచ్చిన పేద కార్మికులకు అత్యవసర చికిత్సను అందించడానికి అన్ని ఆసుపత్రులలో సేవలు కల్పించడానికి కృషి చేయాలనీ మెడికల్ అధికారులను ఆదేశించారు. నగర వనాల యోజన కింద పట్టణ పార్కుల అభివృద్ధిపై దృష్టి సారించాలని, రోడ్ల విస్తరణకు సంబంధించి అటవీ శాఖ త్వరగా అనుమతులను అందించాలని అన్నారు. యువతకు ఉపాధి కల్పించడానికి గాను స్కిల్ డెవలప్మెంట్ లో శిక్షణ ఇచ్చి, ప్రైవేట్ రంగంలో ఉద్యోగాలు లభించేలా చూడాలని ఎంపీ అధికారులను కోరారు. కార్మికులకు ప్రభుత్వం నిర్ణయించిన కనీస వేతనాలు అందేలా చూడాలని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి లేవనెత్తిన అంశంపై స్పందిస్తూ, కార్మిక శాఖ కఠిన చర్యలు తీసుకోవాలని ఎంపీ ఆదేశించారు. లీడ్ బ్యాంక్ మేనేజర్ పారిశ్రామిక, విద్యా సంస్థల్లో అవగాహన సదస్సులు నిర్వహించి, బ్యాంకులు అందించే రుణాల పై అవగాహన కల్పిస్తూ , బలహీన వర్గాలకు , విద్యార్థులకు , స్వయం సహాయ సంఘాలకు , ఇతరులకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం రుణాలు మంజూరు చేయాలని సూచించారు. పరిశ్రమల శాఖ ద్వారా కేంద్ర ప్రభుత్వం అందించే వివిధ పరిశ్రమలకు రుణాలను సకాలంలో అర్హులకు అందించాలన్నారు. కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ నిధుల వివరాలను పక్కాగా సేకరించి వాటి ని వివిధ అభివృద్ధి పనులకు మౌలిక సదుపాయాలు కలిపించడానికి ఉపయోగించాలన్నారు. జిల్లా ఖనిజ నిధులను ప్రధానంగా విద్య, వైద్యం, అత్యవసర మౌలిక సదుపాయాల కోసం వినియోగించాలని స్పష్టం చేశారు. కో ఆపెరటివే సొసైటీలు సకాలంలో ఎన్నికలు నిర్వహించి అక్రమాలకు తావు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. చెరువులలో గుర్రపు డెక్కను తొలగిస్తూ నీరు కలుషితమయ్యే వ్యర్థాలు చెరువులలో కలవకుండా చేపలు చనిపోకుండా సంరక్షించడానికి తగిన చర్యలు తీసుకోవాలి అన్నారు. అవసరమైన వారికీ కొత్త మంచి నీటి కనెక్షన్లు ఇస్తూ ప్రతి ఇంటికి నీరు ఏకరీతిగా సరఫరా జరిగేలా చూడాలన్నారు. నేషనల్ హైవే అధికారులు రోడ్డు విస్తరణ పనులు త్వరితగతిన జరిగేలా చెర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విద్యుత్ శాఖ అధికారులు మునిసిపల్ అధికారుల సమన్వయంతో ట్రాన్స్ ఫార్మర్లు మరియు ఇతర మరమ్మతులు చేపట్టి అగ్ని ప్రమాదాలు జరగకుండా చూడాలని అన్నారు. ప్రైవేట్ పాఠశాలలు 25 % ఉచిత విద్యను అందించేలా చర్యలు తీసుకోవాలని విద్యా శాఖను ఆదేశించారు. డబల్ బెడ్ రూమ్ కి సంబంధించి స్థానిక ప్రజలకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, సంబంధిత శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

## రాజ్యసభ ఎంపీ వేం నరేందర్ ని పలు శాఖల చైర్మన ను కలిసిన కొంపల్లి కాంగ్రెస్ నాయకులు




తెలంగాణ ముఖ్యమంత్రి సలహాదా రులుగా నియమితులైన వేం నరేందర్ రెడ్డిని ను ఇటీవల కాలంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గీతా పారిశ్రామిక సహకార సంఘం రాష్ట్ర చైర్మన్ గా మోత్కూరి చంద్రశేఖర్ గౌడ్, పంచాయతీరాజ్ ట్రిబ్యునల్ కమిషన్ సభ్యులుగా భాష వేణుగోపాల్ యాదవ్ ను నియమించింది. పలు శాఖల చైర్మన్ లకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొంపల్లి పట్టణ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బైరి ప్రశాంత్ గౌడ్, షేక్ ఇబ్రహీం, దానం పూర్ణచంద్రరావు పాల్గొన్నారు.

## కరీంనగర్లో పిరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే నిర్వహణ



:- ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా గణాంక శాఖ ఆధ్వర్యంలో పిరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే కరీంనగర్ గణాంక శాఖ అధికారి గుర్రం శ్రీనివాస్ గౌడ్ సర్వే నిర్వహించారు. కరీంనగర్ మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ ని తన కార్యాలయంలో కలిసి సర్వే కరపత్రాలను అందించి సర్వే ప్రాముఖ్యతను వివరించారు. జాతీయ గణాంక శాఖ 2026వ సంవత్సరానికి గాను ప్రజల ఉపాధి స్థితిగతులపై పిరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే కరీంనగర్లో సర్వే చేశారు. ఈ సందర్భంగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా పట్టణాలను, గ్రామాలను ఎంపిక చేసుకుని ప్రజల ఉపాధి స్థితిగతులపై సర్వేలో మొదట సాధారణ వివరాలతో సర్వే చేసిన, అనంతరం మొబైల్ ట్యాబ్ ద్వారా గ్రామంలోని కొన్ని కుటుంబాలను ఎంపిక చేసి మూడు నెలల పాటు నెలకు ఒకసారి పూర్తి సర్వే చేసి ప్రత్యేక ట్యాబ్లో వివరాలు నమోదు చేస్తామని తెలిపారు. తొలి విడతలో కుటుంబ యజమాని పేరు, సభ్యులు వారి విద్యా అర్హతల గురించి, చదువు మానేసిన, ఉన్నత చదువులు, వృత్తివిద్య కోర్సులు, ఉద్యోగం, స్వయం ఉపాధి, వివరాలు రోజువారి కూలీ అయితే వారంలో ఏ పని చేశారో,ఎన్ని గంటలు పని చేశారో, ఎంత వేతనం పొందారో వివరాలతో పాటు మహిళలు స్వయం ఉపాధి పొందే వాళ్ళు అయితే వారి ఆదాయ వివరాలను కూడా నమోదు చేసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ గంట శ్రీనివాస్, మున్సిపల్ వార్డ్ ఆఫీసర్ నాగారపు హరికృష్ణ, మున్సిపల్ మెప్మాసెక్షన్ సిబ్బంది ఆర్ పి లు రమ, కల్పన మున్సిపల్ సిబ్బంది తంగళ్ళపల్లి కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల నిర్మాణ పనులను చేపట్టాలని ఎమ్మెల్యే కి వినతి పత్రం



కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ గౌడ్ ని మర్యాద పూర్వకంగా కలిసిన కుత్బుల్లాపూర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ బండి రాజు, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కె.శ్రీధర్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కుత్బుల్లాపూర్ డిగ్రీ కళాశాల కోసం హెచ్ఎండిఏ ఆధ్వర్యంలో కేటాయించిన స్థలంలో డిగ్రీ కళాశాలను ఏర్పాటుచేసి కళాశాల నిర్మాణ పనులను చేపట్టడంతో పాటు ప్రస్తుతం సూరారంలోని తాత్కాలిక డిగ్రీ కళాశాల ప్రాంగణంలో త్రాగునీటి సదుపాయం లేక డిగ్రీ కళాశాలతో పాటు ఇంటర్మీడియట్, ఒకేషనల్ జూనియర్ కళాశాల విద్యార్థుల్లీ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే త్రాగునీటి ఆర్.వో.ప్లాంట్ ను నిర్మింపచేయాలని కోరుతూ వినతి పత్రం అందజేసామని తెలిపారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ గౌడ్ మాట్లాడుతూ పేద, మధ్యతరగతి విద్యార్థినీ విద్యార్థులు అధికంగా నివసించే కుత్బుల్లాపూర్ నియోజక వర్గం తో పాటు సమీప ప్రాంతాల వారికి విద్యను అందించాలనే లక్ష్యంతో సూరారం లోని జూనియర్, ఒకేషనల్ జూనియర్ కళాశాలలను ఏర్పాటు చేయడంతో పాటు తాత్కాలిక ప్రాతిపదికన డిగ్రీ కళాశాలను కూడా ఏర్పాటు చేయడం జరిగిందని, డిగ్రీ కళాశాల ఏర్పాటుపై గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే హెచ్ఎండిఏ ఆధ్వర్యంలో హెచ్ఎంటి కంపెనీ స్థలంలో నాలుగు ఎకరాలు కేటాయించడం జరిగిందని, ప్రభుత్వ మార్పుతో కళాశాల స్థల కేటాయింపు పనులు కాస్త ఆలస్యమయాయ్యని, త్వరలోనే సంబంధిత ఉన్నతాధికారులతో కళాశాల ఏర్పాటు విషయంపై చర్చించి డిగ్రీ కళాశాల స్థల కేటాయింపు పనులు, నిర్మాణ పనులను ప్రారంభిస్తామని తెలియజేశారు. అంతేకాక ప్రస్తుతం సూరారం లోని ప్రభుత్వ కళాశాలల సముదాయ ప్రాంగణంలో ఆర్ఓ ప్లాంట్ నిర్మాణం చేపట్టెందుకు కృషి చేస్తామన్నారు.

## ప్రధాని పర్యటన తరవాత రాజకీయ మార్పులు

ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈ నెల 10వ తేదీన తెలంగాణలో పర్యటిస్తున్నారని తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు నారపరాజు రామచందర్‌రావు తెలిపారు. ఈ సభ తర్వాత తెలంగాణ రాజకీయాలు మారబోతున్నాయని పేర్కొన్నారు. ఈ సభ ఏర్పాట్లు అన్ని దాదాపు పూర్తి అయ్యాయని చెప్పుకొచ్చారు. పరేడ్ గ్రౌండ్‌లో మోదీ హాజరయ్యే సభ ఏర్పాట్లను శుక్రవారం రామచందర్‌రావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.రెండు రోజులపాటు పరేడ్ గ్రౌండ్ పరిసర ప్రాంతాలు అన్ని కేంద్ర బలగాల అధీనంలోకి వెళ్తాయని వెల్లడించారు. గ్రేటర్ ఎన్నికల ముందు మోదీ సభ జరగడం తమ పార్టీకి కలిసి వచ్చే అంశమని తెలిపారు. తెలంగాణ అభివృద్ధిలో మోదీ ప్రాధాన్యం చాలా ఉందని ఉద్ఘాటించారు. రెండు లక్షలకు పైగా మందితో ఈ సభ సక్సెస్ కాబోతుందని అన్నారు. బీజేపీ శ్రేణులు, కార్యకర్తలు స్వచ్ఛందంగా మోదీ సభ కోసం తరలి వస్తున్నారని తెలిపారు.

## టివికెను ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానించాలి

### ద్రవిడ పార్టీల కలయికపై సమాచారం లేదు

### డిఎంకె ఎంపి కనిమొళి వెల్లడి

తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో 108 సీట్లు సాధించినా.. మెజార్టీ లేకపోవటంతో టీవీకే పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయలేకపోతోంది. దీన్ని డీఎంకే, అన్నాడీఎంకే పార్టీలు అవకాశంగా మలుచు కోవాలని చూస్తున్నాయి. ఇరు పార్టీల అగ్రనేతలు దశాబ్దాల వైరాన్ని మరిచి పొత్తులో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలన్న ఆలోచనలో ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. ఈ ప్రచారంపై డీఎంకే ఎంపీ కనిమొళి స్పందించారు. శుక్రవారం ఆమె మీడియాతో మాట్లాడుతూ.. 'టీవీకే పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి అనుమతించాలి. ప్రజల తీర్పే సర్వోన్నతమైనది. దానిని గౌరవించాలి. దురదృష్టవశాత్తు ఎవరికీ మెజారిటీ లేదు. నేను ఊహాగానాలకు సమాధానం ఇవ్వలేనని అన్నారు. రెండు రోజుల క్రితం కాంగ్రెస్ పార్టీ.. టీవీకేకు మద్దతు ఇవ్వటంపై కనిమొళి స్పందించారు. మీడియాకు ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో కనిమొళి మాట్లాడుతూ.. కాంగ్రెస్–డీఎంకే చాలా ఎన్నికల్లో కలిసి పనిచేశాయని తెలిపారు. తాజా ఎన్నికల్లో కూడా కలిసి పోటీచేసి ఓటమి చవిచూశాయన్నారు. ప్రతి పార్టీకి తమకు ఏదైతే సరైనదని అనిపిస్తుందో అది చేసే హక్కు ఉంటుందన్నారు. ఇతరుల గురించి తాను చెప్పేది ఏమీ లేదని, తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం.. అన్నాడీఎంకే పార్టీకి మద్దతు ఇవ్వడానికి డీఎంకే సిద్ధంగా ఉంది. మద్దతు కావాలంటే బీజేపీతో అన్నాడీఎంకే పొత్తును రద్దు చేసుకోవాలని డీఎంకే షరతు పెట్టింది. అంతేకాదు.. తమతో పాటు కలిసే చిన్న పార్టీలకు కూడా మంత్రి పదవులు ఇవ్వాలని అంటోంది. ఇదిలావుంటే కాంగ్రెస్ తీరును డీఎంకే ఎమ్మెల్యే సమావేశం ఖండించింది. తేనాంపే÷–టటైలోని అన్నా అరివాలయంలో డీఎంకే ఎమ్మెల్యే సమావేశం ఆ పార్టీ అధ్యక్షుడు స్టాలిన్ అధ్యక్షతన గురువారం జరిగింది. శాసనసభ ఎన్నికల్లో డీఎంకే నాయకత్వంలోని లౌకివాద ప్రగతిశీల కూటమి పార్టీల అభ్యర్థుల గెలుపునకు కృషి చేసిన కూటమి పార్టీలకు, ఓట్లు వేసిన రాష్ట్ర ప్రజలకు కృతజ్ఞతలు తెలుపుతూ తీర్మానం చేశారు. ఐదేళ్ల డీఎంకే హయాంలో తమిళనాడును పలు రంగాల్లో ముందంజలో నడిపించినందుకు స్టాలిన్‌కు కృతజ్ఞతలు తెలుపుతూ, ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై తగిన నిర్ణయం తీసుకునే అధికారాన్ని ఆయనకే అప్పగిస్తూ, కూటమికి ద్రోహం చేసి కాంగ్రెస్ వెన్నుపోటు పొడిచిందని ఆరోపిస్తూ, ఆ పార్టీ వైఖరిని ఖండిస్తూ తీర్మానాలు చేశారు.

## యువత మత్తుకు దూరంగా ఉండాలి

యువత మత్తుపదార్థాలకు బానిస కావొద్దని మంత్రి కొండా సురేఖ వ్యాఖ్యానించారు. యువత నిబద్ధతతో పనిచేయాలని సూచించారు. టాలెంట్ ఆధారంగా మాత్రమే ఉద్యోగాలు వస్తాయని పేర్కొన్నారు. ఉద్యోగాల్లో మహిళలకు ప్రాధాన్యం ఇవ్వాలని తెలిపారు. శుక్రవారం ప్రజాపాలన – ప్రగతి ప్రణాళికలో భాగంగా కాళోజీ కళాక్షేత్రంలో మెగా జాబ్‌మేళా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మంత్రి కొండా సురేఖ, వరంగల్ ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్యే నాగరాజు, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, కలెక్టర్ సత్యశారదదేవి పాల్గొన్నారు. ఈ జాబ్‌మేళాకు నిరుద్యోగులు భారీగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడారు. సమాజంలో ఇప్పటి జనరేషన్‌లో చాలా మార్పులు వచ్చాయని చెప్పుకొచ్చారు. మనం తప్పు చేయనంతవరకూ ఎవరికీ భయపడొద్దని మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు. యువత ఒత్తిడికి లోనుకాకుండా ప్రశాంతంగా ఉండాలని వరంగల్ ఎంపీ కడియం కావ్య వ్యాఖ్యానించారు. నిత్యం మనలో మనం యుద్ధం చేసుకోవాలని అన్నారు. యువత ఉద్యోగాల ప్రయత్నాలను ఆపొద్దని చెప్పుకొచ్చారు. యువత కష్టపడి జీవితంలో ఉన్నత స్థితికి చేరుకోవాలని ఎంపీ కడియం కావ్య పేర్కొన్నారు. ఏఐ వచ్చిన తర్వాత ఉన్న ఉద్యోగాలు పోతున్నాయని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు తెలిపారు. నేటి పోటీని తట్టుకుని నిలబడాలని అన్నారు. ఉద్యోగం ఎక్కడైనా చేసేందుకు నిరుద్యోగులు సిద్ధంగా ఉండాలని చెప్పుకొచ్చారు. ఆర్మీలో తెలంగాణ యువత ప్రాతినిధ్యం తక్కువ అని తెలిపారు. ఉద్యోగం రావాలంటే నైపుణ్యం కలిగి ఉండాలని అన్నారు. ప్రైవేటు ఉద్యోగంలో రాణించాలంటే స్కిల్స్ ముఖ్యమని చెప్పుకొచ్చారు.

## మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన సురేష్ లాల్ నేతికార్



తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ జన్మదిన పురస్కరించుకుని హైదరాబాద్ లోని మంత్రులు నివాస సముదాయంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్ఛం అందించి, శుభాకాంక్షలు తెలిపిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు, హైదరాబాద్ ఆర్టీఏ సభ్యుడు సురేష్ లాల్ నేతికార్. ఈ సందర్భంగా సురేష్ నేతికార్ మాట్లాడుతూ ప్రభ సుదీర్ఘ రాజకీయ అనుభవజ్ఞులు, ప్రతి ఒక్క కార్యకర్తకు అండగా నిలిచే నాయకులు అని, ఆయన సుదీర్ఘ రాజకీయ జీవితంలో ఉండాలని, ప్రజా సేవ చేయాలని ఆకాంక్షించారు.

## పోలీస్ అధికారి భార్య హత్య

### నేపాలీ గ్యాంగ్‌గా అనుమానం

### క్లూ ఆధారంగా వేంగంగా విచారణ

### నగర పోలీస్ కమిషనర్ సజ్జన్నార్ వెల్లడి

జూబ్లీహిల్స్‌లోని ప్రశాసన్ నగర్‌లో రిటైర్డ్ డీజీ వినయ్ రంజన్ రాయ్ సతీమణి తనుజా (55) హత్యకు గురయ్యారు. ఈ హత్యకు సంబంధించిన వివరాలపై హైదరాబాద్ నగర పోలీసు కమిషనర్ వీసీ సజ్జనార్ మీడియాతో మాట్లాడారు. రిటైర్డ్ డీజీ సతీమణి తనూజ హత్య గావింపబడిందని తమకు మొదటగా సమాచారం వచ్చిందని తెలిపారు. రిటైర్డ్ డీజీ భార్య తనుజాను గురువారం రాత్రి రెండు గంటలకు దుండగులు హత్య చేశారని చెప్పుకొచ్చారు. నేపాలి గ్యాంగ్ పనిగా ప్రాథమికంగా తాము ఒక అంచనాకు వచ్చామని అన్నారు. కొన్ని క్లూస్ లభించాయని.. ఆ క్లూస్ ఆధారంగా ఈ కేసు దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. నేపాలి పనివాళ్లపై అందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నేపాలి పని మనుషులు ఇంట్లో ఎవరూ లేనప్పుడు నేరాలకు పాల్పడుతున్నారని సీపీ సజ్జనార్ చెప్పుకొచ్చారు. గురువారం రాత్రి రిటైర్డ్ డీజీ ఇంట్లో ఎవరు లేనప్పుడు పనిమనిషి కల్పన అనే మహిళ మరికొందరితో కలిసి ఈ దారుణం చేసిందని తెలిపారు. ఈ ఘటన సమయంలో పిల్లలు ఇద్దరు పై ఫ్లోర్‌లో ఉన్నారని.. తనుజ గ్రౌండ్ ఫో÷–లోర్‌లో ఉన్నారని వెల్లడించారు. ఇంట్లో ఉన్న పనిమనిషి కల్పనతో బయట వ్యక్తులు కాంటాక్ట్ పెట్టుకొని ఈ క్రైమ్ చేశారని చెప్పారు. ప్రజలు భయాందోళనకు గురికావొద్దని.. నిందితులను త్వరలో పట్టుకుంటామని తెలిపారు. నేపాలి పనిమనుషులు ఇంట్లో ఏడాది, రెండో ఏడాది పనిచేసిన కూడా వాళ్లపై నిఘా ఉంచాలని సీపీ సజ్జనార్ అన్నారు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com